నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## శ్రీ విశ్వావసు నామ సంవత్సరం

# పంచాంగం

2025-2026


శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు.
ఈ సంవత్సరం మీకు అన్నింటా జయం చేకూర్చాలని
'సూర్య' తెలుగు దినపత్రిక మనసారా ఆకాంక్షిస్తున్నది.
ఈ యేడాది మీరు తలపెట్టే ప్రతి పనిలోనూ విజయం చేకూరాలని,
మీరంతా ఆయురారోగ్యాలతో కలకాలం ఆనందంగా వర్ధిల్లాలని
సాటివారికి సాయపడేతత్వం అలవరచుకొని నవసమాజం వెల్లివిరిసేలా
అంతా భాగస్వాములై మానవసేవే మాధవసేవ సార్ధకం చేసేందుకు
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆలంబన కావాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.
ఇట్లు
నూకారపు సూర్యప్రకాశ రావు
ఛైర్మన్, 'సూర్య' దినపత్రిక

ఓం

శ్రీరస్తు　　శుభమస్తు　　అవిఘ్నమస్తు

**2025**　　**2026**





# శ్రీ విశ్వావసు నామ సంవత్సర

# ఈడ్పుగంటివారి పంచాంగము

## పంచాంగకర్త

**జ్యోతిష మహోపాధ్యాయ, వాస్తు సిద్ధాంత శిరోమణి**

**భారత దేశ తొలి మహిళా పంచాంగ కర్త, విశ్వవిద్యాలయ అగ్రశ్రేణి, తొలి యువ మహిళా జ్యోతిష,వాస్తు శాస్త్ర పట్టభద్ర**

## డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి స్వర్ణకంకణ, త్రిస్వర్ణపతక గ్రహిత

ఎమ్మెస్సీ (గణితం), ఎం.ఎడ్., ఎం.ఏ. (తెలుగు), ఎం.ఏ. (సంస్కృతం), ఎం.ఏ. (తత్త్వశాస్త్రము), ఎం.ఏ (జ్యోతిషం – గోల్డ్‌మెడల్), ఎం.ఏ (ఫలిత జ్యోతిషం)
పిజి డిప్లమో (జ్యోతిర్వైద్యం–గోల్డ్‌మెడల్), పిజి డిప్లమో (ఇంజనీరింగ్ వాస్తు), పిజి డిప్లమో (ప్రొఫెషనల్ కౌన్సెలింగ్), ఎం.ఫిల్., పిహెచ్.డి (జ్యోతిషం – గోల్డ్‌మెడల్)


**భారత దేశ తొలి బాల పంచాంగ శ్రవణకారహిత, గణిత సహాయకుడు, లిటిల్ చీరియో అవార్డీ**

**జ్యోతిష మహాసాగర చి॥ ఈడ్పుగంటి హరిహర్‌నందన్ స్వర్ణపతక గ్రహీత**




## పద్మముఖి జ్యోతిర్వాస్తు నిలయము

2-2-1144/19/సి-101, శ్రీనివాస రెసిడెన్సి, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎ.టి.ఎమ్. లేన్, న్యూనల్లకుంట, శివంరోడ్, హైదరాబాద్-500 044.
www.padmamukhi.com, e-mail: padma.suryapaper@gmail.com, **Mobile : 93930 07560**

# విషయ సూచిక


పంచాంగ కర్త పరిచయం.................................... 4
పంచాంగ పరిచయము .................................. 8
దైవ ప్రార్థనలు ........................................... 10
నవగ్రహ ధ్యాన శ్లోకములు ............................ 11
సంవత్సర ఫలితములు, వ్యవహారమాన నిరూపణము ... 12
దేశగోచారము ............................................ 13
శ్రీ విశ్వావసు నామ సం॥ జగర్లగ్న వర్షలగ్న కుండలి.... 14
శ్రీ విశ్వావసు నామ సం॥రాజాదినవనాయక ఫలితములు. 16
పశుపాలకాది నిర్ణయము, మేఘాది నిర్ణయము ......... 17
వాస్తుకర్తరి, మౌఢ్యనిర్ణయం, పుష్కర నిర్ణయం ........... 18
సంవత్సర ఫలము, కందాయ ఫలములు ................ 19
శ్రీ విశ్వావసు నామ సం॥ మకరసంక్రమణ పురుషనిర్ణయము ... 19
సూర్యుడు మేషసంక్రమణ ఫలము, గ్రహణములు ...... 20
సూర్యుడు ఆర్ద్ర ప్రవేశ ఫలము .......................... 20
ఆదాయ వ్యయములు – రాజపూజ్య అవమానములు ... 21
కార్తుల ప్రవేశము, గ్రహసంచారములు ................. 22
సరుకుల ధరలు .......................................... 24
శ్రీ విశ్వావసు నామ సం॥ లోని ముఖ్య పండుగలు ..... 26
శ్రీ విశ్వావసు నామ సం॥ శుభముహూర్తములు......... 29
ద్వాదశరాశుల సంవత్సర ఫలితములు .............. 47–76
ద్విపుష్కర, త్రిపుష్కర యోగాలు ......................... 77
12 రాశులకి ప్రత్యేక సింపుల్ రెమెడీస్ ................. 78
వర్ష విమర్శ.............................................. 79
గ్రహ దోషాలను నివారించే ఉగాది పచ్చడి ............. 80
పంచాంగ శ్రవణ ప్రయోజనం.......................... 81
పతిదిన పంచాంగము
(తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములతో)...... 83–130
పంచాంగం – వివరణ ................................ 131
తిథులు – విధులు, వారాలు – వివరాలు ............. 133
నక్షత్రాలలో చేయదగ్గ పనులు ........................ 134
యోగాలు – ఉపయోగాలు ........................... 137
కరణాలు – కార్యక్రమాలు ........................... 138
27 నక్షత్రములు – ప్రభావములు ..................... 139
శిశు జనన నక్షత్ర పాద దోషములు .................. 142
బాలారిష్ట దోషములు, బాలారిష్ట దోష భంగము....... 142
నిర్గమం–ప్రస్థానం, నామ నక్షత్ర పట్టిక ............... 143
తారాబల విశ్లేషణ చక్రము ........................... 144
తారా ఫలితములు....................................... 145
వివాహ పొంతన – వివరణ .......................... 146
వివాహపొంతన – రాశికూటాది చక్రము ............. 152
వధూవర గుణమేళన చక్రము ........................ 154
సర్వ శుభకార్యాలకు ముహూర్తములు ................. 155
శుభకార్యములకు మీ తారాబలమునకు సరిపడు
నక్షత్రములు ............................................ 161
ప్రయాణమునకు ఆనందాది యోగములు............ 163
హోరలు–ఫలితాలు ................................... 165
లగ్న ప్రమాణములు ................................... 166
లగ్నాంతకాలములయందు దేశాంతరసంస్కార పట్టిక . 167
షష్ఠి వర్షాత్మక కాలమానం ........................... 168
శుభ శాంతి ప్రక్రియలు .............................. 169
మాసాధిపతులు–దైవనామములు ...................... 170
శ్రీరుద్రనమకత్రిశతీ నామావళి–శనిదోష నివారణ .... 170
ద్వాదశ లగ్నాలు – లక్షణాలు ......................... 173
రాహు, గుళికకాలము యమగండములు ............. 183
భాస్కర పంచాంగము .................................. 184
శుభముహూర్తములకు నియమాలు ................... 185
భార్గవ సిద్ధాంత పంచాంగము ......................... 187
నవగ్రహములు – గోచార ఫలములు..................... 188
27 నక్షత్రములు, నవగ్రహజపదాన హోమాదులు .... 188
అమృతాది యోగములు .............................. 189
త్రిజ్యేష్ఠవివరణ, నిద్రమేల్కొనగానే దర్శనీయ వస్తువులు........... 189
అవయవములు అదురుటవలన ఫలితములు .......... 190
ఏకోదరులకు ఉపనయన వివాహములు .............. 190
బృహస్పతి ప్రవేశం – వివిధ నదులకు పుష్కరాలు .... 190
పుష్కరసమయము–పుణ్యదానాలు ...................... 191
నవగ్రహములు – మహాదశ – అంతర్దశా పట్టిక...... 191
శకునములు, బలిపాటు, పుట్టుమచ్చల ఫలితములు .. 192
కలలు – ఫలితములు ................................. 193
వైద్య జ్యోతిషము – శాంతిక్రియలు .................. 193

# భారత దేశ తొలి మహిళా పంచాంగ కర్త జ్యోతిష మహోపాధ్యాయ డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి పరిచయము

## సాహిత్యం.... సంప్రదాయం.... సౌందర్యం.... కలబోసిన

## పట్టపురాణి పద్మజారాణి

ఆమె చదువుల సరస్వతి.. న్యూమరాలజిస్ట్, వాస్తు, జ్యోతిష్య శాస్త్ర నిపుణురాలు, మంచి రచయిత్రి, కాలేజీ లెక్చరర్, అంతేకాదు అన్నింటికీ మించి నుంచి మనసున్న అందాల రాణి.. వీటన్నిటి కలబోతే ఈడ్పుగంటి పద్మజారాణి.. అందం మాట్లాడగలిగితే.. ఆ మాటలే అందాలై కొలువుదీరితే.. ఆ అపురూప సంగమమే డా.పద్మజారాణి.. ప్రతిభాసుమం.. మేధోమథనం.. కలగలిస్తే.. కలిసి నడిచొస్తే.. ఆ సౌందర్య దృశ్యమే ఈడ్పుగంటి పద్మజారాణి.. విజ్ఞాన వేదాలను ఔపాసన పట్టిన జ్ఞాన సౌందర్య సరస్వతి.. 11 సార్లు ఏకంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఆమె పేరు ఉన్నదంటే ఆమె ప్రతిభాపాటవాలు అర్థం చేసుకోవచ్చు. నేడు ఆమె జన్మదినం. ఈ సందర్భంగా రజతకిరీటం అందుకున్న శ్రీమతి ఈడ్పుగంటి పద్మజారాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఆమె గురించి క్లుప్తంగా...

ఆమె గురించి రాయాలంటే ఒక డిక్షనరీ చాలదు... ఎందుకంటే, నడిచొచ్చే నిఘంటువు ఆమె. శాస్త్ర విజ్ఞానం మేళవించిన ఓ ఎన్‌సైక్లోపీడియా ఆమె. ఒకటి కాదు... రెండు కాదు... ఏకంగా 21 డిగ్రీలు ... ఆడవాళ్ళు అడుగుపెట్టని రంగాల్లో అవార్డులు... వరుసగా తొమ్మిది మొదటి మహిళా రికార్డులు..... తొలి తెలుగు జ్యోతిర్వాస్తు మహిళగా గుర్తింపు పొంది... ఆ రంగంలో రాణిస్తున్న డా.ఈడ్పుగంటి పద్మజారాణి. జ్యోతిషం అంటే మగవారే చెప్పాలి. రాశులు, కుండలి, జన్మ నక్షత్రాన్ని పురుషులే చూడాలి. వాస్తు చెప్పడంలో మగవారే నిపుణులు. ఆడవారు అవి చేయడానికి వీల్లేదు. ఇది ఒకప్పటి సంప్రదాయం. ఆ సంప్రదాయాన్ని అనుకరించో, అవకాశం రాకనే, మరే కారణం వల్లనో కానీ చాలామంది మహిళలు జ్యోతిషం, వాస్తు శాస్త్రాల జోలికి వెళ్ళలేదు. కానీ అందరూ వెళ్ళేదారిలో కాకుండా తనకంటూ ఓ గుర్తింపు, తన దారిలో తనలాంటి వాళ్ళు కదిలి వచ్చేలా ఆలోచించింది పద్మజారాణి.

### అన్నింట్లో టాపే...

జ్యోతిషం, వాస్తు శాస్త్రాలో పి.జి. చేసి, యూనివర్సిటీ స్థాయిలో టాప్‌గా నిలిచింది. తను చేసిన 21 పైగా డిగ్రీల్లో అన్ని యూనివర్సిటీల్లో టాపే. అన్నింట్లో యూనివర్సిటీ ర్యాంక్స్, అనేక గోల్డ్ మెడల్స్ వచ్చాయి. ఎమ్మెస్సీ(మాథ్స్), ఎం.ఎడ్, ఎం.ఏ.(తెలుగు), ఎం.ఏ.(సంస్కృతం), ఎం.ఏ(జ్యోతిషం), ఎం.ఏ(ఫలిత జ్యోతిషం), ఎం.ఏ.(ఫిలాసఫీ), బి.ఎల్.(క్రిమినాలజీ), జ్యోతిర్వాస్తులో, జ్యోతిర్ వైద్యం లో పి.జి. డిప్లమో, ఎం.ఫిల్, పిహెచ్ డి ఇలా 21 డిగ్రీలు చేసి తక్కువ కాలం లో ఎక్కువ డిగ్రీలు చేసిన మొదటి మహిళగా కూడా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, స్టేట్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూనిక్ వరల్డ్ రికార్డ్స్‌లాంటి రికార్డులు సృష్టించింది. తెలుగు యూనివర్సిటీ నుంచి మెడికల్ ఆస్ట్రాజీలో బంగారు పతకాన్ని అందుకున్న మొదటి యువ మహిళ కూడా ఈమెనే. జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ నుంచి జ్యోతిష్యంలో మొదటి బంగారు పతకాన్ని అందుకున్న మొదటి మహిళ కూడా పద్మజారాణే. పంచాంగ శ్రవణం, జ్యోతిష్యంపై తెలుగు టీవీ ఛానళ్ళలో నాన్ కమర్షియల్ ల్కెవ్ ప్రోగ్రామ్ చేసిన మొదటి మహిళ కూడా. ఇలా చెప్పాలంటే అనేకం................

### ఏకసంథాగ్రహి........

పద్మజారాణి తల్లి శ్రీమతి వనం దుర్గకుమారి గారు కూడా ఉన్నత చదువు లు చదివి గవర్నమెంట్ కాలేజ్‌కి ప్రిన్సిపాల్‌గా పనిచేసింది. అప్పట్లోనే బెనారస్‌హిందూ యూనివర్సిటీ వారణాసి లో గణిత శాస్త్రం (ఎం.ఎ) ఫస్ట్ వచ్చిందామె. తండ్రి క్రిమినల్ లాయర్. వారిద్దరి నుంచి వారసత్వంగా ఆస్తిపాస్తుల కు బదులు చదువును, జ్ఞానాన్ని తీసుకుంది పద్మజ.

ఏద్నైనాసరే ఒక్కసారి చూస్తే ఇట్టే గుర్తుపెట్టుకోగ ఏకసంథాగ్రహి ఈమె. జ్యోతిష్యం, వాస్తు మాత్రమే కాదు భరతనాట్యంలో కూడా ప్రవేశముంది. ఎన్నో బ్యూటీ కాంటెస్ట్‌ల్లో కూడా పాల్గని విజేతగా నిలిచింది. 2012 నుంచి వరుసగా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో క్యాలెండర్లు, రాశిఫలాలు, తెలుగు పంచాంగాలు కూడా రాసి విడుదల చేస్తోంది.

**మోడల్‌గా కూడా...**

జ్యోతిష్య, వాస్తు శాస్త్రాల్లో పద్మజారాణి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఎన్నో సంస్థలు ఆమెను సత్కరించి బిరుదులు, స్వర్ణకంకణాలు, రజిత కిరీటాలు, బంగారు పతకాలు ఇచ్చాయి. జ్యోతిష మహోపాధ్యాయ, జీవన సాఫల్య పురస్కారాలు, వాస్తు సిద్ధాంత శిరోమణి, జ్యోతిష్య చూడామణి, జ్యోతిష్య రత్నాకర, జ్యోతిష్య కళానిధి, జ్ఞాన సౌందర్య శ్రావళి, వాస్తురత్న, పంచాంగ భారతి ఇలా ఎన్నో బిరుదులు పద్మజారాణి అందుకొంది. కేవలం జ్యోతిష్యం, వాస్తు, పంచాంగం మాత్రమే కాదు... అంబికా దర్బార్ అగరుబత్తీకు మోడల్‌గా చేసింది. దూరదర్శన్‌లో వచ్చే చిత్రలహరి కార్యక్రమానికి యాంకరింగ్ చేసింది. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. అలాగే జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాల్లో కూడా అడుగు పెట్టాలి. చాలామంది మహిళలు ఇవి మనకు సంబంధంలేని రంగం అనుకుంటారు. అది తప్పు. ఏ రంగం, ఏ శాస్త్రం అయినా ఏ ఒక్కరికో పరిమితం కాదు. అన్నిట్లో అందరికీ అవకాశం వుంటుంది. మనలోని టాలెంట్‌ని బట్టి మనం ఏ రంగంలో రాణించగమనేది నిర్ణయించుకోవాలి అంటోంది పద్మజారాణి. తన ప్రతిభను చూసి అమెరికాకు చెందిన ఇంటర్ అమెరికన్ యూనివర్సిటీ, ఫ్లోరిడావారు గౌరవ డాక్టరేట్ ఇచ్చారు.

**: ఆమె కీర్తి కిరీటంలో తొలితెలుగు యువ మహిళగా సాధించిన 27 కలికితురాయిలు :**

- తొలి తెలుగు యువ మహిళా **"విశ్వవిద్యాలయ అగ్రశ్రేణి జ్యోతిష వాస్తు శాస్త్ర పట్టభద్రురాలు"**, తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్, తెలంగాణ.
- తొలి తెలుగు యువ మహిళా **"స్వర్ణకంకణ సన్మానిత (జ్యోతిష,వాస్తు)"** హైదరాబాదు, తెలంగాణ
- తొలి తెలుగు యువ మహిళా **"స్వర్ణ పతక గ్రహీత"**, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్, తెలంగాణ.
- తొలి తెలుగు యువ మహిళా **"స్వర్ణ పతక గ్రహీత (జ్యోతిర్వైద్యం)"**, తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్, తెలంగాణ.
- తొలి తెలుగు యువ మహిళా **"అత్యధిక డిగ్రీల సాధన"** నమోదు (ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్,యూనిక్ వరల్డ్ రికార్డ్స్) 2012, 2014, హైదరాబాద్.
- తొలి తెలుగు యువ మహిళా **"అత్యధిక డిగ్రీలు సాధన– రికార్డు బ్రేక్"** (ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, యూనిక్ వరల్డ్ రికార్డ్స్) 2016.ముంబై,మహారాష్ట్ర.
- తొలి తెలుగు యువ మహిళా **"వుమన్ విత్ మోస్ట్ క్వాలిఫికేషన్స్"** నమోదు (యునిక్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్) 2014. హైదరాబాద్, తెలంగాణ.
- తొలి తెలుగు యువ మహిళా "వుమన్ విత్ మోస్ట్ క్వాలిఫికేషన్స్ – రికార్డు బ్రేక్" నమోదు (యునిక్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్) 2016. ముంబై,మహారాష్ట్ర.
- తొలి తెలుగు యువ మహిళా **"పంచాంగ కర్త"** (విశ్వవిద్యాలయ అగ్రశ్రేణి పట్టభద్రులు)
- తొలి తెలుగు యువ మహిళా **"క్యాలెండర్ రూపశిల్పి"** (తెలుగు మరియు ఇంగ్లీష్)
- తొలి తెలుగు యువ మహిళా **"పంచాంగ రచయిత్రి"** (ప్రముఖ దిన వార మాస పత్రికలు)
- తొలి తెలుగు యువ మహిళా **"నాన్ కమర్షియల్ లైవ్"** (జ్యోతిష వాస్తు సూచనలు) వనిత ఛానల్

- తొలి తెలుగు యువ మహిళా **"జ్యోతిష కాలమిస్ట్"** (జాతకం, గ్రహబలం– సూర్య దినపత్రిక)
- తొలి తెలుగు మహిళా **"జ్యోతిషంలో గౌరవ డాక్టరేట్"** (ఇంటర్ అమెరికన్ యూనివర్సిటీ, ఫ్లోరిడా, యు.ఎస్.ఏ)
- తొలి తెలుగు యువ మహిళా **"పంచాంగ శ్రవణం"** (24X7 తెలుగు టీవీ చానల్స్)
- తొలి తెలుగు యువ మహిళా **"ద్వాదశ రాశిఫలాలు కర్త"** (జోడియాక్ సైన్స్)
- తొలి తెలుగు యువ మహిళా **"పంచాంగ రూపకల్పన హైదరాబాద్ అక్షాంశం మరియు రేఖాంశంకి"** (లాటిట్యూడ్, లాంగిట్యూడ్), తెలంగాణ.
- తొలి తెలుగు యువ మహిళా **"పంచాంగ శ్రవణం ఇతర రాష్ట్రాలలో"**, ఆంధ్ర మహాసభ, ముంబై, మహారాష్ట్ర.
- తొలి తెలుగు యువ మహిళా **"కుమారుడు (హరిహర నందన్)తో పంచాంగ శ్రవణం"** (లైవ్ మరియు వివిధ టీవీ ఛానల్స్‌కు)
- తొలి తెలుగు యువ మహిళా **"జ్యోతిషం వాస్తు రిసోర్స్ పర్సన్ గా నామినేషన్"** (టీచర్ ట్రైనింగ్ ఎడ్యుకేటరస్ – ఉస్మానియా యూనివర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్, హైదరాబాద్– 2004)
- తొలి తెలుగు యువ మహిళా **"మల్టీ టాలెంటెడ్ ఫిమేల్ ఆస్ట్రాలజీ వాస్తు"** (ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2018) ముంబై, మహారాష్ట్ర.
- తొలి తెలుగు యువ మహిళా **"వరల్డ్ కింగ్స్ టాప్100 రికార్డ్స్"** అత్యధిక డిగ్రీలు సాధన (ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2018) ముంబై, మహారాష్ట్ర.
- తొలి తెలుగు యువ మహిళా **"యూనిక్ విమెన్ విత్ మల్టీ ప్రొఫెషన్స్"** (ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2019) ముంబై మహారాష్ట్ర.
- తొలి తెలుగు యువ మహిళా **"యూనిక్ విమెన్ విత్ ఎక్సలెంట్ బ్యూటీ మెయింటెనెన్స్"** (ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2019) ముంబై, మహారాష్ట్ర.
- తొలి తెలుగు యువ మహిళా **"మ్యాచ్ లెస్ బ్యూటీ విత్ మాగ్నిఫిసియెంట్ బ్రైన్స్"** (కలాం బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, 2019) చెన్నై, తమిళనాడు.
- తొలి తెలుగు యువ మహిళా **"మల్టీ టాలెంటెడ్ మదర్ విత్ మల్టీ టాలెంటెడ్ సన్"** (కలాం బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, 2019) చెన్నై, తమిళనాడు.
- తొలి తెలుగు యువ మహిళా **"మహాత్మ జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డ్ (విద్య)"**, 2018 ముంబై, మహారాష్ట్ర.
- తొలి తెలుగు యువ మహిళా **"ముఖచిత్ర చంద్రబింబం"** (తెలుగు హిందీ మ్యాగజైన్స్), మోడలింగ్.
- తొలి తెలుగు యువ మహిళా **"విన్నింగ్ బ్యూటీ పేజెంట్స్ టైటిల్స్ విత్ సన్"**, ముంబై, హైదరాబాద్.
- తొలి తెలుగు యువ మహిళ **"సిల్వర్ క్రౌన్ ప్రధానం (జ్యోతిషం)"** కళా నిలయం సాంస్కృతిక సంస్థ, 2019, హైదరాబాద్, తెలంగాణ.
- తొలి తెలుగు యువ మహిళ **"రజిత కిరీట పురస్కారం (జ్యోతిర్ వాస్తు)"** శ్రీ లలితా కల్చరల్ అసోసియేషన్, 2019, హైదరాబాద్, తెలంగాణ.
- తొలి తెలుగు యువ మహిళ **"మల్టీ టాలెంటెడ్ ఫిమేల్ (27 అంశాలు)"** – ఇంటర్నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్, 2019, సికింద్రాబాద్, తెలంగాణ.
- తొలి తెలుగు యువ మహిళా **"మదర్ అండ్ సన్ ఆన్ ఎ టీవీ షో"**, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2020, హైదరాబాద్, తెలంగాణ.
- తొలి తెలుగు యువ మహిళ **"బరహమిహిర అవార్డు వాస్తు సిద్దాంత శిరోమణి"**, (ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఓరియంటల్ హెరిటేజ్ 2020), కోల్‌కత్తా, పశ్చిమ బెంగాల్.

- ➢ తొలి తెలుగు యువ మహిళ **"జ్యోతిష మహోపాధ్యాయ – స్వర్ణ పతకం"**, (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ హెరిటేజ్ 2020, కోల్‌కాత్తా, పశ్చిమ బెంగాల్.
- ➢ తొలి తెలుగు యువ మహిళ **"జీవిత సాఫల్య పురస్కారం (జ్యోతిషం, వాస్తు)"**, ఓరియంటల్ హెరిటేజ్‌పై 43వ అంతర్జాతీయ సదస్సు 2020 – (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ హెరిటేజ్) కోల్‌కత్తా, పశ్చిమ బెంగాల్.
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"మొదటి మహిళా తెలుగు పంచాంగం రచయిత్రిగా మరియు పంచాంగ పఠకురాలిగా"** ఇండియా బుక్ ఆఫ్ రికార్డు 2021, హైదరాబాద్, తెలంగాణ
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"సరస్వతీబాయి దాదాసాహెబ్ ఫాల్కే (SDP) ఇంటర్నేషనల్ ఐకానిక్ ఉమెన్ అవార్డు 2021"** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా, IAWA NGO మరియు అమర్ సినీ ప్రొడక్షన్స్, ముంబై ద్వారా – మార్చి 28,2021
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"ఇంటర్నేషనల్ ఐకానిక్ ఉమెన్ అవార్డ్ 2022"** – అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ ఉమెన్స్ వరల్డ్ రికార్డ్స్ ద్వారా - మార్చి 8, 2022
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"టాప్ 100 అత్యంత ప్రభావవంతమైన మహిళా"** మరియు **"అంతర్జాతీయ ప్రముఖ వేద జ్యోతిష్కులు మరియు విద్యావేత్త"** – బ్లిస్‌ఫుల్ క్వీన్స్ ఇంటర్నేషనల్ అవార్డ్స్, లండన్ – 2022
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"విద్యావారధి డిగ్రీ (Ph.D) జ్యోతిర్వాస్తులో"**, కర్ణాటక సంస్కృత విశ్వవిద్యాలయం, బెంగళూరు, కర్ణాటక – 2022
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"ఉత్తమ మహిళా జర్నలిస్ట్ అవార్డు – గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ 2023 సంవత్సరానికి"** సూర్య దినపత్రికలో 15 సంవత్సరాలు పైగా జోతిష వాస్తు పేజీ నిర్వహించే తొలి మహిళా, ఆ శాస్త్రం లో విశ్వవిద్యాలయ డాక్టరేట్ పొందిన స్త్రీ కావటం విశేషము, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"కుమారునితో కలిసి డియో జర్నలిస్ట్గా నమోదు"**, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2023, హైదరాబాద్, తెలంగాణ.
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"కుమారుడితో కలిసి వేరు వేరు మ్యాగజైన్స్ కి విడి విడి కాలమ్స్ వ్రాసినందుకు" గ్రాండ్ మాస్టర్‌గా నమోదు,** ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2023, హైదరాబాద్, తెలంగాణ
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"అత్యధిక డిగ్రీల సాధన – రికార్డు బ్రేక్"**, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2023, హైదరాబాద్
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"అత్యధిక డిగ్రీలు సాధన – రికార్డు బ్రేక్"**, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2023, హైదరాబాద్
- ➢ తొలి తెలుగు యువ మహిళా **"ప్రొఫెసర్ పద్మాశేఖర్ గోల్డ్ మెడల్" – విద్యావారధి డిగ్రీ (Ph.D) జ్యోతిర్వాస్తులో**, బెంగళూరు, కర్ణాటక – 2024

❖ ❖ ❖

# పంచాంగ పరిచయము

తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు పంచాంగము అని వ్యవహరించబడతాయి. వీనిలో తిథి, నక్షత్రము ప్రత్యక్ష ప్రమాణము కలిగినవి. ఆకాశములో పౌర్ణమి,అమావాస్యతోపాటు కొంతఅభ్యాసములో ప్రతి తిథిని కూడా గుర్తించగలుగుతాము. ఈ దృక్కోణములో గ్రహణాదులు, తిథి, నక్షత్రాలు ఆకాశములో కనిపించే వాటికి సరిపడునట్లుగా ఉండే విధానాన్ని దృగ్గణితము అంటారు. దృక్తుల్యము అనే మాటలో సూర్యసిద్ధాంతములో లెక్కలవలన వచ్చిన తిథులు మొదలైనవి చూసేదానికి కూడా సరిపడేటట్లుగా ఉండాలని, లెక్కల ద్వారా వచ్చిన అంశాలని చూసి పరీక్షించుకొని అవసరమైతే సవరించుకొని గ్రహించాలని పేర్కొన్నారు. ముఖ్యముగా వరాహమిహిరుడు, బృహత్సంహితలో గ్రహణ అధ్యయములో గ్రహణము చెప్పబడిన సమయము కంటే ముందుగా వస్తే, లేదా తర్వాత కూడా ఉంటే దుర్భిక్షము, శిశుమరణాలు లాంటి ఫలితాలు చెప్పి పూర్వశాస్త్రాల ను అనుసరించి నేను ఇవి చెప్పాను కానీ లెక్క కట్టేవాడు సరిగా లెక్కకడితే ముందు వెనుకు ఎందుకు అవుతుంది? అని స్పష్టంగా ప్రశ్నించాడు. వర్తమానములో డిసెంబరు 22న సాయన మకరరాశి ప్రవేశము జరగడము ద్వారా ఉత్తరాయణము అపుడే ప్రారంభము అవుతుందని దృగ్గణిత పంచాంగ కర్తలు అభిప్రాయపడుతుంటే మరికొందరు పంచాంగకర్తలు పూర్వపద్ధతిని అనుసరించి వ్రాస్తూ మకరసంక్రాంతినే ఉత్తరాయణము అని వ్యవహరిస్తూ ఉంటారు. ఆకాశములో సూర్యునియొక్క గతిని జాగ్రత్తగా గమనిస్తే జ్యోతిషశాస్త్రము తెలియనివారికి కూడా ఉత్తరాయణము ప్రారంభము అవుతుందనే విషయాన్ని 'దృక్తుల్యము'గా గుర్తించగలిగే అవకాశమున్నది. అలాంటి విధానాలలో ఆకాశములో పరీక్షకి నిలబడే విధానాన్ని దృగ్గణితము అని వ్యవహరిస్తారు. ఆ పద్ధతిని అనుసరించి సత్ఫలితాలను సాధించగలరని కోరుతున్నాను. ఈ విధానము భారతప్రభుత్వ సమ్మతమైన పంచాంగ సంస్కార సంఘము నిర్ణయించిన రీత్యా స్వీకరించుటము జరిగింది. పండుగు మొదల్కెన వాటిని ధర్మసింధువు ఆధారంగా నిర్ణయించుట జరిగినది. తిథి, నక్షత్రాదు యొక్క అంత్యకాలాలు, వర్జ్య దుర్ముహూర్తాలను ఆద్యంత కాలాలు వివరించుట జరిగింది. జగర్లగ్న, వర్షలగ్న కుండలు ఆధారంగా మేదినీ జ్యోతిష ఫలితాలు (దేశ గోచారము) వ్రాయడము జరిగింది. ప్రపంచము మొత్తములో భారతీయము నాలుగు లేక ఐదు శాతాన్ని మించదు. కానీ ఈ భారతీయ విధానములోనే భరతభూమి ఎందరో మహానుభావులకు జన్మనిచ్చింది. ఇంతమంది మహాత్ములు జన్మించటానికి మూల కారణము భారతీయుల్లోమాత్రమే గర్భాధారణకు శుభ ముహూర్తాన్ని చూసుకునే విధానము ఉంది. వర్తమాన కాలములో పాశ్చాత్య సంస్కృతీ ప్రభావముచేత 'గర్భాధారణ'కు మంచి సమయాన్ని చూసుకుంటారు అనే సామాన్య విషయములు కూడా సామాన్యులకు తెలియటములేదు. ఆ విధానము ఉంటుందని తెలియనపుడు ఇంక జ్యోతిష్కుని అడిగి తెలుసుకునే ప్రసక్తి లేదు. హిరణ్యకశిపుడు, హిరణ్యాక్షుడు సంధ్యాకాలంలో గర్భాధారణ జరిగి నందువలన ఏర్పడిన సంతానంగా భాగవతం వర్ణిస్తోంది. శాలివాహన చక్రవర్తి ఉత్తమ సమయ గర్భాధారణకు ప్రతిఫలమని మనకు గాథలు తెలుపు చున్నాయి. ఈ విషయము అశ్రద్ధ చేయుటద్వారా పుట్టినబిడ్డ పుట్టకున్న బాగుండేది అని వేదన చెందే పరిస్థితులు లోకములో గోచరిస్తున్నాయి. ఈ స్థితినుండి మనల్ని మనము కాపాడుకోవటానికి ఉత్తమ సంతానాన్ని పొంది, సమాజానికి ఉత్తమ పౌరుల్ని అందించాల్సిన బాధ్యతను నెరవేర్చటానికి తగినట్లుగా 'అష్టకవర్గు' రీత్యా సత్సంతాన శుభముహూర్తాలను నిర్ణయించడం

జరిగింది. సామాన్యంగా దుర్ముహూర్తాలను పేర్కొనటం జరుగుతుంది. అయితే ప్రతిరోజూ శుభసమయాన్ని అష్టకవర్గ ద్వారా గుర్తించడం వలన మన శ్రమ నష్టపోకుండా ఆ సమయములో ముఖ్యకార్యాలను నిర్వర్తించు కోవటానికి అనువుగా పేర్కొన్నాము.

వివాహాది శుభముహూర్తాలు, ద్వి, త్రి పుష్కరయోగాలు, సరుకుల ధరలు, గోచార రీత్యా ద్వాదశ భావాలకు ప్రతిఫలాలు, నవగ్రహశాంతులు, పరిహార మంత్రాలు వంటి అనేకమైనవి సామాన్యులకు ఉపయుక్తమైన విషయాలు వ్రాశాను.

సామాన్యంగా జపాలు, శాంతులు చేయించుకోమని చెప్పటము లోకములో కనిపిస్తూ వుంటుంది. స్వయముగా చేసుకోకుండా ఇతరులచేత చేయించుకొని ఫలితము సిద్ధించలేదనో, సిద్ధించిందనో భావన చేయడం కన్నా స్వయంగా తాను ఆచరిస్తూ తమకు తాముగా జపాలు చేసుకునేందుకు అనువుగా కొన్ని ప్రత్యేక శ్లోకాలు కూడా సూచించడం జరిగింది.

ఈ పంచాంగము (తెంగాణ లోని) హైదరాబాదు కాలమానమునకు చూపితిమి. భారతప్రభుత్వ సమ్మతమైన అయనాంశము అనుసరించి పంచాంగము గుణించడమైనది. ప్రతిదినము తిథి, వార, నక్షత్ర, యోగ, కరణ, వర్జ్య, దుర్ముహూర్తములను, అమృతఘడియలు వేయుట సంకేతము.

దు.ము దుర్ముహూర్తము వ.వర్జ్యము అఘ అమృతఘడియలు, ప.పగలు, రా.రాత్రి, రా.తె. రాబోవు తెల్లవారు, సూ.ఉ.సూర్యోదయము, సూ.అ. సూర్యాస్తమయము, రా.కా. రాహుకాలము. ప్రతిరోజు తిథి, నక్షత్ర, యోగ, కరణ అంతములు, వర్జ్య దుర్ముహూర్తములు భారతీయ కాలమానము (ఐఎస్‌టి) ప్రకారము ఇవ్వబడినాయి.

లగ్నాంత కాలములు స్థానిక అక్షాంశ రేఖాంశములకై ఆధారపడి వుంటుంది. ఇవి కూడా స్థానికములే (హైదరాబాద్ ప్రాంతానికి) ఏ రోజు కారోజు లెక్కించితిమి. దుర్ముహూర్తములు, రాహుకాలములు కూడా స్థానిక సూర్యోదయ సూర్యాస్తమయములపై ఆధారపడి ఉండును. ఈ పంచాంగములో వివిధ రకములైన శుభకార్యములను శ్రీ క్రోధి నామ సంవత్సరములో ముహూర్తాలు ఇవ్వటము జరిగినది. అయితే ప్రతివారు తమ తమ తారా బలానికి చంద్రబలానికి సరిపడు ముహూర్తాలను ఇందులో స్వీకరించితిమి. ఇంటి దైవజ్ఞునితో సంప్రదించి కార్యక్రమము నిర్వహించుకొనవలెను. ఈ ముహూర్తాలు హైదరాబాద్‌కి గుణించుట జరిగినది. వివాహ మేలాపక వివరాలు, ముఖ్యమైన శ్లోకాలు, లగ్న లక్షణములు గురుదేవులు ఆచార్య శ్రీ సి.వి.బి. సుబ్రమణ్యంగారి నుండి కృతజ్ఞతగా స్వీకరించాను. మా కృషిని సద్వినియోగ పరచుకొని ఆనందమయ జీవనము గడపాలని మనసారా కోరుతున్నాము.

ఈ విశ్వావసు నామ సం॥రం మీ అందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాదులను, నవగ్రహానుగ్రహాన్ని ప్రసాదించాలని తమతమ కార్యాలలో సర్వులకు జయాన్ని ప్రసాదించాలని మనఃస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.

మీ పంచాంగ రచయిత్రి

**డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి**

హైదరాబాద్

❖ ❖ ❖

# దైవ ప్రార్థనలు

## గురు ప్రార్థన

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుః సాక్షాత్ పరంబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః ॥
అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా ।
చక్షురున్మీలితం యేన తస్మైశ్రీ గురవే నమః ॥

## గణేశ స్తోత్రం

### (మూడుపూటలా చదవాలి)

### విద్యాప్రదం కార్యసిద్ధి ధనపుత్ర లాభం

ప్రణమ్య శిరసాదేవం గౌరీపుత్రం వినాయకం ।
భక్తావాసం స్మరేన్నిత్యం ఆయుష్కామార్థ సిద్ధయే ॥
ప్రథమం వక్రతుండంచ ఏకదంతం ద్వితీయకం ।
తృతీయం కృష్ణపింగాక్షం గజవక్త్రం చతుర్థకం ॥
లంబోదరం పంచమంచ షష్ఠం వికటమేవ చ ।
సప్తమం విఘ్నరాజంచ ధూమ్రవర్ణం తథాష్టమం ॥
నవమం ఫాలచంద్రంచ దశమంతు గజాననం ।
ఏకాదశం గణపతిం ద్వాదశం తు గజాననం ॥
ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం యఃపఠేన్నరః ।
నచవిఘ్న భయంతస్య సర్వసిద్ధి కరం ప్రభో ॥
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనం ।
పుత్రార్థీ లభతే పుత్రాన్ మోక్షార్థీ లభతే గతిం ॥
జపేద్గణపతి స్తోత్రం షడ్భిఃమాసైః ఫలం లభేత్ ।
సంవత్సరేణ సిద్ధించ లభతే నాత్రసంశయః ॥
అష్టభ్యో బ్రహ్మణేభ్యశ్చ లిఖిత్వా యః సమర్పయేత్ ।
తస్య విద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః ॥

## సరస్వతీ స్తుతి

శ్రీమచ్చందన చర్చితోజ్జ్వలవపుః శుక్లాంబరా మల్లికా ।
మాలాలలిత కుంతలా ప్రవిలసన్ముక్తావళీ శోభనా ॥
సర్వజ్ఞాన వదనాంబుజే వసతుమే త్రైలోక్యమాతా శుభా ।
హ్రీంహ్రీంహ్రీం జాప్యతుష్టే హిమరుచిమకుటే వల్లకీవ్యగ్రహస్తే ॥
మాతార్మాతర్నమస్తే దహదహ జడదాం దేహిబుద్ధిం ప్రశస్తాం ।
విద్యే వేదాంత వేద్యే పరిణత పఠితే మోక్షదే ముక్తిమార్గే ॥
మార్గాతీత స్వరూపే భవమమ వరదా శారదే శుభ్రహారే ।
స్తౌమిత్వాం విశ్వవంద్యే మమఖలురసనాంనో కదాపి త్యజేథాః ।
మామే బుద్ధిర్విరుద్ధా భవతునచ మనో దేవిమేయాతుపాపం ॥
శాస్త్రేవాదేకవిత్వే ప్రసరతు మమధీః మాస్తు కుంతా కదాపి ।
లక్ష్మీర్మేధా ధరా పుష్టిః గౌరీ తుష్టిః ప్రభా ధృతిః ।
ఏతాభిః పాహి తనుబి రష్టాభి ర్మాం సరస్వతి ॥

## నవగ్రహ ధ్యాన శ్లోకములు

**శ్లో॥ ఆదిత్యాయ చ సోమాయ మంగళాయ బుధాయ చ ।**
**గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥**

### రవి

ధేయస్సదా సవితృ మండల మధ్యవర్తీ నారాయణ స్సరసిజాసన సన్నివిష్టః । కేయూరవాన్ మకర కుండలవాన్ కిరీటీ హారీ హిరన్మయవపుః ధృత శంఖచక్రః॥

### చంద్రుడు

సర్వమంగల మాంగల్యే శివే సర్వార్థ సాధికే ।
శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోస్తుతే ॥

### కుజుడు

గాంగేయం వహ్ని గర్భం శరవణ జనితం జ్ఞానశక్తిం కుమారం ।
బ్రహ్మణ్యం స్కందదేవం గుహమమలగుణం రుద్రతేజ స్వరూపం ॥
సేనాన్యం తారకఘ్నం గురుమచలమతిం కార్తికేయం షడాస్యం ।
సుబ్రహ్మణ్యం మయూర ధ్వజ రథ సహితం దేవదేవం నమామి ॥

### బుధుడు

విష్ణుం నారాయణం కృష్ణం మాధవం మధుసూదనం ।
హరిం నరహరిం రామం గోవిందం దధివామనం ॥

### గురుడు

నమస్తే భగవన్ దేవ దత్తాత్రేయ జగత్ప్రభో
సర్వబాధా ప్రశమనం కురు శాంతిం ప్రయచ్ఛమే ॥
దత్తాత్రేయం గురుం వందే భవబంధ వినాశనం ।
సర్వరోగహరం దేవం భుక్తిముక్తి ఫలప్రదం ॥

### శుక్రుడు

ప్రజ్ఞా మాయుర్బలం విత్తం ప్రజామారోగ్యమీశతాం ।
యశః పుణ్యం సుఖం మోక్షమిందిరేష్టం ప్రయచ్ఛతు ॥

### శని

కోణస్థః పింగళో బభ్రుః కృష్ణో రౌద్రోంతకోయమః ।
సౌరిః శనైశ్చరో మందః పిప్పలాదేవ సంస్తుతః ॥
ఏతాని దశనామాని ప్రాతరుత్థాయ యః పఠేత్ ।
శనైశ్చర కృతా పీడా న కదాచిత్ భవిష్యతి ॥

### రాహువు

దుర్గేస్మృతా హరసిభీతి మశేషజంతోః స్వస్థైః స్మృతామతిమతీవ శుభాందదాసి । దారిద్ర్య దుఃఖ భయహారిణి కాత్వదన్యా సర్వోపకార కరణాయ సదార్ద్ర చిత్తా ॥

### కేతు

ధూమ్రవర్ణం ద్వబాహుం చ కేతుం చ వికృతాననం ।
గృధ్రాసనగతం నిత్యం ధ్యాయేత్సర్వ ఫలాప్తయే ॥



శ్రీరస్తు          శుభమస్తు          అవిఘ్నమస్తు

**శ్రీ విశ్వావసు నామ సం॥ ఈడుపుగంటివారి పంచాంగము**

## సంవత్సర ఫలితములు

శ్లో॥ **విఘ్నేశ విధి మార్తాండ చంద్రోంద్రేపేంద్ర వందితః ।**
**నమో గణపతే తుభ్యం బ్రహ్మణాం బ్రహ్మణస్పతే ॥**

శ్లో॥ **గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।**
**గురుః సాక్షాత్ పరంబ్రహ్మా తస్మైశ్రీ గురవే నమః ॥**

క్రీ. శ. 30.03.2025 నుండి 20.03.2026 వరకు, కలియుగాబ్దము 5126, శాలివాహన శకాబ్దములు 1947, విక్రమ 2082, ఫసలీ సన్ 1432 – 1433, హిసరీ సన్ 1446 – 1447, శ్రీ శంకరాచార్య వత్సరములు 2096, శ్రీ రామానుజాచార్య 1008, ఇంగ్లీష్ 2025 – 2026

## వ్యవహారమాన నిరూపణము

ఆథాస్మిన్ దేశలోక వ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః । వింధ్యస్య ఉత్తరదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః । అయమేవ ఫల ప్రదర్శనార్థం మాస నామ్నాగ్రాహ్యః । చాంద్రమాన వశాదయం శ్రీ “విశ్వావసు’ నామసంవత్సరః । బార్హస్పత్యమాన వశాదయం “కాళయుక్త” నామ సంవత్సరః । మాసనామ వశాదయం ‘మార్గశిరబ్దః’ । ఇత్యుచ్యతే!! “యుగంభవేద్వత్సర పంచకేన యుగానితు ద్వాదశ వర్ష షష్ట్యాం” ఇతి శ్రీపత్యాద్యుక్తేః ప్రభవాది క్షయాన్ను షష్ఠి సంవత్సరేషు పంచవత్సరాత్మకాని ద్వాదశయుగాని భవన్తి” । తత్ర విశ్వదేవతాకం అష్టమం మహాయుగం । అస్మిన్యుగే 1) సంవత్సర 2) పరివత్సర 3) ఇదావత్సర 4) అనువత్సర 5) ఇద్వత్సరాణాం । మధ్యే తత్ర ప్రజాపతి దేవతాకః అను వత్సరః నామకః చతుర్ధహః శ్రీ విశ్వావసు నామ సంవత్సరః । అస్మిన్యుగే ధాన్య దానం మహాఫలమ్ । వరాహ సంహిత ప్రకారం వెనుకటి వానల అధికము.

## అబ్దాది కృత్యము

1. చాంద్ర సౌరమానములచే **‘శ్రీ విశ్వావసు’** నామ సంవత్సరము
2. బార్హ స్పత్య మానముచే **‘శ్రీ కాళయుక్త’** నామ సంవత్సరము
3. గురుదయాబ్దముచే **‘శ్రీ మార్గశిరాబ్ద’** నామ సంవత్సరము
4. పంచ విభాగాత్మకముచే **‘అనువత్సరము’**, అధిపతి ప్రజాపతి. ధాన్య దానం మహాఫలం

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫలము (చాంద్రమానాబ్ద ఫలము)

శ్లో॥ **శశ్వద్విశ్వావసాబ్దేతు మధ్యసస్యార్ఘవృష్టయః ।**
**ప్రజానాంశోకరోగాశ్చనృపాలోభసమన్వితాః ॥**

తా॥ విశ్వావసు నామ సంవత్సరమునందు పంటలు మధ్యమమ, ధరలు పెరుగును. వర్షములు అధికముగా నుండును. ప్రజలకు దొంగలవలననూ, రోగమువలన బాధలు కలుగును. రాజులు రాజులు ప్రభుత్వం లోభత్వము కల్గి ప్రజలలో కొంత విశ్వాసం కోల్పోవును. రాజులు ప్రభుత్వం

## శ్రీ కాళయుక్తి నామ సం॥ ఫలము (బార్హస్పత్యమానముచే)

శ్లో॥ **అతివృష్టిః కాళయుక్తి వత్సరే సుఖినోజనాః ।**
**సతతం భూరి సస్యార్ఘాః సంపూర్ణావసుదాఖిలా ॥**

తా॥ కాళయుక్తి నామ సంవత్సరం వలన జనులు సుఖమయమగు జీవనం గడుపగలరు. అతిగా వర్షములు ఉన్నప్పటికీ రైతులకు అనుకూలముగా పడగలవు. పంటలు సమృద్ధిగా పండును. ధరలు అందుబాటులో నుండగలవు.

## మార్గశిరాబ్ద ఫలము (గురుదయావశముచే)

శ్లో॥ **మార్గేశరే త్వల్పవృష్టిః సస్యహానిరనేకదా ।**
**రాజానోయుద్ధనిరతా అన్యోన్య వధకాంక్షిణః ॥**

తా॥ మార్గశిరాబ్ధమున అల్పవృష్టియు, క్రిమికీటకాదుల వలన పంటలకు నష్టము, ప్రభుత్వ, ప్రతిపక్షాల మధ్య నిరంతరము యుద్ధములు,ఒకరికొకరు వధించుకొనుట యందు అభిలాష కలిగియుందురు.

## దేశగోచారము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరమున రాజు – రవి, మంత్రి – చంద్రుడు, సైన్యధిపతి – శని, అర్ఘ, మేఘాధిపతులు – రవి, సస్యధిపతి – బుధుడు, నీరసాధిపతి – బుధుడు ధాన్యాధిపతి – కుజుడు, రసాధిపతి – శుక్రుడు. ఈ విధముగా నవ నాయకులలో నాలుగు ఆధిపత్యములు శుభులకు ఐదు ఆధిపత్యములు పాపులకు ఏర్పడినవి. మొత్తము నాయకులు ఉపనాయకుల్లో 30 ఆధిపత్యములయందు 14 ఆధిపత్యములు శుభులకు, 16 ఆధిపత్యములు పాపులకు ఏర్పడినవి. పశుపాలకునిగా యమునికి, ఆధిపత్యము రావడం వల్ల వస్తు లేమి, పశువులకు హానికరం. పశువులను విడిపించువాడు– పశువులకు దొడ్డి పెట్టు వాడుగా యమునికి ఆదిపత్యములు రావడం వల్ల పశుగ్రాసము, తృన ధాన్యములు లేమి, అల్పవృష్టి, ధరలు పెరుగును. గోవులు స్వల్పంగా పాలు ఇచ్చును. పశువులకు రోగ పీడ కలుగును.

- జేష్ఠ శుక్ల పాడ్యమి మంగళవారం అగుటవలన యుద్ధము, రోగము, భయము, రాజుల మధ్య పరస్పర విరోధములు, గ్రామముల యందు, పట్టణముల, వన పర్వతముల యందు వృక్ష సంపద అగ్నిచే దగ్దమగును.
- ఆషాడ శుక్ల పంచమి సోమవారం అయినందున, క్షేమము, సుభిక్షము ఆరోగ్యము సువృద్ధి.
- ఆషాడ శుక్ల నవమి చిత్తా నక్షత్రము అయినందున సస్య అభి వృద్ధిఉండును.
- ఆషాడ బహుళ ఏకాదశి రోహిణి నక్షత్రము అవడం వల్ల మద్యమ సృష్టి.
- పుష్య బహుళ అమావాస్య ఆదివారం అయినందున వ్యాధిని కలుగజేయును.

సూర్యుడు మేష సంక్రమణం రాత్రి సమయం గనుక ఆరోగ్యం సస్యవృద్ధి క్షేమము సుభిక్షం. అయినప్పటికీ కొంతవరకు ప్రకృతి వైపరీత్యాలు క్రిమి కీటకాదులచే నష్టాలు కలుగును

గురుమూడమి శ్రీ విశ్వావసు నామ సంవత్సర తేదీ 09.06.2025 నుండి తేదీ 09.07.2025 వరకు ఉండును. శుక్ర మూఢమి శ్రీ విశ్వా వసు నామ సంవత్సర తేదీ 26.11.2025 నుండి తేదీ 17.02.2026 వరకు ఉండును.

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం భారతదేశంలో కనిపించు చంద్రగ్రహణములు 2. మొదటిది భాద్రపదశుద్ధ పౌర్ణమి, ఆదివారం కుంభరాశిలో సంపూర్ణ రాహు గ్రహస్థ చంద్రగ్రహణం అనగా 07.09.2025. అలాగే తదుపరి ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ మంగళవారం పూర్వ ఫల్గుని నక్షత్ర యుక్త సింహరాశి యందు గ్ర స్తోదయ చంద్రగ్రహణం అనగా 03.03.2026.

శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ బహుళ విదియ అనగాతేది. 14.05.2025 బుధవారం రాత్రి గం. 10.37 ని లకు దేవ గురుడు బృహస్పతి మిథునరాశిలో మృగశిర 3 పాదములోకి ప్రవేశించును. ది. 15.05.2025 గురువారం నుండి ది. 26.05.2925 సోమవారం వరకు శ్రీ సార్థత్రికోటి తీర్థ రాజా సహిత సరస్వతినదీ పుష్కరోత్సవములు జరుగును. ఆరోజు నుండీ 12 రోజులు పాటు నదీ స్నానం దానధర్మాలు పితృ కార్యాలు చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయి.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర జగర్లగ్న వర్షలగ్న కుండలి

| | | | |
|---|---|---|---|
| రా (బు) (శు) ర చ | | గు | కు |
| శ | వర్షలగ్న కుండలి | | |
| | 29.03.2025 సా.04.27 | | ల |
| | | | కే |

| | | | |
|---|---|---|---|
| బు రా శు శ | ర | గు | |
| ల | జగర్లగ్న కుండలి | | కు |
| | 13.04.2025 రా.తె.03.21 | | |
| | | చ | కే |

శ్రీ విశ్వావసునామ సంవత్సర చైత్ర శుక్ల పాద్యమి అనగా 29.03.2025 సా4.27 ని, సింహలగ్నమున ప్రవేశము చే వర్షలగ్నము మరియుశ్రీ విశ్వావసునామ సంవత్సర చైత్ర బహుళ పాద్యమి, అనగా 13.04.2025 ఆదివారం రాత్రి తెల్లవారుజామున కుంభలగ్నం నందు 3 గంటల 21 ని: కి సూర్య భగవానుడు మేషరాశిలో ప్రవేశించుట వలన జగర్లగ్నము ఏర్పడుట వలన దేశ ప్రజల వ్యవసాయం, వ్యాపార, రాజకీయ రంగాల భవిష్యత్తు ప్రకృతి వైపరీత్యాలు ధరలు, వర్ష యోగాలు మొదలైన అంశాలు తెలుసుకుంటాము. వర్షలగ్నము సింహమై, అష్టమస్థితిగతుడై వ్యయా ధిపతి అయిన చంద్రునితో, ద్వితీయ లాభాధిపతి అయిన బుధునితో తృతీయ రాజ్యాధిపతి అయిన శుక్రునితో, చాయాగ్రహమైన రాహువుతో యుతి పొంది మీనరాశిలోనూ, చతుర్ధ భాగ్యాధిపతి అయిన కుజుడు లాభస్థానంలో మిధునరాశిలోనూ, షష్ట సప్తమాధిపతి అయిన శని భగవానుడు సప్తమ స్థానంలో కుంభరాశిలో స్వక్షేత్రంలో, పంచమ, అష్టమాధిపతి అయిన గురుడు దశమ స్థానమైన వృషభ రాశిలోనూ, ఇక మరొక చాయాగ్రహం కేతువు ద్వితీయ స్థానమైన కన్యారాశిలోనూ స్థితిలో ఉండగా గ్రహగతులను పరిశీలించగా.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక విషయాలలో సంక్షేమానికి అధికంగా వెచ్చించి ప్రజల ఆదరాన్ని పొందుతారు ఆర్థిక వ్యవహారాలు మాత్రం క్లిష్టంగా ఉంటాయి. కొన్ని ఒడిదుడుకుల వల్ల ఆర్థిక విషయాలలో కఠిన నిర్ణయాలు కూడా తీసుకోవలసి వస్తుంది. రాజకీయ నాయకులు వాక్కు యొక్క నిగ్రహం లేకుండా ప్రవర్తించినందువల్ల గౌరవాన్ని తగ్గించుకుంటారు. దాని వలన కష్టనష్టాలకు గురి అవుతారు. విదేశీ సంబంధాల విషయాలలో అనుకూలతలు కోసం చేసే ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తాయి. ఇతర దేశాలకు సంబంధించి దౌత్య వ్యవహారాలలో కొన్ని క్లిష్ట సమస్యలను అధిగమించాల్సి ఉంటుంది. రవాణా రంగంలో ఒడి దుడుకులు ప్రమాదాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇతర దేశాలతో ఒప్పందాలు విషయంలో రహస్యాలను బహిర్గతం చేయాలని ప్రతిపక్షాలు ఉద్యమాల ద్వారా గాని న్యాయవ్యవస్థ ద్వారా గాని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వస్తారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అమలుపరుస్తూ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తుంది. కానీ ఆ ప్రయత్నాలు సామాజికంగా నష్టాన్ని కలుగచేస్తాయి. విద్యావ్యవస్థలో గణనీయమైన మార్పులకు అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయమునకు సంబంధించి ప్రభుత్వం సహకరించటం ద్వారా ఉత్పత్తులు పెరుగుతాయి. ఎర్ర ధాన్యాలు, చెరకు లాభ సాటిగా ఉంటుంది. గనులు, భూగర్భ జల వనరులు సత్ఫలితాలను ఇస్తాయి. పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు ప్రజలకు మేలు చేసేవిగా ఉంటాయి. దౌత్య రంగంలో ప్రత్యేక శ్రద్ధ పాటించాల్సిన అవసరం ఉంది. సాహిత్యం సాహిత్య పరిశోధనలు ముందడుగు వేస్తాయి. దేశ రక్షణ విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించాలి. సాంక్రమిక వ్యాధులు విషయంలో జాగ్రత్తతో వ్యవహరించాలి. ఫ్యాక్టరీలు ప్రభుత్వ ప్రైవేటు కర్మాగారాల విషయంలో సమస్యలు పెరుగుతాయి. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రంగంలో నూతన ఆవిష్కరణలు అభివృద్ధిని సాధిస్తాయి. ముఖ్యంగా కొన్ని పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా భయాందోళనలు కలిగిస్తాయి. తీవ్ర వాద చర్యలని ప్రభుత్వం నియంత్రిస్తుంది. పర్యాటక రంగం అభివృద్ధి సాధిస్తుంది. ఉగ్రవాద తీవ్రవాద చర్యలు పెరుగుతాయి. వాటిని నియంత్రించే శక్తి కూడా ప్రభుత్వానికి ఉంటుంది. రైల్వేలో పరిశోధనలు పెరుగుతాయి తగిన విధంగా సౌకర్యాలు కూడా పెరుగుతాయి. విమానయాన రంగం రేట్లు పెరుగుతాయి.

సినీ రంగం ,టీవీ మొదలైన వాటికి ఘర్షణాత్మకమైన ప్రభావాలు ఉంటాయి. చిన్న తరహా పరిశ్రమలు సైతం అభివృద్ధి సాధిస్తాయి. గ్యాస్ పెట్రోలు విద్యుత్తు ధరలు నియంత్రణలో ఉంటాయి. హస్త కళలు అభివృద్ధి సాధిస్తాయి. వర్షాలు మేలు చేసేవిగా ఉంటాయి. క్రీడారంగం భారతదేశం యొక్క గౌరవాన్ని పెంపొందిస్తుంది. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు ప్రజలకు మేలు చేసేవిగా ఉంటాయి. న్యాయస్థానాలు న్యాయ సంబంధమైన విషయాలన్నిటిలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటాయి.

**జగర్లగ్నం**

జగర్లగ్నం కుంభమై, లగ్న, వ్యయాధిపతి అయిన శని భగవానుడు ద్వితీయములో చతుర్థ భాగ్యాధిపతి అయిన శుక్రునితోను, పంచమ అష్టమాధిపతి అయిన బుధునితోను, చాయా గ్రహమైన రాహువుతోను యుతి, మీనరాశిలో. సప్తమాధిపతి రవి తృతీయములోనూ మేష రాశిలో ఉచ్ఛ స్థితి, ద్వితీయ లాభాధిపతి గురుడు చతుర్థములో వృషభ రాశిలో, తృతీయ రాజ్యాధిపతి కుజుడు షష్ఠ స్థానములో కర్కాటక రాశిలో నీచస్థితి, షష్ఠాధిపతి చంద్రుడు భాగ్య స్థానంలో తులారాశి, ఇంకొక చాయాగ్రహం కేతు అష్టమస్థితి.

గ్రహగతులను పరిశీలించగా సూర్యుడు ఉచ్చం గతుడై ఉండుటవలన ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ఆదర్శవంతమైన ఉత్తమ నిర్ణయాలు అమలు జరగడం సుస్థిరమైన సుపరిపాలన కొనసాగటం ప్రజా సౌకర్యాలు ప్రయోజనాలు నెరవేరడం ఉద్యోగ అవకాశాలు మెరుగు అవ్వడం వ్యతిరేక శక్తులు విజృంభించిన పాలకులు నియంత్రించగలగడం సంభవిస్తుంది. ఆర్థిక విషయాలు కఠినంగా ఉంటాయి. జాతీయ సంపద విషయంలో శ్రద్ధ వహించాలి. విదేశీ దౌత్యం కొన్ని దేశాలతో సానుకూలంగా ఉంటుంది కొన్ని దేశాలతో ఘర్షణ తప్పదు. సమాచార రంగం ప్రభుత్వ వ్యతిరేకతలను ప్రదర్శిస్తుంది. రవాణా రంగం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. మొత్తం పై ప్రపంచ దేశాలలో భారత దేశానికి గుర్తింపు దక్కుతుంది.

నిర్మాణరంగం మృతి చెందుతుంది విద్యారంగం నూతన పోకడలు. జలవివాదాలు సద్దుమడుగుతాయి. ప్రకృతి వైపరీత్యాలు ఉంటాయి అయినప్పటికీ ప్రభుత్వ సహకారంతో రైతులు నెగ్గుకు వస్తారు. సౌరవాహణాల ప్రాధాన్యం పెరుగుతుంది, గృహాలలో సౌర విద్యుత్తు ఉపయోగం పెరుగుతుంది. విద్యార్థులకు ఒత్తిడి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. మానసిక ఆరోగ్య సమస్యల విషయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రేమ వివాహాల విషయంలో జాగ్రత్తలు అవసరం. వర్గంలో పాప గ్రహాల అధికృత ఉన్న రీత్యా స్వార్థపరులు పెరుగుతారు. స్టాక్ మార్కెట్లో ఆగస్టు ప్రాంతంలో ఒడిదుడుకులు. బంగారం రేటు పెరుగుతుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది విదేశీ వ్యవహారాలలో గౌరవం పెరుగుతుంది సంక్షేమ పథకాలు పెరగడం వల్ల ప్రజలకు మేలు పొందుతారు భూములు వ్యవహారంలో ప్రజలకు మేలు కలుగుతుంది క్రీడారంగం విజయాలు. సాఫ్ట్వేర్ రంగం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపంలో వృద్ధి చెందుతుంది. నిరుద్యోగులకు మేలు కలుగుతుంది. పర్యాటకరంగా అభివృద్ధి చెందుతుంది బ్యాంకింగ్ రంగం కొత్త విధానాలు ప్రవేశపెడుతుంది. ప్రజలు రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి. ఆయుర్వేద వృద్ధిలోకి వస్తుంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాలలో ఆదాయం వృద్ధి చెందుతుంది. రహదారులు అభివృద్ధి చెందుతాయి. ఆధ్యాత్మిక రంగంలో అవగాహన పెరుగుతుంది ప్రజల ఆరోగ్య రక్షణలో వైద్యులు నూతన ఆవిష్కరణలు. మూగ జీవాలపై ప్రేమ పెరుగుతుంది.

విశ్వావసు నామ సంవత్సరం రాజు సూర్యుడు అవడం వల్ల సైనికులకి సౌకర్యాలు ప్రభుత్వం పెంచుతుంది. నిర్ణయాలు కఠినంగా ఉంటాయి. మంత్రి చంద్రుడు కావడం వల్ల ప్రభుత్వ యంత్రాంగంలో సామ్యులకు ప్రాధాన్యత ఉంటుంది. ఆరోగ్యవంతమైన ఆరోగ్యపదార్థాలను కనుగొంటారు. సేనాధిపతి శని కావడం వలన సైన్య రంగంలో కొన్ని అక్రమాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. రవికి మేఘాధిపత్యం అర్ఘాధిపత్యం వలన ప్రభుత్వం తన మాటను నెగ్గించుకుంటుంది. సమయానికి వర్షాలు కురుస్తాయి. సూర్యుని అర్ఘాధిపత్యం వలన ఖరీదులు పెరుగుతాయి.

రసాధిపతి శుక్రుడు కావడం వల్ల రసాయన శాస్త్రానికి సంబంధించి నూతన ప్రయోగాలు వృద్ధి జలబనరుల అందుబాటులో ఉంటాయి. కుజునికి ధాన్యాధిపత్యం రావడం వల్ల, భూ కారకుడు కూడా కావడం వల్ల ఎర్ర ధాన్యాలు, వ్యవసాయం అభివృద్ధి కరంగా ఉంటుంది. బుధునికి సస్య నీరసాధిపత్యం రావడం వల్ల పత్తి మొదలైన నీరసద్రవ్యాలు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా కొత్త పరిశోధనా పద్ధతులు అమలు జరుగుతాయి. సర్వాదాయము కన్నా సర్వ వ్యయం తక్కువ కనుక ఆర్థిక రంగం పుంజుకుంటుంది.

## శ్రీ విశ్వావసు నామ సం॥ రాజాది నవనాయక ఫలితములు

### రాజు - రవి ఫలమ్

**శ్లో॥ అన్యోన్య వైరం క్షితిపాలకానాం ।**
**నాత్యంబుముంచతి బలాహకాశ్చ ॥**
**భూపాద్భయం శస్త్ర భయం నరాణం ।**
**చోరాగ్ని బాలాబ్దపతౌ దినేశే ॥**

భావం: రాజులకు పరస్పర వైరము, మేఘములు సామాన్య వృష్టి, ప్రజలకు రాజునకు శస్త్ర చోరాగ్నుల భయము కలిగి ఉండును.

### మంత్రి - చంద్రుడు ఫలమ్

**శ్లో॥ సువృష్టి సర్వ సస్యాన్ని ఫలితాని భవంతిచః ।**
**క్షేమారోగ్యం సుభిక్షం స్యాశ్చ శాంకే సచివేసతిః ॥**

భావం: చంద్రుడు మంత్రి అయిన మంచి వర్షములు, అన్ని పంటలు బాగుగా పండుట, లోకములో ఆరోగ్యము పెరుగును. రాష్ట్ర జనాభా సుభిక్షము గా ఉండును.

### సేనాధిపతి - శని ఫలమ్

**శ్లో॥ సేనాధిపే సూర్యసుతే ధరిత్యం సేనా విముక్తా స్సతతం నరేంద్రాః ।**
**అధర్మయుక్త స్సతతం ప్రజాశ్చ కృష్ణాని ధాన్యాన్ని ఫలంతి భూమౌ॥**

భావం: శని సేనాధిపతి అగుటచే పాలకులు సైన్యం విహీనులుగా అవుతారు. ప్రజలు అధర్మమైన పనులపై ఆసక్తి పెంచుకుంటారు. నల్లని ధాన్యాలు బాగా ఫలిస్తాయి.

### సస్యాధిపతి - బుధుడు ఫలమ్

**శ్లో॥ మధ్యవృష్టిర్మంద సస్యం మేఘావాతేన పీడితాః! ।**
**త్రసంతి మనుజానిత్యం బుధేసస్యోధి పేసతి ॥**

భావం: బుధుడు సస్యాధిపతి అయిన సామాన్య వర్షములు, పంట నష్టములు. స్వల్ప సస్యం, గాలిచే ఎగుర కొట్టిన మేఘములు కలిగి ప్రజలు భయపీడితు లగుదురు.

### ధాన్యాధిపతి - కుజ ఫలమ్

**శ్లో॥ ఫలంతి శూక ధాన్యాని కించిధాన్యాన్ని యానిచ ।**
**రక్తభూమిస్తూ ఫలితా భౌమే ధాన్యాధివసతి ॥**

భావం: కుజుడు దాన్యాధిపతి అయిన, ముళ్ళ ధాన్యములు, చిరు ధాన్యములు ఫలించును. ఎర్రని నేలలు పరిపూర్ణముగా పండును.

### అర్ఘ్యాధిపతి - రవి ఫలమ్

**శ్లో॥ అనర్ఘమల్పవృష్టించ ప్రజానాక్షుద్భయంతథా ।**
**రాజ్ఞాం పరస్పర క్రోధస్సూర్యేచార్ఘపతౌసతి ॥**

భావం: రవి అర్ఘ్యాధిపతి అయిన ధరలు తగ్గును, వర్షములు తక్కువగా ఉండును. ప్రజలకు ఆకలి బాధలు, రాజులకు పరస్పర విరోధంకలుగును. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు.

## మేఘాధిపతి – రవి ఫలమ్

**శ్లో॥ మహోదయం ఫలం స్వల్పం వర్షం స్వాత్ఖండ ।**
**మతరే, రక్త సస్వంసు ఫలితం సూర్యే మేఘాదీపేసతి ॥**

భావం: రవి మేఘాధిపతి అయిన స్వల్ప పంటలు మరియు భయము, ఖండవృష్టి కలిగి రక్త ధాన్యము పండును

## రసాధిపతి – శుక్ర ఫలమ్

**శ్లో॥ తిలతైలగూడ: క్షోద్రం పయాంశి దది శర్కరాః ।**
**అర్ఘ వృధ్యా ప్రజాయంతే శుక్రెయది రసాధిపే ॥**

భావం: శుక్రుడు రసాధిపతి అగుటచే నువ్వులు,నూనె, బెల్లం,పెరుగు, పంచదార, ఉప్పు మొదలైనవి ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయి.

## నీరసాధిపతి – బుధుడు ఫలమ్

**శ్లో॥ గరుత్మతాది రత్నాని ధాన్యాన్ని వినిధానిచః ।**
**సర్వాణీవృద్ధి మాయాంతి బుదే నీరసనాయకో ॥**

భావం: బుధుడు నీరసాధిపతి అయిన గరుత్మణులు, వివిధ రకములైన ధాన్యములు సమృద్ధిగా పండును.

## పశుపాలకాది నిర్ణయము

శ్రీ విశ్వావసు నామ సంవత్సరములో పశుపాలకుడు యముడు. పశువులను దొడ్డి పెట్టువాడు, దొడ్డి నుండి విడిపించువాడు యముడు. యముడు పశుపాలకుడు అయినందున వస్తువుల ధరలు అధికముగా ఉండును. పశువులకు ఇబ్బందికరంగా ఉండును. అల్పవృష్టికి అవకాశములు. యముడు గోవులకు దొడ్డిపెట్టువాడు, దొడ్డి నుంచి విడిపించు వాడు.

ఆదిపత్యములు రావడం వల్ల పశుగ్రాసము, తృన ధాన్యములు లేమి, అల్పవృష్టి, ధరలు పెరుగును. గోవులు స్వల్పంగా పాలు ఇచ్చును. పశువులకు రోగ పీడ కలుగును.

## మేఘాది నిర్ణయము

మేఘము నీలి మేఘము అయినందున అల్పవర్షము, స్వల్ప ధరలు, ప్రజలకు ఇక్కట్లు కలుగును.

## వాయు ప్రమాణ నిర్ణయము

రవి రాజు అయినందున నాలుగు వంతులు గాలి రెండు వంతుల వర్షము కురియును

## ఆఢక నిర్ణయం

రవి రాజు అయినందున రెండు తూముల వర్షముకురియును.

## వాస్తు కర్తరి

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర (04.05.2025) నుండి (28.05.2025) వరకు వస్తు కర్తరి అగుటచే ఇల్లు నేయించుట, నిర్మాణమునకై మట్టిగుట్టలువేయుట, తాటియకు, కర్ర, సిమెంటు రాతి పనులుచేయించుట, విగ్రహ నిర్మాణము మొదలైన పనులు చేయరాదు.

## మౌఢ్య నిర్ణయము

**గురుమూఢం:** శ్రీ విశ్వావసు నామ సంవత్సర తేదీ 09.06.2025 నుండి తేదీ 09.07.2025 వరకు గురు మూఢమి ఉండును

**శుక్రమూఢం:** శ్రీ విశ్వావసు నామ సంవత్సర తేదీ 26.11.2025 నుండి తేదీ 17.02.2026 వరకు శుక్ర మూఢమి ఉండును

## పుష్కర నిర్ణయము

శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ బహుళ విదియ అనగా తేది. 14.05.2025 బుధవారం రాత్రి గం.10.25 ని లకు దేవ గురుడు బృహస్పతి మిథునరాశిలో మృగశిర 3వ పాదములోకి ప్రవేశించును. ది. 15.05.25 గురువారం నుండి ది. 26.05.2025 సోమవారం వరకు శ్రీ సార్ధత్రికోటి తీర్థ రాజా సహిత సరస్వతినదీ పుష్కరోత్సవములు జరుగును. ఆరోజు నుండీ 12 రోజులు పాటు నదీ స్నానం దానధర్మాలు పితృ కార్యాలు చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయి. పుష్కరాలు జరిగే ప్రదేశాలు సరస్వతీ నది అంతర్వాహిని గంగా యమున లతో కలిసి గా ప్రయాణిస్తున్న ప్రయాగ్(ఉత్తర ప్రదేశ్) యందు, బద్రీనాథ్ సమీపములోని కేశవ ప్రయాగ, కాళేశ్వరం (తెలంగాణ) మొదలగు ప్రదేశాలలో జరుగును.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉపనాయకులు

**పురోహితాది ఉపనాయకుల ఫలము: వీరు క్రూరులయిన క్రూర ఫలమును శుభులయిన శుభ ఫలమును ఇత్తురు**

| | | | |
|---|---|---|---|
| 1. పురోహితుడు | - బుధుడు | 12. నరాధిపతి | - శని |
| 2. పరీక్షకుడు | - బుధుడు | 13. గ్రామాధిపతి | - బుధుడు |
| 3. గణకుడు | - శుక్రుడు | 14. వస్త్రాధిపతి | - శుక్రుడు |
| 4. గ్రామపాలకుడు | - రవి | 15. రత్నాధిపతి | - రవి |
| 5. దైవజ్ఞుడు | - రవి | 16. వృక్షాధిపతి | - కుజుడు |
| 6. రాష్ట్రాధిపతి | - రవి | 17. జంగమాధిపతి | - శని |
| 7. సర్వదేశోద్యోగపతి | - చంద్రుడు | 18. సర్పాధిపతి | - శుక్రుడు |
| 8. అశ్వాధిపతి | - చంద్రుడు | 19. మృగాధిపతి | - రవి |
| 9. గజాధిపతి | - బుధుడు | 20. శుభాధిపతి | - రవి |
| 10. పశూనామాధిపతి | - శని | 21. స్త్రీణామాధిపతి | - రవి |
| 11. దేవాధిపతి | - బుధుడు | | |

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర నక్షత్ర ఫలము

| | | | | |
|---|---|---|---|---|
| అశ్విని | పుష్యమి | స్వాతి | అభిజిత్ | **అర్థలాభం** |
| భరణి | ఆశ్లేష | విశాఖ | శ్రవణం | **మనస్తాపం** |
| కృత్తిక | మఖ | అనూ | ధనిష్ఠ | **రాజసన్మానము** |
| రోహిణి | పుబ్బ | జేష్ఠ | శతభిషం | **యుద్ధభయం** |
| మృగశిర | ఉత్తర | మూల | పూ.భా | **అలంకారప్రాప్తి** |
| ఆరుద్ర | హస్త | పూ.షా. | ఉ.భా | **రోగభయం** |
| పునర్వసు | చిత్త | ఉ.షా. | రేవతి | **ఆయుర్వృద్ధి** |

## శ్రీ విశ్వావసు నామ సం॥ కందాయ ఫలములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| **అశ్విని** | 6-1-4 | **మఖ** | 1-1-1 | **మూల** | 4-1-3 |
| **భరణి** | 1-2-2 | **పుబ్బ** | 4-2-4 | **పూ.షా.** | 7-2-1 |
| **కృత్తిక** | 4-0-0 | **ఉత్తర** | 7-0-2 | **ఉ.షా.** | 2-0-4 |
| **రోహిణి** | 7-1-3 | **హస్త** | 2-1-0 | **శ్రవణం** | 5-1-2 |
| **మృగశిర** | 2-2-1 | **చిత్త** | 5-2-3 | **ధనిష్ఠ** | 0-2-0 |
| **ఆరుద్ర** | 5-0-4 | **స్వాతి** | 0-0-1 | **శతభిషం** | 3-0-3 |
| **పునర్వసు** | 0-1-2 | **విశాఖ** | 3-1-4 | **పూ.భా.** | 6-1-1 |
| **పుష్యమి** | 3-2-0 | **అనూరాధ** | 6-2-2 | **ఉ.భా.** | 1-2-4 |
| **ఆశ్రేష** | 5-0-3 | **జ్యేష్ఠ** | 1-0-0 | **రేవతి** | 4-0-2 |

ఒక్కొక్క కందాయము యొక్క వ్యవధి నాలుగు నెలలు. బేసి సంఖ్య ధనలాభము, సరి సంఖ్య మధ్యమ ఫలము సున్న నిష్ఫలము. మొదట సున్న వ్యాధి. రెండవసున్న మనోవ్యాధి. చివరి సున్న ధనహాని.

## శ్రీ విశ్వావసు నామ సం॥ మకరసంక్రమణ పురుష నిర్ణయము

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామసంవత్సర పుష్య బహుళ ఏకాదశి అనూరాధనక్షత్రయుక్త వృషభ లగ్న వృశ్చికరాశి గండయోగ బాలవకరణం యందు సూర్యోదయాది అనగా14-1-2026 మంగళవారం మధ్యాహ్నం గం. 3.07 ని?లకు మందాకిని నామములతో పులి వాహనముపై ఉత్తరాషాడ రెండవ పాదం మకర రాశి యందు సూర్య భగవానుడు సంచారం ప్రారంభించును. ఫలితాంశములు గమనించగలరు. బుధవారం ఆగుటచే మందాకిని మందాకిని నామము. రాజులకు నష్టము. కుంకుమ తో స్నానము శుభము. ఎర్రటి వస్త్రం ధరించినందు వల్ల రోగదాయకం. చందనము లేపనమువిప్రనాశనం. జాజిపుష్పముసుశోభనమ ,ముత్యములమాల ధరించుటచే శుభదాయకం వెండి పళ్ళెము సుభిక్షకరం, పాయసము భోజనం పశునాశనం అరటిపండ్లు భుజించుటవలన ఫలనాశనం,భిండివాలము ఆయుధము అగుటచే క్షుద్బాధ. రక్ష ఛత్రము ఆచ్ఛాదనత మహా యుద్ధం. పులి వాహనము-అరణ్యములో మృగనాశనము, క్రోధముఖము జన నాసకరము. కూర్చొని ఉండుట మధ్య అర్ఘము. దక్షిణ దిశగా గమనము దక్షిణ దిశకు క్షామము మకరసంక్రాంతి సూర్య భగవానుడు ప్రవేశించు సమయమున తిద్యాధిపలితాంశములు.

## మకర సంక్రాంతి సూర్య భగవానుడు ప్రవేశించు సమయమున తిద్యాధి ఫలితాంశములు

ఏకాదశి - సుఖము, జనులకు వృద్ధి, బుధ వారము - శుభములు ఇచ్చును, అనురాధ- వర్షము, వృషభలగ్నం - గోసౌఖ్యము, 11 ముహూర్తం - శ్రేయస్సు, కృష్ణపక్షము - మంచి వర్షాలు సుభిక్షం, బాలవ - శుభము.

## సూర్యుడు మేష సంక్రమణ ఫలము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుక్ల పౌర్ణమి (తె.5.40) పాడ్యమి, ఆదివారం 13.04.2025,(చిత్త రా.8.59) స్వాతి ఉ.8.30, హర్షణ రా. (9.27), వజ్ర, (బాలువ సా.6.57), కౌలవ, అశ్విని 1 మేష ఉచ్ఛ రవి రా. గం 3.21 ని (పాడ్యమి, సోమ వారం, స్వాతి నక్షత్రం, వజ్ర యోగం, కౌలువ కరణం, కుంభ లగ్నం) సోమవారం సుభిక్షం క్షేమము. మేష సంక్రాంతి అర్ధ రాత్రి కాలం అగుటచే సస్యవృద్ధి ఆరోగ్యం

## సూర్యుడు ఆర్ద్ర ప్రవేశ ఫలము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర జేష్ఠ బహుళ ద్వాదశి (రా.1.10) ఆదివారం 22.06.2025, భరణి (సా.5.26), సుకర్మ (సా.4:45), కౌలవ (మ.2.44), ఆరుద్ర 1 రవి ఉ.6 గం 21ని మొదటి పాదము లోనికి ప్రవేశము

తిధి (ద్వాదశి ) ఉత్తమము
వారము (ఆది ) పశు నష్టము
నక్షత్రము (భరణి ) అశుభ ప్రదము
యోగము (సుకర్మ ) వృష్టి కరము
కరణము (కౌలవ ) వర్ష ప్రాప్తి
లగ్నము (మిథున ) పశునాశనము
సమయము (రాత్రి) క్షేమం, సుభిక్షం,వృద్ధి
మండలము (5) వృష్టి నాశనము

## గ్రహణములు

07.09.2025 సంపూర్ణ చంద్రగ్రహణము

తేదీ 07.09.2025 కుంభరాశి యందు శతభిష/ పూర్వభాద్ర నక్షత్ర యుక్త స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు సంవత్సర భాద్రపద శుద్ధ పౌర్ణమి శనివారం రాహు గ్రస్తా సంపూర్ణ చంద్ర గ్రహణము సంభవించుచున్నది.

స్పర్శ కాలం : రాత్రి గం.9.56 ని
మధ్యకాలం : రాత్రి గం.11.41 ని
మోక్షకాలం : రాత్రి గం.1.26 ని

గ్రహణ ఆద్యంత పుణ్యం కాలము 3 గంటల 30 నిమిషములు హైదరాబాదు వారికి. ఈ గ్రహణం కుంభరాశి అందు పట్టుట వలన కుంభ కర్కాటక మీన వృశ్చిక రాశి వారు చూడరాదు

## గ్రహణ నిర్ణయము

మేష, వృషభ, కన్య, ధను రాశుల వారికి ఉత్తమ ఫలం
మిధు, సింహ, తుల, మకర రాశుల వారికి మధ్యమ ఫలం
కుంభ, మీన, కర్క, వృశ్చిక రాశుల వారికి అధమ ఫలం

శాంతి ప్రక్రియ: కుంభ రాశి వారు అయిన శతభిష, పూర్వభాద్ర నక్షత్రం వారు శాంతి ప్రక్రియలు నిర్వహించవలెను. సూర్యాస్తమయానంతరము గ్రహణం వలన సాయంత్రం సుమారు ఐదుగంటల లోగా ఫలహారము లు చేయవలెను రాత్రి భోజన ఫలహారములు పనికిరావు.

## గ్రహణములు

03.03.2026 పాక్షిక చంద్రగ్రహణం

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ మంగళవారం నాడు అనగా 03.03.2026 సింహరాశి యందు పూర్వ ఫల్గునీ నక్షత్ర యుక్త కేతుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం సంభవించుచున్నది.

స్పర్శ కాలం : మ.3.20

మోక్షకాలం : సా.6.47

సూర్యాస్తమయం : సా.6.06

గ్రహణ ఆద్యంత పుణ్యకాలము 41 నిమిషములు హైదరాబాద్ వారికి. ఈ గ్రహణం సింహరాశి యందు పట్టుట వలన పుబ్బా నక్షత్రం వారు అధమఫలరాశుల వారు శాంతి నిర్వహించుకోవలెను. సింహ కన్యా మకర వృషభ రాశి వారు చూడకూడదు

### గ్రహణ నిర్ణయము

మిథున, మీన, వృశ్చిక, తుల రాశుల వారికి ఉత్తమ ఫలము

మేష, కర్కాట, కుంభ, ధను రాశుల వారికి మధ్యమ ఫలము

సింహ, మకర, కన్య, వృషభ రాశుల వారికి అధమ ఫలము

## ఆదాయ వ్యయములు – రాజపూజ్య అవమానములు

| రాశి | ఆదాయం | వ్యయం | రాజపూజ్యం | అవమానం |
|---|---|---|---|---|
| మేషము | 2 | 14 | 5 | 7 |
| వృషభము | 11 | 5 | 1 | 3 |
| మిథునము | 14 | 2 | 4 | 3 |
| కర్కాటకము | 8 | 2 | 7 | 3 |
| సింహము | 11 | 11 | 3 | 6 |
| కన్య | 14 | 2 | 6 | 6 |
| తుల | 11 | 5 | 2 | 2 |
| వృశ్చికము | 2 | 14 | 5 | 2 |
| ధనుస్సు | 5 | 5 | 1 | 5 |
| మకరం | 8 | 14 | 4 | 5 |
| కుంభం | 8 | 14 | 7 | 5 |
| మీనం | 5 | 5 | 3 | 1 |

**సర్వాదాయం: 99 సర్వవ్యయం: 93**

## శ్రీ విశ్వావసు నామ సం॥ కార్తుల ప్రవేశము

| కార్తె | ఆంగ్ల తేది | ప్రవేశకాలం | కార్తె | ఆంగ్ల తేది | ప్రవేశకాలం |
|---|---|---|---|---|---|
| అశ్విని | 13.04.24 | రా.తె.03.21 | స్వాతి | 24.10.25 | ఉ.06.42 |
| భరణి | 27.04.25 | సా.07.10 | విశాఖ | 06.11.25 | ఉ.06.54 |
| కృత్తిక | 11.05.25 | మ.01.19 | అనూ | 19.11.25 | రా.08.58 |
| రోహిణి | 25.05.25 | ఉ.09.33 | జ్యేష్ఠ | 03.12.25 | రా.01.16 |
| మృగ | 08.06.25 | ఉ.07.20 | మూల | 16.12.25 | తె.04.21 |
| ఆరుద్ర | 22.06.25 | ఉ.06.21 | పూ.షా. | 29.12.25 | ఉ.06.32 |
| పునర్వసు | 06.07.25 | ఉ.05.49 | ఉ.షా. | 11.01.26 | ఉ.08.36 |
| పుష్యమి | 20.07.25 | తె.05.24 | శ్రవణం | 24.01.26 | ఉ.10.51 |
| ఆశ్లేష | 03.08.25 | తె.04.10 | ధనిష్ట | 06.02.26 | మ.02.05 |
| మఖ | 17.08.25 | రా.01.54 | శతభిష | 19.02.26 | ఉ.06.34 |
| పుబ్బ | 30.08.25 | రా.09.46 | పూ.భా | 05.03.26 | రా.12.54 |
| ఉత్తర | 13.09.25 | మ.03.42 | ఉ.భా | 18.03.26 | ఉ.09.21 |
| హస్త | 27.09.25 | ఉ.07.08 | రేవతి | 01.04.26 | ఉ.00.00 |
| చిత్త | 10.10.25 | రా.08.13 | | | |

## గ్రహసంచారములు

### రవి సంచారము

| | | | |
|---|---|---|---|
| 13.04.2025 | మేష రవి | రా.తె.3.21 | (అశ్విని 1) |
| 14.05.2025 | వృషభ రవి | రా.తె.12.13 | (కృత్తిక 2) |
| 15.06.2025 | మిథున రవి | ఉ.6.46 | (మృగ 3) |
| 16.07.2025 | కర్కాటక రవి | సా.5.36 | (పున 4) |
| 16.08.2025 | సింహ రవి | రా.తె.1.53 | (మఖ 1) |
| 17.09.2025 | కన్యా రవి | రా.తె.1.49 | (ఉత్తర 2) |
| 17.10.2025 | తుల రవి | మ.1.47 | (చిత్త 3) |
| 16.11.2025 | వృశ్చిక రవి | మ.1.38 | (విశాఖ 4) |
| 15.12.2025 | ధనుస్సు రవి | రా.తె.4.21 | (మూల 1) |
| 14.01.2026 | మకర రవి | మ.3.07 | (ఉషా 2) |
| 12.02.2026 | కుంభ రవి | రా.తె.4.10 | (ధని 3) |
| 13.03.2026 | మీన రవి | రా.తె.1.04 | (పూభ 4) |

### శని సంచారము

| | | | |
|---|---|---|---|
| 29.03.2025 | మీన శని | రా.9.44 | (పూభా 4) |
| 13.07.2025 | వక్రారంభం | ఉ.9.30 | |
| 28.11.2025 | వక్రత్యాగం | ఉ.8.18 | |

### కుజ సంచారము

| | | | |
|---|---|---|---|
| 02.04.2025 | కర్కాటక కుజ | రా.తె.1.28 | (పున 4) |

| | | | |
|---|---|---|---|
| 06.06.2025 | సింహ కుజ | రా.తె.2.13 | (మఖ 1) |
| 28.07.2025 | కన్య కుజ | రా.8.01 | (ఉత్త 2) |
| 13.09.2025 | తుల కుజ | రా.9.24 | (చిత్త 3) |
| 27.10.2025 | వృశ్చిక కుజ | మ.3.44 | (విశా 4) |
| 07.12.2025 | ధనుస్సు కుజ | రా.8.19 | (మూల 1) |
| 15.01.2026 | మకరే కుజ | రా.తె.4.30 | (ఉషా 2) |
| 23.02.2026 | కుంభ కుజ | మ.11.51 | (ధని 3) |

## బుధ సంచారము

| | | | |
|---|---|---|---|
| 06.04.2025 | మేష బుధ | రా.తె.4.08 | (అశ్వ 1) |
| 23.05.2025 | వృషభ బుధ | మ.1.02 | (కృత్తి 2) |
| 06.06.2025 | మిధున బుధ | ఉ.9.28 | (మృగ 3) |
| 22.06.2025 | కర్కాట బుధ | రా.9.34 | (పున 4) |
| 30.08.2025 | సింహ బుధ | సా.4.43 | (మఖ 1) |
| 15.09.2025 | కన్య బుధ | మ.11.09 | (ఉత్త 2) |
| 02.10.2025 | తుల బుధ | రా.తె.3.45 | (చిత్త 3) |
| 06.12.2025 | వృశ్చిక బుధ | రా.8.30 | (విశా 4) |
| 29.12.2025 | ధను బుధ | ఉ.7.24 | (మూల 1) |
| 17.01.2026 | మకరే బుధ | ఉ.10.24 | (ఉషా 2) |
| 03.02.2026 | కుంభ బుధ | రా.9.53 | (ధని 3) |

## శుక్ర సంచారము

| | | | |
|---|---|---|---|
| 31.05.2025 | మేష శుక్ర | మ.11.34 | (అశ్వ 1) |
| 29.06.2025 | వృషభ శుక్ర | మ.2.11 | (కృత్తి 2) |
| 26.07.2025 | మిధున శుక్ర | ఉ.8.58 | (మృగ 3) |
| 20.08.2025 | కర్కాట శుక్ర | రా.తె.1.21 | (పున 4) |
| 14.09.2025 | సింహ శుక్ర | రా.12.18 | (మఖ 1) |
| 09.10.2025 | కన్య శుక్ర | ఉ.10.50 | (ఉత్త 2) |
| 02.11.2025 | తుల శుక్ర | మ.1.17 | (చిత్త 3) |
| 26.11.2025 | వృశ్చిక శుక్ర | మ.11.23 | (విశా 4) |
| 20.12.2025 | ధను శుక్ర | ఉ.7.47 | (మూల 1) |
| 12.01.2026 | మకర శుక్ర | రా.తె.3.59 | (ఉషా 2) |
| 05.02.2026 | కుంభ శుక్ర | రా.తె.1.13 | (ధని 3) |
| 01.03.2026 | మీన శుక్రః | రా.12.58 | (పూ.భా 4) |

## రాహు సంచారము

| | | | |
|---|---|---|---|
| 18.05.2025 | కుంభ రాహు | సా.7.34 | (పూ.భా 4) |

## కేతు సంచారము

| | | | |
|---|---|---|---|
| 18.05.2025 | సింహ కేతు | సా.7.34 | (ఉత్త 2) |

## గురు సంచారము

| | | | |
|---|---|---|---|
| 14.05.2025 | మిధున గురు | రా.10.37 | (మృగ 3) |
| 11.11.2025 | వక్రారంభం | రా.09.30 | |
| 11.03.2026 | వక్రత్యాగం | రా.09.30 | |

## శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సరుకుల ధరలు

**చైత్ర మాసము:** కాఫీ, టీ, బెల్లం, వెల్లుల్లి, ఆవాలు, ఎండుమిర్చి, జీలకర్ర, ఉల్లి, బఠాణీలు, చెరకు, ప్రత్తి, కందులు, కొబ్బరికాయలు, మెంతులు, అరటి, అపరాలు, ధరలు పెరుగును. వెల్లుల్లి, చిన్న ఉల్లి, అల్లం, నూనె, బంగారము,వెండి, మైదాపిండి, రాగి, ధనియాలు బాగా పెరుగుతాయి పెట్రోల్ ధరలు,షేర్స్, బిల్డింగ్ మెటీరియల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు ధరలు పెరుగుతాయి. దుంప జాతులకు ధర బాగానే పలుకుతుంది. ఆర్టిఫిషియల్ జువెలరీ, గృహోపకరణములు, ఎరువులు గిరాకీ ఎక్కువ.

శని లాభ స్థానమైన మీనరాశిలో ప్రవేశించడం వల్ల సేవకాజన సహకారం, ఎదురుచూస్తున్న లాభాలు, వృత్తిపరమైన అభివృద్ధి, తండ్రి మొదలగు పెద్దలతో సత్సంబంధాలు, ఆలస్యాలు ఆటంకాలు తొలగిపోవడం, నూతన ఉత్సాహం, మొదలైన వాటికి అవకాశాలు ఉన్నాయి.శని లగ్నాన్ని చూడడం వల్ల, అది మిత్ర క్షేత్రం కావడం వల్ల ఆలోచనలలో, పనులలో బద్ధకం పెరుగుతుంది, పనులు వాయిదా వేస్తూ వస్తారు. వాయిదాలు, అధిగమించే ప్రయత్నం చేయాలి.పంచమ స్థానమైన కన్య రాశిని చూడడం వల్ల, అది మిత్ర క్షేత్రం కావడం వల్ల ఆలోచనలు ఆలస్యమైన ప్రయోజన కారిగా ఉంటాయి. విద్యార్థులు జ్ఞాపకశక్తిని పెంచుకోవాలి. అష్టమ స్థానమైన ధనస్సు రాసిని దశమ దృష్టితో దర్శించడం వల్ల, అది మిత్ర క్షేత్రం కాకపోవడం వల్ల వీలైనంత వరకు ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆకస్మికఖర్చులు, అనారోగ్యాలు అధిగమించే విధంగా ముందుకు వెళ్లాలి.

రాహువు ఏకాదశ స్థాన ప్రవేశమువలన పరదేశంలో ఉన్న మిత్రుల నుండి సహాయ సహకారాలు, పెద్ద మొత్తంలో ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి, ఆకస్మిక ధన లాభం. ఆదాయం పెరుగుతుంది. దూర ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. చాలా కాలంగా రావలసిన లాభములు అందుకుంటారు వాటిని పెంచటానికి చేసే ప్రయత్నాల్లో మోసాలకు లోను కాకుండా ఉండాలి. కేతువు పంచమ స్థాన ప్రవేశం వలన ఉపాసన పై ఆధ్యాత్మిక చింతన పై దృష్టి మరల్చి లౌకిక అంశాలకి ప్రాధాన్యత ఇవ్వటం తగ్గిస్తే అభివృద్ధికరం, మానసికంగా చికాకులు, సంతాన అంశాలలో అసంతృప్తి, శ్రద్ధ తగ్గుతాయి. జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం

ఉంది. జూదాలు రేసులు మొదలైన వాటికి దూరంగా ఉండటం మేలు.

రాహు కేతువులు దశమ చతుర్ధ స్థాన సంచారం వలన స్థిరాస్తుల విషయంలోనూ స్థాన చలనముకు, ఉద్యోగ బదిలీలకు అవకాశములు. నూతన వృత్తికి, కొత్త బాధ్యతలకు సమయం. ఆర్థికపరమైన ఇబ్బందులు నష్టము కలగవచ్చు. అనవసర అధిక శ్రమ తత్ఫలితముగా అలసట కలగ వచ్చు. కేతువు చతుర్ధస్థాన ప్రవేశం వలన గృహ, విద్య మాతృ సంబంధ అంశాలలో అసంతృప్తి వైరాగ్యం, వేళకి ఆహార సక్రమం గా తీసుకోలేక పోవటం, విద్యార్థులకి జ్ఞాపకశక్తి లోపం, ప్రయాణములలో ఆటంకాలు, ఖర్చులు. విద్యార్థులకు విద్యాసంబంధ ఆటంకాలు.

కుజుడు సంవత్సరం ప్రారంభం నుంచి జూన్ 6 దాకా తృతీయ స్థాన మైన కర్కాటకములో ఉండుట వలన సోదరులతో మిత్రులతో సంబంధ్నా దెబ్బతినే అవకాశం ఇరుగు పొరుగు వారితో ప్రశాంతత లోపం దగ్గర ప్రయాణాలు చేస్తారు కోపం పెరుగుతుంది వారసత్వ ఆస్తుల అమ్మకం ఫలిస్తుంది, వాటాలు పంచుకుంటారు. ప్రయాణాలలో ఆపదలు సంభవిస్తాయి. విక్రయాల వలన కొన్ని చికాకులు, క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, కోపం ఉంటాయి. చతుర్థి స్థానమైన సింహరాశిలో కుజుడు ప్రవేశించడం అది మిత్ర క్షేత్రం కావడం వల్ల జూలై 28 వరకు సంతాన విద్యాభివృద్ధి విషయాలల, పెట్టుబడుల అంశాలలో తల్లితండ్రులతో సంప్రదించి ముందుకు పెడతారు. విద్యార్థులకు సృజనాత్మక పెరుగుతుంది. గృహ వాహన విషయాలలో చికాకులు.

పంచమ స్థానమైన కన్యా రాశిలో కుజుడు ప్రవేశించటం వల్ల అది శత్రు క్షేత్రం కావడం వల్ల సెప్టెంబర్ 13 వరకు ఆలోచనలు ఆలోచనలు కొంత ఘర్షణాత్మకంగా ఉంటాయి. మానసిక ప్రశాంతత తగ్గుతుంది. ఇష్టమైన ప్రేమించిన వ్యక్తులతో అభిప్రాయ భేదాలకి అవకాశం, పిల్లలతో అభిప్రాయ బేధాలు రాకుండా ముందుకు వెళ్లాలి.

షష్ఠ స్థానమైన తులారాశిలో కుజుడు ప్రవేశించడం వలనఅక్టోబర్ 27 వరకు అది శత్రు క్షేత్రం కావడం వలన శత్రువుల పైన విజయ, రోగ రుణముల విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఖర్చులు చేసి, చేసిన రుణములు చెల్లిస్తారు. పోటీలలో తీవ్రంగా కృషి చేస్తారు. న్యాయ పరమైన విషయాలలో గెలుపుకు కృషి చేస్తారు. ఆరోగ్య శ్రద్ధ, న్యాయపరమైన అంశాల కొరకు ఖర్చులు ఉంటాయి.

సప్తమ స్థానమైన వృశ్చిక రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల డిసెంబర్ 5 వరకు అది స్వక్షేత్రం కావడం వల్ల భాగస్వామ్య వ్యవహారాలలో, జీవిత భాగస్వామితో అపార్ధాలు రాకుండా జాగ్రత్త వహించాలి. తాత్కాలిక ఎడబాటు. ఉద్వేగాలు నియంత్రించుకోవాలి. వీలైనంతవరకు స్త్రీలతో అభిప్రాయ బేధాలు రాకుండా ముందుకు వెళ్లాలి. భాగస్వామి బంధుమిత్రులతో సమన్వయం పాటించాలి. నూతన పరిచయాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి.

అష్టమ స్థానమైన ధనస్సు రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల అది మిత్ర క్షేత్రం కావడం వల్ల 15 జనవరి వరకు వ్యక్తిగత శ్రద్ధ, ఆరోగ్యం బాగున్నప్పటికీ ఆకస్మిక లాభాలు ఉన్నప్పటికీ డ్రైవింగ్ మొదలైన విషయాలలో, అనవసరమైన ఖర్చుల విషయాలలో నియంత్రించే విధంగా జాగ్రత్త తీసుకోవాలి. మాటల వల్ల అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్త పడాలి.

నవమ స్థానమైన మకర రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల 22 ఫిబ్రవరి వరకు అది ఉచ్ఛ క్షేత్రం కావడం వల్ల తండ్రి యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. అసంతృప్తిని అధిగమించే విధంగా పుణ్యబలాన్ని పెంచుకునే విధంగా ప్రయత్నాలు చేయాలి. సామాజిక సేవ చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యా విషయాలలో మిశ్రమ ఫలితాలు. సాహసోపేతమైన దూర ప్రయాణాలు కొరకు ప్రయత్నాలు చేస్తారు.

దశమ స్థానమైన కుంభ రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల 2 ఏప్రిల్ వరకు అది ఉచ్ఛక్షేత్రం కావడం వల్ల వృత్తిపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. నూతన ఉత్సాహంతో చలాకీగా నిర్ణయాలు తీసుకుంటారు. వృత్తి వ్యాపారాలు కొంత వరకు అనుకూలంగా ఉంటాయి. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. లాభాలు అందుకుంటారు.సహకారం బాగుంటుంది.వ్యాపార సంబంధమైనలాభాల విషయంలో అనుకూలతలు, వ్యక్తుల సహకారం. దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలు. వ్యాపార విస్తరణ ఆలోచనలు.

**పరిహారములు:** శని గురు కుజులకి జపములు, దత్త చరిత్ర పారాయణ, గురువార నియమములు, శ్రీ దుర్గాయ నమః, శ్రీ గణేశాయ నమః, శ్లోకములు పారాయణ. సంకట హర చతుర్థి వ్రతము, గణపతి, దుర్గ ఆలయం సందర్శన.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభముగా ఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.



# మిధునరాశి :

**నామ నక్షత్రములు:** కా,కి,కూ,ఖం,జ్ఞ,చ్ఛ,కే,కో,హ,హి
**చాంద్ర గోచారం:**
మృగశిర 3,4 పాదములు,ఆరుద్ర 1,2,3,4 పాదములు, పునర్వసు 1,2,3 పాదములు

| ఆదాయం 14 - వ్యయం 02 | రాజపూజ్యం 04 - అవమానం 03 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సప్తమ, రాజ్యాధిపతి అయిన దేవ గురుడు ఈ రాశి వారికి ఈ సంవత్సరం ప్రారంభం నుంచి మే 14 వరకు వ్యయ స్థానములోనూ, అటు పిమ్మట జన్మస్థానంలోనూ, అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 5 వరకు ద్వితీయ స్థానమైన కర్కాటక రాశిలోనూ, తదుపరి సంవత్సరాంతం వరకు జన్మరాశిలోనూ సం చారము చేయను. ఇంతే అష్టమ భాగ్యధిపతి అయిన శని భగవానుడు ఈ రాశి వారికి సంవత్సరం ప్రారంభం నుంచి సంవత్సరాంతము వరకు దశమ స్థానము స్థానములో సంచరించును. రాహుకేతువులు సంవత్సరం ప్రారంభం నుంచి అక్టోబర్ 18 వరకు రాజ్య చతుర్ధ స్థాన, అటు పిమ్మట నవమ తృతీయ స్థానంలలో సంచారం చేయును.

గ్రహ గతులను పరిశీలించగా దేవ గురువు బృహస్పతి వ్యయ స్థానములో శత్రు క్షేత్రంలో ఉండడం వల్ల అనవసరం ఖర్చులు అవుతూ ఉండడం, ఖర్చుపెట్టి వైరుధ్యాలు పెంచుకోవడం మొదలైన వాటికి అవకాశం ఉంది. ఈ విషయంలో ఆచితూచి వ్యవహరించ. చతుర్ధ స్థానాన్ని పంచమ దృష్టితో శత్రు క్షేత్రాన్ని చూడడం వల్ల వాహన గృహ సంబంధ విషయాల్లో అధికవ్యయం, సుఖరాహిత్యం. షష్ఠాన్ని చూడడం వల్ల శత్రువుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించడానికి మీరు చేసే ప్రయత్నాలు మీలో నైపుణ్యాలను పెంచుతాయి. నీచ స్థానమైన అష్టమిని చూడడం వల్ల ఆరోగ్య విషయంలో అధిక వ్యయములకు ఇబ్బందులకు, అవకాశం ఉంది. గురు సంబంధమైన దోష నివారణ చర్యలు చేపట్టాలి.

గురు గ్రహము శత్రు క్షేత్రమైన లగ్నంలో ఉండడం వల్ల తాను చేసే ఆలోచనలు తనకు అపకారం చేసే అవకాశం ఉంది. విశేషించి పంచమ స్థానాన్ని పంచమ దృష్టితో శత్రు క్షేత్రాన్ని చూడడం వలన చాలా సందర్భాలలో అలా ఆలోచించకుండా ఉంటే బాగుండేది అనిపించే ఘటనలు కనిపిస్తుంటాయి. ఆత్మీయుల సహకారముతో ఆలోచనలు చేయడం మంచిది. స్వక్షేత్రమైన సప్తమ స్థానాన్ని చూడడం వల్ల సామాజిక అనుబంధాలు మెరుగవుతాయి. ఆ అనుబంధాల వల్ల మీ పలుకుబడి గౌరవం పెరుగుతాయి. వాటిని ఆ గౌరవాలను పరిచయాలను మిత్రుల కోసం ఉపయోగిస్తే అవి కొనసాగుతాయి. సొంతమునకు వాడుకున్నట్లయితే నష్టాన్ని కలుగచేస్తాయి. నవమాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల అది మిత్ర క్షేత్రం కాకపోవడం వల్ల తండ్రి ఆరోగ్య విషయంలేదా పెద్దల ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. అధికవ్యయాన్ని చేయడమే మంచిది.

మాట్లాడటం వల్ల కూడా కొన్నిసార్లు ఇబ్బందులు సంభవించవచ్చు. ఆర్థిక విషయాలు, వాగ్దానాలు చేస్తే నిలబట్టుకునే విషయం ఇబ్బందిగా ఉంటుంది. షష్ఠ స్థానమైన వృశ్చిక రాసిని పంచమ దృష్టితో దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రం కావడం వల్ల శత్రు రోగ రుణములు విషయాలలో జాగ్రత్తలు తీసుకొని వలెను. ముఖ్యంగా రోగ నిరోధక శక్తి పెంచుకోవాలి, రుణములు సమయానికి తీర్చుట, ఇతరులపై విజయం సాధించే అంశంలో చేసే కృషి అధికంగా ఉంటుంది. కృషి శీలత పెరుగుతుంది అష్టమ స్థానమైన మకరాన్ని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల అది గురునికి నీచ క్షేత్రం కావడం వల్లఆరోగ్య సంబంధమైన విషయాలలో, ఆకస్మిక ఖర్చుల విషయాలలోనూ, విమర్శలు అంశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దశమ స్థానమైన మీనాన్ని నవమ దృష్టితో దర్శించడం వల్ల అది గురువుకి స్వక్షేత్రం కావడం వల్ల వృత్తికి సంబంధించిన విషయాలలో గౌరవాన్ని పొందుతారు. అభివృద్ధి అనుకూలతలు శ్రమానంతరం ఫలమును పొందుతారు.

శని రాజ్య స్థాన సంచారం వలన, వృత్తిలో ఆలస్యాలు చోటు చేసుకోవడం వలన వ్యతిరేకత లకు గురి అయ్యే అవకాశం ఉంది. పై అధికారుల వ్యతిరేకత వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఆర్థిక విషయాలలో మోస పోయే అవకాశం ఉన్న దృష్ట్యా బాకీలు ముందుగా తీర్చి వేసుకోవడం మంచిది. ఇతరులకు అప్పు ఇవ్వడం

మంచిది కాదు. స్థలములు మొదలైనవి తీసుకునేటప్పుడు మోసగించే పడకుండా ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వాహనముల విషయంలో ఎక్కువ జాగ్రత్తతో ఉండాలి. ప్రతి శనివారము ఒక అర కేజీ నల్ల నువ్వులతో శివునికి పూజ చేసి అవి ఆవుకి పెట్టడం మంచిది. సమయానికి ఆహార స్వీకరణ చెయ్యాలి. ఎందుకంటే సమయానికి ఆహారం తీసుకోకపోవడం, అనారోగ్య భావనలు పొందడం, ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తగ్గడం, ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంత వరకూ నిత్యాన్నదానం మంచి ఫలితాన్నిస్తుంది. సామాజిక సంబంధాల విషయంలో ఎక్కువ జాగరూకతతో వ్యవహరించాలి. ఇతరులు అర్థం చేసుకోకుండా అపార్థం చేసుకునే అవకాశాలు అధికం. కుజుని లాభంలో ఉండుట వల్ల దీర్ఘకాలిక రుణాలు వసూలు శత్రువులపై విజయం వ్యక్తిగత సామర్థ్యం పెంపు శత్రు రోగ రుణ బాధల నుంచి విముక్తి ఆలోచనలు అమలు పరుస్తారు అధికారంలో ఉన్న మిత్రులు సహకరిస్తారు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది

రాహు కేతువులు దశమ చతుర్ధ స్థాన సంచారం వలన స్థిరాస్తుల విషయంలోనూ తల్లిగారి ఆరోగ్య విషయంలోనూ ఎక్కువ జాగరూకతతో ఉండాలి. సమయానికి ఆహారం తీసుకోవాలి. శరీరానికి ఆహారము వంట పట్టకుండా ఉండే అవకాశం ఉంది. తగిన ఔషధ చర్యలు చేపట్టాలి. ఆకస్మికంగా ఉద్యోగస్తులకు తాత్కాలిక అభివృద్ధి ఆరోగ్యం గురించి జాగ్రత్త అవసరం. స్థానచలనముకు, ఉద్యోగ బదిలీలకు అవకాశములు నూతన వృత్తికి, కొత్త బాధ్యతలకు సమయం. ఆర్థికపరమైన ఇబ్బందులు నష్టముకలగ వచ్చు. అనవసర అధిక శ్రమ తత్ఫలితముగా అలసట కలగ వచ్చు. కేతువు చతుర్థస్థాన ప్రవేశం వలన గృహ, విద్య మాతృ సంబంధ అంశాలలో అసంతృప్తి వైరాగ్యం, వేళకి ఆహార సక్రమంగా తీసుకో లేక పోవటం, విద్యార్ధులకి జ్ఞాపకశక్తి లోపం, ప్రయాణములలో ఆటంకాలు, ఖర్చులు. విద్యాసంబంధ ఆటంకాలు.

రాహు కేతువులు నవమ తృతీయ స్థానం సంచార సమయంలో విదేశీయానము కొరకు చేయు ప్రయత్నములు కొంతవరకు సత్ఫలితాలను ఇవ్వవచ్చు. చాలా తరచుగా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఇతరులతో కమ్యూనికేషన్ విషయాల్లో అపార్థాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. దూర ప్రదేశములలో విద్య ఉద్యోగ అవకాశములు, విదేశీ ప్రయత్నాలు, తలపెట్టిన కార్యక్రమాలు అన్నింటా ఆటంకములను కలిగించ వచ్చు. పనులు పూర్తికానున్న సమయంలో కొత్త ఇబ్బందులు అనవసర ఖర్చుల వలన ఆర్థికపరమైన చిక్కులు, ఇతరులతో సహాయ సహకారాలపై అసలుదృష్టి ఇష్టంఉండవ్, లౌకిక అంశాలపై శ్రద్ధ ఉండదు. దగ్గర వారితో అభిప్రాయాలూ కలవవు. ఎక్కువ దూరం గా ఉండటానికి ప్రాధాన్యత ప్రభావం వలన నూతన విద్యలు నేర్చు కొనుట.

కుజుడు సంవత్సరం ప్రారంభం నుంచి జూన్ 6 వరకు ద్వితీయ స్థానం కర్కాటకంలో సంచరించడం వలన ఆర్థిక విషయాలలో, పరుషమైన మాటల వల్ల కుటుంబ సభ్యులతో ఇబ్బందులు ఎదుర్కొంటారు. అపార్ధాలకు అవకాశం ఎక్కువ ఉన్నదీ తక్కువ మాట్లాడాలి ఎక్కువ వినాలి.

తృతీయ స్థానమైన సింహరాశిలో కుజుడు ప్రవేశించడం అది మిత్ర క్షేత్రం కావడం వల్ల జూన్ 6 నుంచి వరకు సోదరులతో మిత్రులతో సంబంధ అనుకూలం. ప్రశాంతత దగ్గర ప్రయాణాలు చేస్తారు కోపం పెరుగుతుంది వారసత్వ ఆస్తుల అమ్మకం ఆలోచనలు చేస్తారు. వాటాలు పంచుకుంటారు. ప్రయాణాల యందు నూతన పరిచయాలు. విక్రయాల వలన కొన్ని చికాకులు, క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, కోపం ఉంటాయి.

చతుర్ధ స్థానమైన కన్యా రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల అది శత్రు క్షేత్రం కావడం వల్ల జూలై 28 నుంచి విద్యార్థులకు విద్యాభివృద్ధి విషయాలల ఆటంకాలు, పెట్టుబడుల అంశాలలో తల్లితండ్రులతో దీర్ఘకాలిక చర్చలు, గృహ వాహన విషయాలలో చికాకులు.

పంచమ స్థానమైన తుల రాశిలో కుజుడు ప్రవేశించటం వల్ల అది శత్రు క్షేత్రం కావడం వల్ల సెప్టెంబర్ 13 నుంచి ఆలోచనలు ఆలోచనలు కొంత ఘర్షణాత్మకంగా ఉంటాయి. మానసిక ప్రశాంతత తగ్గుతుంది. ఇష్టమైన ప్రేమించిన వ్యక్తులతో అభిప్రాయ భేదాలకి అవకాశం, పిల్లలతో అభిప్రాయ బేధాలు రాకుండా ముందుకు వెళ్లాలి

షష్ఠస్థానమైన వృశ్చిక రాశిలో కుజుడు ప్రవేశించడం వలనఅక్టోబర్ 27 నుంచి అది సొంత

క్షేత్రం కావడం వలన శత్రువుల పైన విజయ అవకాశములు, రోగ రుణముల విషయంలో ఆశాజనకం. ఖర్చులు చేసి, చేసిన రుణములు చెల్లిస్తారు. పోటీలలో తీవ్రంగా కృషి చేస్తారు. న్యాయ పరమైన విషయాలలో గెలుపుకు కృషి చేస్తారు. ఆరోగ్య శ్రద్ధ, న్యాయపరమైన అంశాల కొరకు ఖర్చులు ఉంటాయి.


సప్తమ స్థానమైన ధనస్సు రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల డిసెంబర్ 5 నుండి అది స్వక్షేత్రం కావడం వల్ల భాగస్వామ్య వ్యవహారాలలో, జీవిత భాగస్వామితో అపార్థాలు రాకుండా జాగ్రత్త వహించాలి. తాత్కాలిక ఎడబాటు. ఉద్వేగాలు నియంత్రించుకోవాలి. వీలైనంతవరకు స్త్రీలతో అభిప్రాయ బేధాలు రాకుండా ముందుకు వెళ్లాలి. భాగస్వామి బంధుమిత్రులతో సమన్వయం పాటించాలి. నూతన పరిచయాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి.

అష్టమ స్థానమైన మకర రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల 15 జనవరి నుండి అది ఉచ్ఛ క్షేత్రం కావడం వల్ల వ్యక్తిగత శ్రద్ధ, ఆరోగ్యం బాగున్నప్పటికీ ఆకస్మిక లాభాలు ఉన్నప్పటికీ డ్రైవింగ్ మొదలైన విషయాలలో, అనవసరమైన ఖర్చుల విషయాలలో నియంత్రించే విధంగా జాగ్రత్త తీసుకోవాలి. మాటల వల్ల అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్త పడాలి.

నవమ స్థానమైన కుంభరాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల 23 ఫిబ్రవరి నుండి తండ్రి యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. అసంతృప్తిని అధిగమించే విధంగా పుణ్యబలాన్ని పెంచుకునే విధంగా ప్రయత్నాలు చేయాలి. సామాజిక సేవ చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యా విషయాలలో మిశ్రమ ఫలితాలు. సాహసోపేతమైన దూర ప్రయాణాలు కొరకు ప్రయత్నాలు చేస్తారు.

**పరిహారాలు:** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ సందర్శన, శివ అష్టోత్తరము శతనామావళి పారాయణ మేలు. ఆదిత్య హృదయ పారాయణ, సుబ్రహ్మణ్యస్వామి పాలాభిషేకము. నవగ్రహ జపం. తగిన విధంగా దానధర్మంబులు మేలు.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి .చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.



## కర్కాటకరాశి :

**నామ నక్షత్రములు:** హి,హూ,హే,హో,డా,డీ,డూ,డే,డో
**చాంద్ర గోచారం:**
పునర్వసు 4 పాదము, పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

| ఆదాయం 08 - వ్యయం 02 | రాజపూజ్యం 07 - అవమానం 03 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిశ్వావశు నామ సంవత్సరంలో షష్ఠ, భాగ్యధిపతి అయిన దేవగురుడు ఈ రాశి వారికి సంవత్సరం ప్రారంభం నుంచి మే 14 వరకు లాభ స్థానమందు వృషభ రాశిలో తదుపరివ్యయ స్థానమైన మిధున రాశిలో, అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 5 వరకు జన్మరాశి అయిన కర్కాటకంలో, తదుపరి సంవత్స రాంతము వరకూ వ్యయ రాశి అయిన మిధున రాశి లో సంచరించును. ఉగాది నుండీ సప్తమ అష్టమాధిపతి అయిన శని భగవానుడు సంవత్సరాంతము వరకు నవమ స్థానమైన మీనరాశిలో సంచారము చేయను.రాహుకేతువులు సంవత్సర ప్రారంభము నుంచీ నవమ, తృతీయ స్థానాలైన మీన, కన్య రాసుల్లో సంచారం, మే 18 నుంచి సంవత్సరాంతం వరకు అష్టమద్వితీయ స్థానాలైనా కుంభ సింహ రాశిలో సంచారము చేయును.

గురు గ్రహ సంచారం లాభ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉండడం వల్ల శత్రువులతో పోటీపడి అధికంగా శ్రమించి కొన్ని లాభాలను సంపాదించు కోగలుగుతారు కానీ శ్రమకు తగిన ప్రయోజనములు ఉండడం కష్టం. తృతీయాన్ని పంచము దృష్టితో చూడడం వల్ల శత్రు క్షేత్రం కావడం వల్ల తరచుగా దగ్గర ప్రయాణాలు చేస్తారు, ఇతరుల సహకారం లోపిస్తాయి.

పంచమ స్థానాన్ని చూడడం వల్ల సంతాన వర్గానికి సంబంధించి అనవసర వ్యయములు, కష్ట నష్టాలు సంభవిస్తాయి. నీచ అయినా సప్తమ స్థానాన్ని చూడడం వల్ల సమాజంలో భాగస్వామి వద్ద మీ స్వార్థపు ఆలోచనలు గౌరవాన్ని తగ్గిస్తాయి.

దేవ గురువు బృహస్పతి వ్యయ స్థానములో శత్రు క్షేత్రంలో ఉండడం వల్ల అనవసరం ఖర్చులు అవుతూ ఉండడం, ఖర్చు పెట్టి వైరుధ్యాలు పెంచుకోవడం మొదలైన

వాటికి అవకాశం ఉంది. ఈ విషయంలో ఆచితూచి వ్యవహరించ వలెను. చతుర్ధ స్థానాన్ని పంచమ దృష్టితో శత్రు క్షేత్రాన్ని చూడడం వల్ల వాహన గృహ సంబంధ విషయాల్లో అధికవ్యయం, సుఖరాహిత్యం. షష్ఠాన్ని చూడడం వల్ల శత్రువుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించడానికి మీరు చేసే ప్రయత్నాలు మీలో నైపుణ్యాలను పెంచుతాయి. అష్టమాని చూడడం వల్ల ఆరోగ్య విషయంలో అధిక వ్యయములకు ఇబ్బందులకు ,అవకాశం ఉంది. గురు సంబంధమైన దోష నివారణ చర్యలు చేపట్టాలి.

గురు గ్రహము ఉచ్ఛ క్షేత్రమైన లగ్నంలో ఉండడం వల్ల తాను చేసే ఆలోచనలు తనకు ఉపకారం చేసే అవకాశం ఉంది. సంఘంలో గుర్తింపు గౌరవం, పేరు ప్రఖ్యాతాలు పెరుగుతాయి. విశేషించి పంచమ స్థానాన్ని పంచమ దృష్టితో మిత్ర క్షేత్రాన్ని చూడడం వలన చాలా సందర్భాలలో మంచి ఆలోచనలు, అవి ఇతరులకు ఉపయోగకరంగా ఉండడం అనిపించే ఘటనలు కనిపిస్తుంటాయి. ఉపాసన బలం పెరుగుతుంది. దైవ బలం తోడ్పడుతుంది. నీచ క్షేత్రమైన సప్తమ స్థానాన్ని చూడడం వల్ల స్వార్థంతో కూడిన సామాజిక అనుబంధాలు. ఆ అనుబంధాల వల్ల మీ పలుకుబడి గౌరవం తగ్గే అవకాశాలు ఉన్నాయి. అందువలన అందువలన ఆ అనుబంధాలను పరిచయాలను మిత్రుల కోసం ఉపయోగిస్తే అవి కొనసాగుతాయి. సొంతమునకు వాడుకున్నట్లయితే నష్టాన్ని కలుగచేస్తాయి. నవమాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల అది స్వ క్షేత్రం కవడం వల్ల తండ్రి ఆరోగ్య విషయంలేదా పెద్దల ఆరోగ్య విషయంలో మెరుగుపడుతుంది. వారి ఆశీస్సులు అందుతాయి. పుణ్యఫలం పెరుగుతుంది.

శని భగవానుడు నవమ స్థాన సంచారం వలన తండ్రి గారి ఆరోగ్యంలో ఎక్కువ జాగ్రత్త శ్రద్ధ తీసుకోవాలి. అసంతృప్తి బాధిస్తుంటుంది పుణ్యబలం పెంచుకోవాలి. సేవక జనం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నది. రావలసిన సొమ్ము ఆలస్యముగా చేతికి అందడం వల్ల కొన్నిఇబ్బందులు ఎదుర్కొంటారు. అందువలన అవసరానికి తగినట్లుగా 2,3 మార్గాలలో ధనము ఏర్పాటు చేసుకోనెట్లు ప్రయత్నం చేస్తే మంచిది. సేవకుల సహకారం ఉండదు. స్వయంగాపనులు నిర్వర్తించడం మంచిది. అపార్ధములు వచ్చే అవకాశం ఉంది. అందువలన తక్కువ మాట్లాడడం, ఎక్కువ వినడానికి ప్రయత్నం చేయాలి. శత్రువులు అపకారం చెయ్యడానికి ప్రయత్నం చేసినా వారి ప్రయత్నాలలో కొంత ఆలస్యం వలన విజయం వీరికి లభిస్తుంది. అప్పులు తీర్చే విషయములో శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉన్నది లేకపోతే అపార్ధములకు అవకాశం ఉన్నది.

రాహు కేతువులు నవమ తృతీయ స్థానం సంచార సమయంలో విదేశీయానము కొరకు చేయు ప్రయత్నములు కొంతవరకు సత్ఫలితాలను ఇవ్వవచ్చు. చాలా తరచుగా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఇతరులతో కమ్యూనికేషన్ విషయాల్లో అపార్ధాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. దూర ప్రదేశములలో విద్య ఉద్యోగ అవకాశములు, విదేశీ ప్రయత్నాలు, తలపెట్టిన కార్యక్రమాలు అన్నింటా ఆటంకములను కలిగించవచ్చు. పనులు పూర్తికానున్న సమయంలో కొత్త ఇబ్బందులు అనవసర ఖర్చుల వలన ఆర్థికపరమైన చిక్కులు, ఇతరులతో సహాయసహకారాలపై అసలు ద్రుష్టి ఇష్టం ఉ ండవ్, లౌకిక అంశాలపై శ్రద్ధ ఉండదు. దగ్గర వారితో అభిప్రాయాలూ కలవవు. ఎక్కువ దూరం గా ఉండటానికి ప్రాధాన్యత ప్రభావం వలన నూతన విద్యలు నేర్చు కొనుట.

రాహు కేతువులు అష్టమ ద్వితీయ స్థానం సంచారా సమయంలో మాట్లాడే సమయంలో అపార్థం లకు ఎక్కువ అవకాశం ఉన్న దృష్ట్యా తక్కువగా మాట్లాడాలి. ఇతరులకు మేలు చేసే సమయంలో కూడా అపార్ధములకు అవకాశమున్న దృష్ట్యా ఎక్కువ జాగ్రత్తగా వ్యవహరించాలి. రాహువు అష్టమ స్థానప్రవేశము అధిక అనవసర వ్యయం, ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. పలువిధ సమస్యలు ఆర్థిక సమస్యలను, అనవసర ఖర్చులు లోనుకాకుండా దుర్గా జపములు చేయిచటం మంచిది. ఆర్థిక అంశాలలో, సంపాదనపై అభివృద్ధి ఆసక్తి తక్కువ. కుటుంబంలో కొత్త వ్యక్తుల జోక్యం, ఖర్చులు ఆరోగ్యపరమైన చిరాకులు. మాటల్లో వైరాగ్యం, తక్కువ మాట్లాడి ఎక్కువ అర్థం చేసుకోటం మంచిది. వీలైనంత మౌనంగా ఉంటారు.

సంవత్సరం ప్రారంభం నుంచి 6 జూన్ దాకా కుజుడు రాశిలో వుండుట వలన

అది నీచరాశి కావడం వలన శరీరానికి సంబంధించిన బాధలు సూచన,వ్యాధులు అనారోగ్యం ప్రమాదాలకు దూరంగా ఉండాలి వ్యాపారంలో నష్టాలు వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయి.

కుజుడు సింహరాశిలో ద్వితీయము లో వుండుట వలన జూన్ 6 తరువాత అది మిత్ర క్షేత్రం కావడం వల్ల కుటుంబంలో అపార్థములు. మాట పట్టింపు చిన్నవిషయాల్లో. ఆకస్మిక ధనలాభం స్నేహితులు సోదరుల వలన లాభము ఇన్సూరెన్స్ చిట్స్ అనుకూలము భూమి అమ్మడం వలన ధనం చేతికి రావడం అవకాశాలు.

కుజుడు కన్యారాశిలో తృతీయ స్థానం ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వల్ల జూలై 28 నుంచి సోదరులతో మిత్రులతో సంబంధాలు దెబ్బతినే అవకాశాలు ఇరుగు పొరుగు వారితోజాగ్రత్తగామాటాడాలి. దగ్గర ప్రయాణాలు చేస్తారు. కోపం పెరుగుతుంది వారసత్వ ఆస్తుల అమ్మకం,వాటాలు. ప్రయాణాలలో ఆపదలను సంభవిస్తాయి. విక్రయాల వలన కొన్ని చికాకులు, క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, అనవసర కోపం ఉంటాయ

కుజుడు తుల రాశిలో చతుర్ధ స్థానములో ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వలన సెప్టెంబర్ 13 నుంచి స్థానచలనము తల్లి గారి ఆరోగ్యం ఇబ్బందులు. సూచనలు విద్యా వాహనం గృహ వ్యవసాయం ఫలితాలు ఆశాజనకంగా ఉండవు శాంతి తగ్గుతాయి, భాగస్వామి ఆరోగ్యంఆకస్మిక ఇబ్బందులు.

కుజుడు వృశ్చిక రాశిలో పంచమ స్థానములో ఉండుట వలన అది స్వక్షేత్రం కావడం వల్ల అక్టోబర్ 27 నుంచి పిల్లల విషయంలో సంతానార్థులకి చిన్నపాటి ఆటంకాలు ఆకస్మిక వార్తలు మనసుకు కష్టం కలిగిస్తాయి కోపం పెరుగుతుంది నిర్ణయాలు వేగం, అనుకోని ఆపదలుతగని నిర్ణయాలవలన ఇబ్బందులు.

కుజుడు ధనస్సు రాశిలో షష్ఠ స్థానంలో ఉండుటవలన అది మిత్ర క్షేత్రం కావడంవల్ల డిసెంబర్ 5 నుంచి శత్రువులపై విజయం సేవకుల సహకారం శత్రు రోగ రుణ లకు సంబంధించిన అంశాలలో అనుకూలత పేరుప్రఖ్యాతులు పెరుగుతాయి తండ్రి వృత్తిపరమైన మార్పు తండ్రి గారి సహకారంతో రుణాలు తీరుస్తారు క్రీడలో రాణిస్తున్నారు అన్ని విషయాలలో నెగ్గుతారు వాక్చాతుర్యం పెరుగుతుంది గురువులు పెద్దల సహకరిస్తారు వ్యక్తిగతంగా న్యాయ వైద్య ఖర్చులు ఉంటాయి మంచి ఫలితం ఉంటుంది మిత్రులు తీరుస్తారు దీర్ఘకాలిక ప్రయోజనాలు.

కుజుడు సప్తమమున మకరరాశి యందు ఉండుటచే అది ఉచ్ఛ క్షేత్రం కావడంవల్ల సంతాన అభివృద్ధి విషయములో తీసుకొనే నిర్ణయాల్లో జీవిత భాగస్వామి మాట ప్రకారము నడవాలి. శత్రువు మీపై విజయం సాధించటం, వృత్తిలో శ్రమ, అదనపు బాధ్యత స్వీకరించడము, వ్యాపార భాగస్వాముల మధ్య అభిప్రాయా బేధములు. ఈ సమయమునందు ఆచి తూచి మాట్లాడటము ఎంతో అవసరము, వృత్తిరీత్యా చేయు ప్రయాణాల్లో కొత్తవారితో జాగ్రత్తు చాలా అవసరము.

కుజుడు అష్టమ స్థానమైన కుంభరాశి యందు ఉండుట చేత అది మిత్ర క్షేత్రం కాకపోవడం వల్ల భాగస్వామ్య విషయాలలో, ఆరోగ్య సంబంధ విషయాలలో ఖర్చుల విషయాలలో జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలి.

**పరిహారాలు:** ఇష్టదేవత ఆలయ సందర్శన మంచిది. వీలైతే శివ అష్టోత్తరము పారాయణ మేలు. ఆదిత్య హృదయ పారాయణ , రామాలయం సందర్శించుట. దుర్వ యుగ్మము చేత గణపతి పూజ మంచిది. నవగ్రహ జపం.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు



## సింహరాశి :

నామ నక్షత్రములు: మా,మీ,మూ,మే,మో,టా,టీ,టూ,టే
చాంద్ర గోచారం:
మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు, ఉ.ఫ 1 పాదము

| ఆదాయం 11 - వ్యయం 11 | రాజపూజ్యం 03 - అవమానం 06 |
| --- | --- |

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరములో పంచమ, అష్టమాధిపతి దేవ గురుడు ఈ రాశి వారికి ప్రారంభము నుంచి మే 14 వరకూ దశమ స్థానమైన వృషభ రాశిలో సంచారము తదుపరి లాభ స్థానమైన మిధున రాశిలో అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 5 వరకు వ్యయ స్థానమైన కర్కాటక రాశిలో, మరల సంవత్సరం వరకు లాభ స్థానమైన మిధున రాశిలో సంచారము చేయును. షష్ఠ, సప్తమాధిపతి శని భగవానుడు ఈ రాశి వారికి ప్రారంభం నుంచి సంవత్సరాంతము వరకు సప్తమ స్థానము లో మీనరాశి యందు సంచరించును. ఛాయాగ్రహములు రాహు కేతువులు సంవత్సరము ప్రారంభము నుండీ మే 18 వరకు అష్టమ, ద్వితీయ స్థానములలో, అటు పిమ్మట సంవత్సరం వరకు సప్తమ జన్మస్థానములలో సంచరించును.

గ్రహ గతులను పరిశీలించగా దశమ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉన్న గురువు వృత్తి విషయంలో కొన్ని రకాలైన అననుకూలతలు గౌరవం తగ్గడం వాటికి అవకాశాలు ఉంటాయి శత్రు క్షేత్రమైన ద్వితీయ స్థానాన్ని చూడడం వల్ల ద్వారా అననుకూలమైన సంభాషణలు అపార్ధాలు ఎక్కువగా ఉంటాయి అందుకని తక్కువగా మాట్లాడడం మంచిది. చతుర్ద స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్లవిద్యా రంగంలో వాహన విషయాలలో మిత్రుల ద్వారా సానుకూలమైన ఫలితాలు సాధించవచ్చు.

నీచయైన షష్ఠ స్థానాన్ని చూడడం ద్వారా శత్రువుల స్వార్థం ద్వారా మీరు నష్టపోవడం, మీ స్వార్ధాన్ని శత్రువులు బయట పెట్టడం ద్వారా, లేదా మీ స్వార్థం వల్ల మీరు అగౌరవం పొందటము మొదలైన వాటికి అవకాశం ఉంది.

గురు గ్రహ సంచారం లాభ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉండడం వల్ల శత్రువులతో పోటీపడి అధికంగా శ్రమించి కొన్ని లాభాలను సంపాదించుకోగలుగుతారు కానీ శ్రమకు తగిన ప్రయోజనములు ఉండడం కష్టం. తృతీయాన్ని పంచమ దృష్టితో చూడడం వల్ల శత్రు క్షేత్రం కావడం వల్ల తరచుగా దగ్గర ప్రయాణాలు చేస్తారు, ఇతరుల సహకారాల్లోపిస్తాయి.

దేవ గురువు బృహస్పతి వ్యయ స్థానములో ఉచ్చ క్షేత్రంలో ఉండడం వల్ల అనేక విధములుగా ఖర్చులు అవుతూ ఉండడం, అయినప్పటికీ అవి మంచి ఖర్చులు శుభకార్యాలు నిమిత్తం పుణ్యక్షేత్ర సందర్శన కొరకు చేస్తారు. చతుర్ద స్థానాన్ని పంచమ దృష్టితో మిత్ర క్షేత్రాన్ని చూడడం వల్ల వాహన గృహ సంబంధ విషయాల్లో ఖర్చులు అధికం. నూతన గృహ నిర్మాణం కొరకు యోచన.షష్ఠాన్ని చూడడం వల్ల అది గురువునకు నీచ స్థానమైన మకరం కావడం వల్ల శత్రువుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించడానికి మీరు చేసే ప్రయత్నాలు మీలో నైపుణ్యాలను పెంచుతాయి. అష్టమ స్థానమును చూడడం వల్ల ఆరోగ్య విషయంలో అధిక వ్యయములకు ఇబ్బందులకు, అవకాశం ఉంది. అయినప్పటికీ అది గురువునికి స్వక్షేత్రం కాబట్టి, ఆరోగ్య, అధిక వ్యయ సమస్యలు నెమ్మదిగా తగ్గుముఖం పడతాయి. గురు సంబంధమైన దోష నివారణ చర్యలు చేపట్టాలి.

శని అష్టమ స్థాన సంచారము వలన ఆరోగ్య విషయములో అనుకోని ఖర్చుల విషయంలో ఎక్కువ జాగ్రత్త తో ఉండాలి. ఏదైనా బాకీలు ముందుగానే తీర్చి వేయుట మంచిది. వృత్తి స్థానంలో పనులు ఆలస్యం అవ్వడం వలన పై అధికారులతో అపార్థములకు అవకాశం ఉన్నది. వృత్తిలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. దానికోసం శ్రీ రాజమాతంగి నమః జపం చేసే మేలు. సమయానికి మౌనం వహించడం వలన కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఆలోచించి మాట్లాడడం అవసరం. సంతాన వర్గం విషయంలో ఎక్కువ జాగరూకతతో వ్యవహరించాలి. మీరు సంతానము ఒకరినొకరు అపార్థము చేసుకోవడం చూసుకోవాలి. అధిక శ్రమ ఒత్తిడి అదనపు బాధ్యతలు వృత్తిలో

విశ్రాంతి తక్కువ. అతి కష్టం మీద ఆలోచనలు ఫలిస్తాయి.

రాహు కేతువులు అష్టమ ద్వితీయ స్థానం సంచార సమయంలో మాట్లాడే సమయంలో అపార్థం లకు ఎక్కువ అవకాశం ఉన్న దృష్ట్యా తక్కువగా మాట్లాడాలి. ఇతరులకు మేలు చేసే సమయంలో కూడా అపార్థములకు అవకాశమున్న దృష్ట్యా ఎక్కువ జాగ్రత్తగా వ్యవహరించాలి. రాహువు అష్టమ స్థానప్రవేశము అధిక అనవసర వ్యయం, ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. పలువిధ సమస్యలు ఆర్థికసమస్యలను, అనవసర ఖర్చులు లోనుకాకుండా దుర్గాజపములు చేయిచటం మంచిది. ఆర్థిక అంశాలలో, సంపాదనపై అభివృద్ధి ఆసక్తి తక్కువ. కుటుంబంలో కొత్త వ్యక్తుల జోక్యం, ఖర్చులు ఆరోగ్యపరమైన చిరాకులు. మాటల్లో వైరాగ్యం, తక్కువ మాట్లాడి ఎక్కువ అర్థం చేసుకోటం మంచిది. వీలైనంత మౌనంగా ఉంటారు.

రాహు కేతువులు సప్తమ జన్మ స్థానాల్లో సంచారం చేయునప్పుడు ఇతరుల పనుల విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ, తన సొంత విషయాలను లో కొంత వ్యతిరేకత పొందే అవకాశం ఉన్న దృష్ట్యా సమస్యలను ఎవరో పరిశీలిస్తారు ఎవరో తీరుస్తారు అనే భావనతో లేకుండా అందులో నుంచి బయటికి వచ్చి తన సమస్యలను తాను స్వయంగా తీర్చుకోవడం మంచిది. వ్యక్తిగత శ్రద్ధ ఆసక్తి తగ్గి యోగ ప్రాణాయామ మెడిటేషన్ వంటివాటిపై ఇష్టం, కొత్త వ్యక్తులతో కలవటం స్నేహసంబంధా లపై ఆసక్తి ఉండవ్, ప్రయాణాలు చేయడానికి కూడా ఇష్టం దైవభక్తి పెరుగుట, నూతన విద్య అభ్యసించుట.

సంవత్సరం ప్రారంభం నుంచి6 జూన్ దాకా కుజుడు వ్యయస్థానమైన కర్కాటక రాశిలో వుండుట వలన అది నీచరాశి కావడం వలనఇచ్చిన రుణములు వెనకకి వచ్చుట కష్టము అని గ్రహిస్తారు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు మిశ్రమముగా ఫలించి, స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, తోడ పుట్టిన వారు మిత్రులు సామాన్యంగా సహకరిస్తారు.

కుజుడు సింహరాశిలో జన్మస్థానంలో వుండుట వలన జూన్6 తరువాత అది మిత్ర క్షేత్రం కావడం వల్ల కుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. శరీరానికి సంబంధించిన బాధలు సూచన,వ్యాధులు అనారోగ్యం ప్రమాదాలకు దూరంగా ఉండాలి వ్యాపారంలో నష్టాలు వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయి

కుజుడు కన్యారాశిలో ద్వితీయ స్థానం ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వల్ల జూలై 28 నుంచి సోదరులతో మిత్రులతో సంబంధాలు దెబ్బతినే అవకాశాలు ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మాటాడాలి. కోపం పెరుగుతుంది. ఆకస్మిక ధన వ్యయము, భూమి అమ్మడం వలన ధనం చేతికి రావడం అవకాశాలు.

కుజుడు తుల రాశిలో తృతీయ స్థానములో ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వలన సెప్టెంబర్ 13 నుంచి వారసత్వ ఆస్తుల అమ్మకం,వాటాలు. ప్రయాణాలలో ఆపదలను సంభవిస్తాయి. విక్రయాల వలన కొన్ని చికాకులు, క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, అనవసర కోపం ఉంటాయి.

కుజుడు వృశ్చిక రాశిలో చతుర్థ స్థానములో ఉండుట వలన అది స్వక్షేత్రం కావడం వల్ల అక్టోబర్ 27 నుంచి స్థానచలనము తల్లి గారి ఆరోగ్యం ఇబ్బందులు. సూచనలు విద్యా వాహనం గృహ వ్యవసాయం ఫలితాలు ఆశాజనకంగా ఉండవు శాంతి తగ్గుతాయి, భాగస్వామి ఆరోగ్యం ఆకస్మిక ఇబ్బందులు.

కుజుడు షష్ఠస్థానమైన మకరరాశి యందు ఉండుటచే అది ఉచ్చ క్షేత్రం కావడంవల్ల శత్రువులపై విజయం సేవకుల సహకారం శత్రు రోగ రుణ లకు సంబంధించిన అంశాలలో అనుకూలత పేరుప్రఖ్యాతులు పెరుగుతాయి తండ్రి వృత్తిపరమైన మార్పు, సహకారంతో రుణాలు తీరుస్తారు క్రీడలో రాణిస్తున్నారు అన్ని విషయాలలో నెగ్గుతారు వాక్చాతుర్యం పెరుగుతుంది గురువులు పెద్దల సహకరిస్తారు వ్యక్తిగతంగా న్యాయ వైద్య ఖర్చులుమంచి ఫలితం ఉంటుంది మిత్రులు తీరుస్తారు దీర్ఘకాలిక ప్రయోజనాలు.

కుజుడు సప్తమ స్థానమైన కుంభరాశి యందు ఉండుట చేత అది మిత్ర క్షేత్రం కాకపోవడం వల్ల భాగస్వామ్య విషయాలలో సంతాన అభివృద్ధి విషయములో తీసుకొనే

నిర్ణయాల్లో జీవిత భాగస్వామి మాట ప్రకారము నడవాలి. శత్రువు మీపై విజయం సాధించటం, వృత్తిలోశ్రమ, అదనపు బాధ్యత స్వీకరించడము, వ్యాపార భాగస్వాముల మధ్య అభిప్రాయాబేధములు. ఈ సమయమునందు ఆచి తూచి మాట్లాడటము ఎంతో అవసరము,

పరిహారములు: శని తైలాభిషేకం, శివునికి రుద్రాభిషేకాలు మహామృత్యుంజయ జపాలు, గురు రాహు కేతువుల కి జపములు, గురుచరిత్రపారాయణ, పేదలకి వృద్ధులకి అన్నదనము. నరసింహస్వామి దేవాలయ సందర్శన మంచిది

గమనిక: గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు. అవకాశాలు.

కుజుడు దశమస్థానమున ఉండుట వలన తల్లి గారి తో సత్సంబంధాలు పెరుగుతాయి. గత పోటీ ధైర్యసాహసాలు పౌరుషం పెరుగుతాయి వృత్తిపరంగా పనిభారం పెరుగుతుంది మంచి అవకాశాలు వచ్చే ఆదాయం పెరుగుతుంది పనులు వేగవంతం అవుతాయి ప్రతిభకు గుర్తింపు అదనపు సంపాదన చేసే ప్రయత్నాలు ఫలమిస్తాయి

కుజుడు లాభంలో ఉండుట వల్ల దీర్ఘకాలిక రుణాలు వసూలు శత్రువులపై విజయం వ్యక్తిగత సామర్థ్యం పెంపు శత్రు రోగ రుణ బాధల నుంచి విముక్తి ఆలోచనలు అమలు పరుస్తారు అధికారంలో ఉన్న మిత్రులు సహకరిస్తారు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది

కుజుడు వ్యయము లో ఉండుట వలన రుణ సమస్యల నుండి విముక్తి దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలించి స్థిరాస్తులపై పెట్టుబడి తోడ పుట్టిన వారు మిత్రులు సహకరిస్తారు.

**పరిహారములు:** శని తైలాభిషేకం, గురు రాహు కేతువుల కి జపములు, గురుచరిత్ర పారాయణ, రుద్రాభిషేకములు, పేదలకి అన్నదనము

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి .చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.



## కన్యారాశి:

**నామ నక్షత్రములు:** టో,పా,పి,పూ,షం,ణా,పే,పో

**చాంద్ర గోచారం:** ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2 పాదములు

| ఆదాయం 14 - వ్యయం 02 | రాజపూజ్యం 06 - అవమానం 06 |
| --- | --- |

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో చతుర్ధ, సప్తమాధిపతి అయిన దేవగురుడు ఈ రాశివారికి ఉగాది నుంచి మే 14 దాకా నవమ స్థానమైన వృషభరాశిలో, అటు పిమ్మట దశమ స్థానమైన మిధున రాశిలో, అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 5 వరకు లాభ స్థానమైన కర్కాటక రాశిలో, మరల సంవత్సరం వరకు మిధున రాశిలో సంచరించును. పంచమ, షష్టాధిపతి అయిన శనిభగవానుడు ఈ రాశి వారికిప్రారంభం నుంచి సంవత్సరాంతము వరకు సప్తమ స్థానము లో మీనరాశిలో సంచరించును. ఇక రాహుకేతువులు ఉగాది నుండి మే 18 వరకుసప్తమ, జన్మ రాసుల్లో సంచారము, అటు పిమ్మట సంవత్సరాంతము వరకూ షష్ట వ్యయ స్థానాల్లో కుంభ సింహ రాశులలో సంచారము చేయను. గ్రహగతులను పరిశీలించగా

గురు నవమ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉండడం వల్ల తండ్రిగారి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. లగ్నాన్ని శత్రుదృష్టితో చూడడం వల్ల మీ ప్రవర్తన మీకే అవకారాన్నిచ్చేదిగా ఉంటుంది. దాన్ని సవరించుకోవాలి. తృతీయ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల సజ్జన సహకారం ఉంటుంది కానీ సూత్రబద్ధంగా మాత్రమే వారు చేయడం వల్ల వాళ్లు ఉపకారం చేయలేదు అనే అసంతృప్తి మీలో పెరుగుతుందినీచమైన పంచమ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల సంతాన వర్గంలో స్వార్థాతలు ప్రవేశించి, మీకు ఇబ్బంది కలగడం గాని మీ స్వార్థాన్ని వారు గుర్తించి వారు దూరంగా జరగడం గానీ అవకాశాలు ఉన్నాయి.

దశమ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉన్న గురువు వృత్తి విషయంలో కొన్ని రకాలైన అననుకూలతలు గౌరవం తగ్గడం వాటికి అవకాశాలు ఉంటాయిశత్రు క్షేత్రమైన ద్వితీయ స్థానాన్ని చూడడం వల్ల ద్వారా అననుకూలమైన సంభాషణలు అపార్థాలు

ఎక్కువగా ఉంటాయి అందుకని తక్కువగా మాట్లాడడం మంచిది.

చతుర్ద స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల విద్యా రంగంలో వాహన విషయాలలో మిత్రుల ద్వారా సానుకూలమైన ఫలితాలు సాధించవచ్చు.

షష్ట స్థానాన్ని చూడడం ద్వారా మిత్ర క్షేత్రం కాకపోవడం వల్ల శత్రువుల ద్వారా మీరు నష్టపోవడం శత్రువులపై విజయాన్ని సాధించడానికి తీవ్రంగా కృషి చేస్తారు. శత్రువులను జయిస్తారు. కృషి తో నైపుణ్యాలను పెంచుకుంటారు.

గురు గ్రహ సంచారం లాభ స్థానంలో ఉచ్చ క్షేత్రంలో ఉండడం వల్ల శత్రువులతో పోటీపడి అధికంగా శ్రమించి కొన్ని లాభాలను సంపాదించుకో గలుగుతారు కానీ శ్రమకు తగిన ప్రయోజనములు ఉండడం కష్టం. తృతీయాన్ని పంచము దృష్టితో చూడడం వల్ల మిత్ర క్షేత్రం కావడం వల్ల తరచుగా ఉపయోగకరమైన దగ్గర ప్రయాణాలు చేస్తారు, ఇతరుల సహకారాలు లభిస్తాయి కమ్యూనికేషన్ బాగుంటుంది..

పంచమ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల స్థానం కావడం వల్ల సంతాన వర్గానికి సంబంధించి అనవసర వ్యయములు, కష్ట నష్టాలు సంభవిస్తాయి. సంతానంతో విభేదాలు గానీ, మీ స్వార్థాన్ని గమనించి వారు దూరంగా జరగడం గానీ సంభవించొచ్చు. సప్తమ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం, అది స్వక్షేత్రం కావడం వల్ల సమాజంలో నూతన పరిచయాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యవహారాల్లో సమస్యల్ని సర్దుబాటు చేసుకుంటారు.

శని సప్తమ స్థాన సంచారం వలన వృత్తిపరంగా మరియు వ్యక్తిగతంగా భాగస్వామి వ్యవహారాలలో, వివాహ సంబంధ అంశాలలో కొంత మందంగా సాగటం కనబడుతుంది. సామాజిక సంబంధ విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలి అపార్థము లకు గురి అయ్యే అవకాశము ఉన్నాయి అపార్థాలు రాకుండా జాగ్రత్త పడాలి. ఇతరులచే మోసగించ బడే అవకాశం ఉంది కనుక జాగ్రత్తగా ఉండాలి. ఏమైనా పనులు వాయిదా పడే అవకాశాలు, అనవసర సంకల్పాలకు అసంతృప్తితో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు.

అందువలన ప్రతి శనివారం అరకేజీ నువ్వులతో శివునికి పూజ చేసి వాటిని ఆవుకి పెట్టడం మంచిది. ఆరోగ్య విషయంలో ఎక్కువ శ్రద్ధ జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాయామ ప్రాణాయామము లకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. వాహనాలు నడిపే విషయంలో ఎక్కువ జాగ్రత్తలు పాటించాలి ఇతర వాహనాలు నడుపుతున్నప్పుడు కూడ మీకు ఇబ్బందులు కలిగించే అవకాశాలున్న దృష్ట్యా జాగ్రత్త తీసుకోవాలి. గృహము, స్థలములు మొదలైనవి కొనేటప్పుడు ఆత్మీయుల సలహాను పాటించి ముందుకు వెళితే మంచిది, కొనుగోలులో మోసపోకుండా జాగ్రత్తపడాలి.

రాహు కేతువులు సప్తమ జన్మ స్థానాల్లో సంచారం చేయునప్పుడు ఇతరుల పనుల విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ, తన సొంత విషయాలను లో కొంత వ్యతిరేకత పొందే అవకాశం ఉన్న దృష్ట్యా సమస్యలను ఎవరో పరిశీలిస్తారు ఎవరో తీరుస్తారు అనే భావనతో లేకుండా అందులో నుంచి బయటికి వచ్చి తన సమస్యలను తాను స్వయంగా తీర్చుకోవడం మంచిది. వ్యక్తిగత శ్రద్ధ ఆసక్తి తగ్గి యోగ ప్రాణాయామ మెడిటేషన్ వంటివాటిపై ఇష్టం, కొత్త వ్యక్తులతో కలవటం స్నేహసంబంధా లపై ఆసక్తి ఉ ండవ్, ప్రయాణాలు చేయడానికి కూడా ఇష్టం దైవభక్తి పెరుగుట, నూతన విద్య అభ్యసించుట.

రాహు కేతువులు షష్ట వ్యయ స్థానములలో సంచారము చేయునప్పుడు శత్రువుల పై విజయం సాధించగలుగుతారు ఖర్చులు చేయునప్పుడు జాగ్రత్తగా ఉండాలి. పోటీలలో విజయం సాధించటం, పుణ్య క్షేత్ర సందర్శన, పుణ్య నదీస్నానాలు. వివిధ పోటీలలో నెగ్గుతారు, కృషిశీలత పెరుగుతుంది ఋణములు తీరుస్తారు, శత్రువులపై పట్టు సాధిస్తారు. రోగ నిరోధకశక్తి పెరిగినా, ఆరోగ్యము మిద ప్రభావము కొంత ఉ ండేందుకు అవకాశం కనుకఆహార పానీయాలను తీసుకునే విషయములో శ్రద్ధవహించ వలసి ఉంది. సంవత్సర ప్రారంభం నుండి జూన్ 6 వరకు కుజుని లాభంలో కర్కాటక రాశిలో నీచలో ఉండుట వల్ల దీర్ఘకాలిక రుణాలు వసూలు శత్రువులపై విజయం వ్యక్తిగత సామర్థ్యం పెంపు శత్రు రోగ రుణ బాధల నుంచి విముక్తి. ఆలోచనలు అమలు

పరుస్తారు అధికారంలో ఉన్న మిత్రులు సహకరిస్తారు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. స్వార్థంతో అభివృద్ధి కొరకు నిర్ణయాలు తీసుకుంటారు.

కుజుడు సింహరాశిలో వ్యయ స్థానంలో వుండుట వలన జూన్6 తరువాత అది మిత్ర క్షేత్రం కావడం వల్ల దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు మిశ్రమముగా ఫలించి, స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, తోడ పుట్టిన వారు మిత్రులు కొరకు ఖర్చులు చేస్తారు. ఇరుగుపొరుగు సామాన్యంగా సహకరిస్తారు. ఇంతకు పూర్వం ఇచ్చిన రుణములు వసూలు చేయుట కష్టం.

కుజుడు కన్యారాశిలో జన్మ స్థానం ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వల్ల జూలై 28 నుంచి శరీరానికి సంబంధించిన బాధలు సూచన, వ్యాధులు అనారోగ్యం ప్రమాదాలకు దూరంగా ఉండాలి వ్యాపారంలో నష్టాలు వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయ్.

కుజుడు తుల రాశిలో ద్వితీయ స్థానములో ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వలన సెప్టెంబర్ 13 నుంచికుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. వారసత్వ ఆస్తుల అమ్మకం,వాటాలు. కోపం పెరగడం. వృధా ఖర్చులు.

కుజుడు వృశ్చిక రాశిలో తృతీయ స్థానములో ఉండుట వలన అది స్వక్షేత్రం కావడం వల్ల అక్టోబర్ 27 నుంచి సోదరులతో మిత్రులతో సంబంధాలు దెబ్బతినే అవకాశాలు ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మాటాడాలి. ఆకస్మిక ధన వ్యయము, భూమి అమ్మడం వలన ధనం చేతికి రావడం అవకాశాలు. ప్రయాణాలలో ఆపదలను సంభవిస్తాయి. విక్రయాల వలన కొన్ని చికాకులు, క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, అనవసర కోపం ఉంటాయి.


కుజుడు ధనస్సు రాశిలో చతుర్ధ స్థానంలో ఉండుటవలన అది మిత్ర క్షేత్రం కావడంవల్ల డిసెంబర్ 5 నుంచి స్థానచలనము తల్లి గారి ఆరోగ్యం సామాన్య. విద్యా వాహనం గృహ వ్యవసాయం ఫలితాలు ఆశాజనకంగా ఉండవు శాంతి తగ్గుతాయి, భాగస్వామి ఆరోగ్యం ఆకస్మిక ఇబ్బందులు.

కుజుడు పంచమస్థానమైన మకరరాశి యందు ఉండుటచే అది ఉచ్ఛక్షేత్రంకావడంవల్ల పిల్లల విషయంలో సంతాన ఆరోగ్య విషయంలోనూ చిన్నపాటి చిరాకులు, ఆటంకాలు ఆకస్మిక వార్తలు మనసుకు కష్టం కలిగిస్తాయి అయినప్పటికీ వాటిని మీరు పట్టుదలతో అధిగమించగలరు. కోపం, నిర్ణయాలు వేగం, తగని నిర్ణయాల వలన ఇబ్బందులు.

కుజుడు షష్ఠ స్థానమైన కుంభరాశి యందు ఉండుట చేత శత్రువులపై విజయం సేవకుల సహకారం శత్రు రోగ రుణ లకు సంబంధించిన అంశాలలో అనుకూలత పేరుప్రఖ్యాతులు పెరుగుతాయి తండ్రి వృత్తిపరమైన మార్పు ,సహకారంతో రుణాలు తీరుస్తారు క్రీడలో రాణిస్తున్నారు అన్ని విషయాలలో నెగ్గుతారు వాక్చాతుర్యం పెరుగుతుంది గురువులు పెద్దల సహకరిస్తారు వ్యక్తిగతంగా న్యాయ వైద్య ఖర్చులుమంచి ఫలితం ఉంటుంది మిత్రులు తీరుస్తారు దీర్ఘకాలిక ప్రయోజనాలు.

పరిహారములు: దత్తాత్రేయ చరిత్ర పారాయణ, దత్తాత్రేయ శ్లోకాలు దేవాలయ సందర్శ,శనికి రాహు కేతువులకు జపములు. శ్రీ గణేశాయనమహా మంత్రం, గంట పఠించుట, మినుములు ఉలవలు దానములు. దుర్గాదేవి స్తోత్ర పారాయణ. దుర్వాయుగ్మములతో గణేశుడికి పూజ గణేశ స్తోత్రములు. మంచి ఫలితాలు.

గమనిక: గోచార రీత్యా రాశిఫలము అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశఫలములు శుభముగా ఉంటే రాశి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పముగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.



## తులారాశి :

నామ నక్షత్రములు: రా,రి,రూ,రె,రో,తా,తీ,తూ,తే
చాంద్ర గోచారం:
చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

| ఆదాయం 11 - వ్యయం 05 | రాజపూజ్యం 02 - అవమానం 02 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో తృతీయ షష్ఠాధిపతి అయిన దేవ గురుడు ఈ రాశివారికి ఉగాదినుంచి మే 14 దాక అష్టమ స్థానమైన వృషభ రాశిలో, అటు పిమ్మట నవమ స్థానమైన మిధున రాశిలో, తదుపరి అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 5 దాకా దశమ స్థానమైన కర్కాటక రాశిలో, తిరిగి సంవత్సరం వరకు నవమ స్థానం అయిన మిధున రాశిలో సంచరించును .చతుర్ధ పంచమాధిపతి అయిన శనిభగవానుడు ఈ రాశి వారికి ప్రారంభం నుండి సంవత్సరాంతము వరకు షష్ఠ స్థానము అయిన మీన రాశి లో సంచరించును. ఇక రాహుకేతువులు సంవత్సర ప్రారంభం నుండి 18 మే వరకు షష్ఠ వ్యయ స్థానాలైన మీన, కన్య రాసుల్లో, తదుపరి సంవత్సరాంతం వరకు పంచమ లాభ స్థానాలైన కుంభ సింహరాశి లలో సంచరించును.

గ్రహగతులను పరిశీలించగా శత్రు క్షేత్రమైన అష్టమ స్థానంలో ఉండడం వల్ల ఇతరుల సహకారం తీసుకోవడం వల్ల గాని, శత్రువులపై విజృంభించడం వల్ల గాని మీరు నష్టపోయే అవకాశం ఉన్న దృశ్య ఇతర సహకారాన్ని అపేక్షించ పోవడం, శత్రువులను మిత్రుల సహకారంతో జయించే ప్రయత్నం చేయడం మంచిది. వ్యయస్థానాన్ని శత్రుదృష్టితో దర్శించడం వల్ల అనుకోని ఖర్చులు ఇబ్బంది పెడతాయి. మిత్ర క్షేత్రమైన తృతీయాన్ని దర్శించడం వల్ల కొంతవరకు చర్చల ద్వారా నష్టాన్ని తగ్గించుకోగలుగుతారు. నీచ అయినా చతుర్ధ స్థానాన్ని నవమ దృష్టితో దర్శించడం వల్ల గృహ వాహనాలు మొదలగు విషయాల్లో కొనుగోలు చేయనప్పుడు మోసపోవడానికి అవకాశం ఎక్కువగా ఉన్నది. ఆ వాస్తవాన్ని గ్రహించి జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది.

గురు నవమ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉండడం వల్ల తండ్రిగారి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. లగ్నాన్ని శత్రుదృష్టితో చూడడం వల్ల మీ ప్రవర్తన మీకే అపకారాన్నిచ్చేదిగా ఉంటుంది. దాన్ని సవరించుకోవాలి. తృతీయ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల సజ్జన సహకారం ఉంటుంది కానీ సూత్రబద్ధంగా మాత్రమే వారు చేయడం వల్ల వాళ్లు ఉపకారం చేయలేదు అనే అసంతృప్తి మీలో పెరుగుతుందిపంచమ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల సంతాన వర్గంలో ఉన్నత విద్య కొరకు ప్రయత్నాలు అధికం చేస్తారు. ముఖ్యవిషయాల్లో అసంతృప్తి ఉంటుంది. తండ్రి పెద్దలు మొదలగువారు సహకారం ఆశించిన స్థాయిలో లభించ లేదని అసంతృప్తి. దాన్ని అధిగమించే విధంగా పుణ్యాబలాన్ని పెంచుకోవాలి.

దశమ స్థానంలో ఉచ్చ క్షేత్రంలో ఉన్న గురువు వృత్తి విషయంలో కొన్ని రకాలైన అనుకూలతలు గౌరవం పెరగడం వాటికి అవకాశాలు ఉంటాయి. మిత్ర క్షేత్రమైన ద్వితీయ స్థానాన్ని చూడడం వల్ల ద్వారా అనుకూలమైన సంభాషణలు అపార్థాలు తొలగిపోవడం ఉంటాయి. కళాత్మకంగా గౌరవంగా మాట్లాడి అందర్నీ ఆకట్టుకుంటారు. చతుర్ధ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల అది నీచ స్థానం కావడం వల్ల విద్య వాహన గృహ అంశాలలో స్వార్థంగా ఆలోచించటం వల్ల కుటుంబ సభ్యులతో గౌరవం తగ్గే అవకాశం ఉంది. షష్ఠ స్థానాన్ని చూడడం ద్వారా అది స్వ క్షేత్రం కావడం వల్ల శత్రువుల ద్వారా మీరు కృషి శీలత పెంచుకొని శత్రువులపై విజయాన్ని సాధించడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తారు. శత్రువులను జయిస్తారు. కృషి తో నైపుణ్యాలను పెంచుకుంటారు. శత్రు రోగ రుణాలను అధిగమిస్తారు

శని షష్ఠ స్థాన సంచార సమయములో శత్రువులు మీకు అపకారము చెయ్యడానికి ప్రయత్నం చేసినప్పటికీ వారి పనులలో ఆలస్యంగా జరగడం వల్ల మీకు విజయం సాధించే అవకాశం ఉంది అలా అని అన్ని వేళల ఆ పరిస్థితులు ఎదురవుతాయి అనుకోకండి. విజయానంతరం కూడా తగిన జాగ్రత్తలతో మీరు వ్యవహరించవలసి ఉంటుంది. ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని వ్యాయామ ప్రాణాయామాలు పాటించి రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలి. అశ్రద్ధ చేయరాదు. ఆకస్మిక అనుకోని ఖర్చుల విషయంలో ఇబ్బందులు అవకాశమున్నా దృష్ట్యా 2,3 ఆర్థిక వనరులను సిద్ధముగా పెట్టు కొనుట మంచిది. మిత్రుల వద్ద అత్య అవసరమునకు ఆర్థికముగా

సహాయము తీసుకొనుటకు మాట తీసు కోవడం వరకు మంచిది. అంతేగాని అవసరము లేకుండా తీసుకున్నచో అనవసర ఖర్చు తో వ్యర్థము అయ్యే అవకాశం ఉంది.. దగ్గర ప్రయాణాలలో కొన్ని విఘ్నాలు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉన్నది. వీలైనంత వరకు ప్రయాణాలు చేయకుండా ఉండటం కూడా మేలు. పోటీలలో విజయం, రోగ రుణముల నుంచి విముక్తి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు. సేవకుల సహకారం.

రాహు కేతువులు షష్ట వ్యయ స్థానములలో సంచారము చేయునప్పుడు శత్రువుల పై విజయం సాధించగలుగుతారు ఖర్చులు చేయునప్పుడు జాగ్రత్తగా ఉండాలి. పోటీలలో విజయం సాధించటం, పుణ్య క్షేత్ర సందర్శన, పుణ్య నదీస్నానాలు. వివిధ పోటీలలో నెగ్గుతారు, కృషిశీలత పెరుగుతుంది ఋణములు తీరుస్తారు, శత్రువులపై పట్టు సాధిస్తారు. రోగ నిరోధకశక్తి పెరిగినా, ఆరోగ్యము మిద ప్రభావముకొంత ఉండేందుకు అవకాశం కనుక ఆహార పానీయాలను తీసుకునే విషయములో శ్రద్ధవహించ వలసి ఉంది.

రాహు కేతువులు పంచమ లాభ స్థాన సంచార సమయములో సంతాన వర్గ విషయాల్లో శ్రద్ధ ఎక్కువ తీసుకోవాలి. దుర్వ్యసనాలకు లోను కాకుండా జాగ్రత్తపడాలి. ఆర్థిక విషయాలలో ప్రయోజనాలు సిద్ధిస్తాయి కానీ వాటిని ప్రధానముగా భావించటం వల్ల నష్టపోయే ప్రమాదముంది.

సంవత్సరం ప్రారంభంలో కుజుడు కర్కాటక రాశిలో దశమస్థానమున నీచలో ఉండుట వలన జూన్ 6 వరకు తల్లి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరము. అభిప్రాయ బేధాలు లేకుండా ముందుకు వెళ్లాలి. వ్యాపార వ్యవహారాల్లో ,భాగస్వామ్య విషయాల్లో ఆశించిన స్థాయి లేకపోవడం నిరాశను కల్పిస్తుంది. వృత్తిపరంగా పని భారం పెరుగుతుంది. స్వార్థానికి లోబడి మీరు తీసుకునే నిర్ణయాల వల్ల వ్యాపార ప్రదేశాల్లో అపార్థాలు, సున్నిత మనస్కులు, ముఖ్యమైన వ్యక్తులు మీ వ్యాపార సంస్థల నుంచి తప్పుకుంటారు. ఆచితుచి వ్యవహరించాలి

కుజుడు సింహరాశిలో లాభ స్థానంలో వుండుట వలన జూన్6 తరువాత అది మిత్ర క్షేత్రం కావడం వల్ల ధైర్యం పరాక్రమం నిర్ణయ సామర్థ్యం. భూ సంబంధ అంశాలలో, రియల్ ఎస్టేట్ రంగాలు లాభాలు. మీకంటే చిన్నవారి సహకరిస్తారు. వ్యాపార వ్యవహారాలు కొంతవరకు ముందుకు వెళతాయి. వ్యాపార జీవిత బాగా స్వామితో అభిప్రాయవబేధాలు ఆటంకాలు తొలగి ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారు.

కుజుడు కన్యారాశిలో వ్యయ స్థానం ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వల్ల జూలై 28 నుంచి శరీరానికి సంబంధించిన బాధలు సూచన, కుటుంబంలో వ్యక్తులకి దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు మిశ్రమముగా ఫలించి ,స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, భాగస్వామి కొరకు ఖర్చులు చేస్తారు. పూర్వం ఇచ్చిన రుణములు వసూలు చేయుట కష్టం. వ్యాపార విస్తరణ కొరకు ఆలోచనలు అధికం చేస్తారు

కుజుడు తుల రాశిలో జన్మ స్థానములో ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వలన సెప్టెంబర్ 13 నుంచి కుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. వారసత్వ ఆస్తుల అమ్మకం,వాటాలు. కోపం పెరగడం. వృధా ఖర్చు,వ్యాధులు ప్రమాదాలకు దూరంగా ఉండాలి వ్యాపారంలో నష్టాలు వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయ్.

కుజుడు వృశ్చిక రాశిలో ద్వితీయ స్థానములో ఉండుట వలన అది స్వక్షేత్రం కావడం వల్ల అక్టోబర్ 27 నుంచి కుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. వారసత్వ ఆస్తుల అమ్మకం,వాటాలు. కోపం పెరగడం. వృధా ఖర్చు,ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మాటాడాలి. ఆకస్మిక ధన వ్యయము, భూమి అమ్మడం వలన ధనం చేతికి రావడం అవకాశాలు


కుజుడు ధనస్సు రాశిలో తృతీయ స్థానంలో ఉండుటవలన అది మిత్ర క్షేత్రం కావడంవల్ల డిసెంబర్ 5 నుంచి సోదరులతో మిత్రులతో సంబంధాలు బలపడే అవకాశాలు. ప్రయాణాలలో ఆపదలను సంభవిస్తాయి. విక్రయాల వలన కొన్ని చికాకులు, అయినప్పటికీ లాభాలు. క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, అనవసర కోపం ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఆదిపత్యం చెలాయిస్తారు.

కుజుడు చతుర్ధ స్థానమైన మకరరాశి యందు ఉండుటచే అది ఉచ్ఛక్షేత్రం కావడంవల్ల స్థాన చలనము తల్లి గారి ఆరోగ్యం బాగుంటుంది. విద్యా వాహనం గృహ వ్యవసాయం ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయి. కొంతవరకు శాంతి తగ్గుతుంది. భాగస్వామి ఆరోగ్యంఆకస్మిక ఇబ్బందులు. డ్రైవింగ్ మొదలైన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి.

కుజుడు పంచమ స్థానమైన కుంభరాశి యందు ఉండుట చేత పిల్లల విషయంలో సంతాన ఆరోగ్య విషయంలోనూ చిన్నపాటి చిరాకులు , ఆటంకాలు ఆకస్మిక వార్తలు మనసుకు కష్టం కలిగిస్తాయి అయినప్పటికీ వాటిని మీరు పట్టుదలతో అధిగమించగలరు. కోపం, నిర్ణయాలు వేగం,తగని నిర్ణయాలవలన ఇబ్బందులు.

**పరిహారములు:** రాహువుకి మినుములు దానము, దుర్గాదేవికి చండీ హెూమము మంచిది. శ్రీ దత్త శరణం మమ పారాయణ ,శనికి రాహు కేతువులకు జపములు. కుజ గ్రహమునకు కందులు దానము. సుబ్రహ్మణ్యస్వామి కి పాలాభిషేకము. శ్రీ గణేశాయన మహామంత్రం రోజు గంట, దుర్గాదేవి స్తోత్ర పారాయణ. గణేశా నమస్తుభ్యం ఆరోగ్యం దేహిమే సదా శ్లోకం ప్రతినిత్యం మంచి ఫలితాలు.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలము అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశఫలములు శుభముగా ఉంటే రాశి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పముగానే ఉంటాయి .చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.



## వృశ్చికరాశి:

**నామ నక్షత్రములు:** తో,నా,నీ,నూ,నె,నో,యా,యీ,యు

**చాంద్ర గోచారం:**
విశాఖ 4వ పాదము,అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

| ఆదాయం 02- వ్యయం 14 | రాజపూజ్యం 05 - అవమానం 02 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ద్వితీయ పంచమాధిపతి అయిన దేవగురుడు ఈ రాశి వారికి ఉగాదినుంచి మే 14 వరకూ వృషభ రాశిలో సప్తమ స్థాన సంచారము, తదుపరి మిధున రాశిలో అష్టమ స్థాన సంచారము, అక్టోబర్ 18 నుండి డిసెంబర్ 5 మధ్య కర్కాటక రాశిలో నవమస్థాన సంచారము, తిరిగి మిధున రాశిలో సంవత్సరాంతం వరకు అష్టమ స్థాన సంచారము చేయును. తృతీయ చతుర్ధధిపతి శని భగవానుడు ఈ రాశివారికి ప్రారంభము నుండి సంవత్సరాంతము వరకు పంచమ శనిగా మీన రాశిలో సంచారము. రాహు కేతువులు సంవత్సరం ప్రారంభం నుంచి 18 మే వరకు పంచమ లాభ స్థానాల్లో, తదుపరి చతుర్ధ ,దశమ స్థానాల్లో సంచారం.

గ్రహగతులను పరిశీలించగా గురు గ్రహము సప్తమ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉండటం వల్ల సామాజిక సంబంధ విషయాల్లో ఎక్కువ శ్రమకు గురవుతారు, కష్టనష్టాలను ఎదుర్కొంటారు. శత్రు క్షేత్రమైన లాభ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల లాభము కోసం మీరు చేసే ప్రయత్నాలు మీకు నష్టాన్ని కలిగించే అవకాశం తో పాటు గౌరవాన్ని తగ్గిస్తాయి. లగ్నాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల మీ ప్రవర్తన న్యాయబద్ధమైనప్పటికీ కూడా ఇతరులు తమ స్వార్ధంతో మీకు సహకరించకుండా ఉండే అవకాశాలు ఎక్కువ. నీచ అయిన తృతీయ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల మీ స్వార్ధంతో ఇతరుల సహకారాన్ని అపేక్షించి వ్యక్తులని దూరం చేసుకుని అవకాశం ఉంటుంది అవకాశం ఉంటుంది.

గురుశత్రు క్షేత్రమైన అష్టమ స్థానంలో ఉండడం వల్ల ఇతరుల సహకారం తీసుకోవడం వల్ల గాని, శత్రువులపై విజృంభించడం వల్ల గాని మీరు నష్టపోయే అవకాశం ఉన్న దృష్ట్యా ఇతర సహకారాన్ని అపేక్షించ పోవడం, శత్రువులను మిత్రుల

సహకారంతో జయించే ప్రయత్నం చేయడం మంచిది. వ్యయస్థానాన్ని శత్రుదృష్టితో దర్శించడం వల్ల అనుకోని ఖర్చులు ఇబ్బంది పెడతాయి. మిత్ర క్షేత్రమైన ద్వితీయాన్ని దర్శించడం వల్ల కొంతవరకు చర్చల ద్వారా నష్టాన్ని తగ్గించు కోగలుగుతారు. చతుర్ధ స్థానాన్ని నవమ దృష్టితో దర్శించడం వల్ల గృహ వాహనాలు మొదలగు విషయాల్లో కొనుగోలు చేయనప్పుడు మోసపోవడానికి అవకాశం ఎక్కువగా ఉన్నది. ఆ వాస్తవాన్ని గ్రహించి జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది.

గురు నవమ స్థానంలో కర్కాటక రాశిలో ఉచ్చ క్షేత్రంలో ఉండడం వల్ల తండ్రిగారి ఆరోగ్య విషయంలో అనుకూలతలు. ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే విద్యార్థులకు జయం. లగ్నాన్ని మిత్ర దృష్టితో చూడడం వల్ల మీ ప్రవర్తన గౌరవప్రదంగా ఉంటుంది. శ్రమ కి తగ్గిన గుర్తింపు. తృతీయ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల అది నీచరాశి కావడం వల్ల సజ్జన సహకారం తగ్గుతుంది. మీ స్వార్థాన్ని గుర్తించి సహకరించే వారు దూరంగా జరుగుతారు. అందువలన సూత్రబద్ధంగా మాత్రమే వారు చేయడం వల్ల వాళ్లు ఉపకారం చేయలేదు అనే అసంతృప్తి మీలో పెరుగుతుంది. పంచమ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం అది స్వక్షేత్రం కావడం వల్ల వల్ల సంతాన వర్గంలో ఉన్నత విద్య కొరకు ప్రయత్నాలు అధికం చేస్తారు. ముఖ్యవిషయాల్లో సంతృప్తి ఉంటుంది. తండ్రి పెద్దలు మొదలగువారు సలహా సహకారం ఆశీస్సులు అందుతాయి.

శని పంచమ స్థాన సంచారం వలన సంతానం అభివృద్ధి విషయంలో ఆలోచనల విషయాలలో ఎక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉంది. సామాజిక సంబంధాల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. మిత్ర వర్గాలు దూరమయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా తక్కువగా మాట్లాడడం ఎక్కువగా పని చేయడం అవసరం. ఆర్థిక వనరులు సమకూరే అవకాశం ఉన్నది. వచ్చిన ధనం సద్వినియోగ పడేటట్టుగా జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవాలి. కుటుంబ వ్యక్తుల తో గాని ఇతరులతో గానే మాట్లాడితే విరోధాలు రాకుండా శ్రద్ధగా ఆలోచించి మాట్లాడాలి. స్పెక్యులేషన్ వ్యాపారంలో నష్టాలు, సంతాన అభివృద్ధివిషయాలలో అసంతృప్తి, కార్యక్రమాలు వాయిదా పడుట, విద్యార్థులు జ్ఞాపక శక్తి లోపముచదువులో వెనుక బడుట, అనారోగ్య సమస్యలు భావన, రావలసిన ధనం సమయానికి రాకపోవడం వలన ఇబ్బందులు. శ్రమకు తగిన గుర్తింపు లేకపోవుట.

రాహు కేతువులు పంచమ లాభ స్థాన సంచార సమయములో సంతాన వర్గ విషయాల్లో శ్రద్ధ ఎక్కువ తీసుకోవాలి. దుర్వ్యసనాలకు లోను కాకుండా జాగ్రత్తపడాలి. ఆర్థిక విషయాలలో ప్రయోజనాలు సిద్ధిస్తాయి కానీ వాటిని ప్రధానముగా భావించటం వల్ల నష్టపోయే ప్రమాదముంది.

రాహు కేతువులు చతుర్ధ దశమ స్థాన సంచార సమయములో వృత్తి వ్యవహారములలో అపార్థము లకు అవకాశం ఉంది. చేసే ప్రయత్నములు కొంత వ్యర్థం అయ్యే అవకాశాలు, పనులలో ఆలస్యములు, మీ అధికారుల నుంచి మాట రాకుండా జాగ్రత్తలు తీసుకొనుటమంచిది. తల్లిగారి ఆరోగ్యం లో ఇబ్బందులు. ఆకస్మిక సమస్యలను ఇబ్బందులను కలిగించును. తల్లి భూమి వాహనము సంబంధించిన సమస్యలు ఎదురౌతాయి అధికారులతో పేచీలు. ఉన్న వృత్తినుండి తప్పుకునే ఆలోచనల, ఉపాధి అవకాశాలు తగ్గడం లేక కోల్పోవుట, ఆహారము వసతి విషయములలో అసౌకర్యాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు ఆర్థిక పరమైన సమస్యలు.

దు సంచరించుట వలన దూర ప్రయాణాల లో జాగ్రత్త అవసరం తండ్రిగారి ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం. అధికార రాజకీయ నాయకుల ప్రోత్సాహం పెద్ద వారితో కలిసి నూతన వ్యవహారములు ఎగ్రిమెంట్ కి అవకాశము పార్టీలు మారే అవకాశా లు. స్వార్థంతో మీరు ప్రవర్తించటం వల్ల మీ పట్ల మీకే సంతృప్తి ఉంటుంది.

కుజుడు సింహరాశిలో దశమ స్థానంలో వుండుట వలన జూన్6 తరువాత అది మిత్ర క్షేత్రం కావడం వల్ల ధైర్యం పరాక్రమం నిర్ణయ సామర్థ్యం. భూ సంబంధ అంశాలలో, రియల్ ఎస్టేట్ రంగాలు లాభాలు. మీకంటే చిన్నవారి సహకరిస్తారు.

వ్యాపార వ్యవహారాలు కొంతవరకు ముందుకు వెళతాయి. వ్యాపార బాగాస్వామితో అభిప్రాయవబేధాలు ఆటంకాలు తొలగి ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారు.

కుజుడు కన్యారాశిలో లాభ స్థానం ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వల్ల జూలై 28 నుంచి ఆరోగ్యం అనుకూల, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది కుటుంబంలో వ్యక్తులకి దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలించి, స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, జాయింట్ వ్యవహారాలలో పెట్టుబడులకు యోచిస్తారు పూర్వం ఇచ్చిన రుణములు వసూలవ్వాయి. వ్యాపార విస్తరణ కొరకు ఆలోచనలు అధికం.

కుజుడు తుల రాశిలో వ్యయ స్థానములో ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వలన సెప్టెంబర్ 13 నుంచి కుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. వారసత్వ ఆస్తుల అమ్మకం,వాటాలు. వృధా ఖర్చు, వ్యాధులు ప్రమాదాలకు దూరంగా ఉండాలి వ్యాపారంలో నష్టాలు వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయ్.

కుజుడు వృశ్చిక రాశిలో జన్మ స్థానములో ఉండుట వలన అది స్వక్షేత్రం కావడం వల్ల అక్టోబర్ 27 నుంచికుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. వారసత్వ ఆస్తుల అమ్మకం,వాటాలు. కోపం పెరగడం. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. వ్యక్తిగత ఆరోగ్యం శ్రద్ధ తీసుకోవాలి.


కుజుడు ధనస్సు రాశిలో ద్వితీయ స్థానంలో ఉండుటవలన అది మిత్ర క్షేత్రం కావడంవల్ల డిసెంబర్ 5 నుంచిసోదరులతో మిత్రులతో సంబంధాలు జాగ్రత్తగా ఉండాలి అపార్థాలుగా అవకాశం ఎక్కువగా ఉంది. వృధా ఖర్చు,ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మాటాడాలి. ఆకస్మిక ధన వ్యయము, భూమి అమ్మడం వలన ధనం చేతికి రావడం అవకాశాలు

కుజుడు తృతీయ స్థానమైన మకరరాశి యందు ఉండుటచే అది ఉచ్ఛక్షేత్రం కావడంవల్ల స్నేహ సంబంధాలు బలపడే అవకాశాలు తరచూ ప్రయాణాలు చేస్తారు. విక్రయాల వలన కొన్ని చికాకులు, అయినప్పటికీ లాభాలు. క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, చురుకు ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఆదిపత్యం చెలాయిస్తారు.

కుజుడు చతుర్ధ స్థానమైన కుంభరాశి యందు ఉండుట చేత స్థాన చలనము తల్లి గారి ఆరోగ్యం బాగుంటుంది. విద్యా వాహనం గృహ వ్యవసాయం ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయి. కొంతవరకు శాంతి తగ్గుతుంది. భాగస్వామి ఆరోగ్యం ఆకస్మిక ఇబ్బందులు. డ్రైవింగ్ మొదలైన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి.

**పరిహారములు:** గురువునికి అష్టోత్తర శతనామావళి, గురువారం నియమాలు, శ్రీ దత్త చరిత్ర పారాయణ శనికి మాస శివరాత్రి తైలాభిషేకాలు జపములు,వృద్దులకి సేవ, ఆసుపత్రులలోమందులుపండ్లుపంచిపెట్టుట, అనాధలకి అన్న దానములు. మంచి ఫలితాన్ని ఇస్తాయి

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి .చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు



# ధనూరాశి :

నామ నక్షత్రములు: యే,యో,భా,భీ,భూ,ధ,ఫ,డా,భే
చాంద్ర గోచారం:
మూల 1,2,3,4 పాదములు, పూర్వాషాఢ 1,2,3,4 పాదములు, ఉత్తరాషాఢ 1 పాదములు

| ఆదాయం 05 - వ్యయం 05 | రాజపూజ్యం 01 - అవమానం 05 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో లగ్న చతుర్ధధిపతి అయిన దేవగురుడు ఈ రాశి వారికిఉగాది నుంచి మే 14 వరకు షష్ఠ స్థానం వృషభ రాశిలో లో, అటు పిమ్మట సప్తమ స్థానం మిధున రాశిలో, అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 5 వరకు అష్టమ స్థానం కర్కాటక రాశిలో, అటు పిమ్మటి సంవత్సరాంతం వరకు సప్తమ స్థానము మిధున రాశిలో సంచారము. ఇక ద్వితీయ తృతీయధిపతి అయిన శనిభగవానుడు ఉగాది నుండీ సంవత్సరాంతం వరకు చతుర్ధ స్థానములో సంచరించును. రాహు కేతువులు సంవత్సరం ఉగాది నుండీ మే 18 వరకు చతుర్ధ రాజ్య స్థానములలోనూ, తదుపరి సంవత్సరాంతము దాకా తృతీయ నవమ స్థానములలోనూ సంచారముచేయును.

గ్రహగతులను పరిశీలించగా షష్టంలో శత్రు క్షేత్రంలో గురు గ్రహ ప్రవేశం వల్ల శత్రువులు అపకారం చేయడానికి అవకాశాలు ఎక్కువ వారు అపకారం చేసిన మీ కృషి శీలతతో దాన్ని అధిగమించే అవకాశాలు ఉన్నాయి. శత్రు క్షేత్రమైన దశమాన్ని పంచమ దృష్టితో చూడడం వల్ల వృత్తి స్థానంలో ఘర్షణలు, కొంతవరకు గౌరవభంగం జరిగే అవకాశాలు ఉన్నాయి. అందువలన ఘర్షణలకు దూరంగా ఉండటం మంచిది వ్యయ స్థానమును సప్తమ దృష్టితో దర్శించడం వలన దానధర్మాలు దోష నివారణ చర్యలు కొరకు చేయు ఖర్చులు సత్ఫలితాలను అందించగలవు. నీచ క్షేత్రమైన ద్వితీయాన్ని దర్శించడం ద్వారా మీరు మాట్లాడే మాటల్లో మీ స్వార్థం బయటపడటం ద్వారా గౌరవాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ విషయంలో జాగ్రత్త పడవలెను.

గురు గ్రహము సప్తమ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉండటం వల్ల సామాజిక సంబంధ విషయాల్లో ఎక్కువ శ్రమకు గురవుతారు, కష్టనష్టాలను ఎదుర్కొంటారు. శత్రు క్షేత్రమైన లాభ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల లాభము కోసం మీరు చేసే ప్రయత్నాలు మీకు నష్టాన్ని కలిగించే అవకాశం తో పాటు గౌరవాన్ని తగ్గిస్తాయి. లగ్నాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల మీ ప్రవర్తన న్యాయబద్ధమైనప్పటికీ కూడా ఇతరులు తమ స్వార్థంతో మీకు సహకరించకుండా ఉండే అవకాశాలు ఎక్కువ. మిత్ర క్షేత్రం కానీ తృతీయ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల ఇతరుల సహకారాన్ని ఆపేక్షించినప్పటికీ , వారు సూత్ర బద్ధంగానే సహకారం అందించటం వల్ల కొంత అసంతృప్తికి లోనవుతారు. దానివలనవ్యక్తులని దూరం చేసుకుని అవకాశం ఉంటుంది.

గురు ఉచ్చ క్షేత్రమైన అష్టమ స్థానంలో కర్కాటక రాశిలో ఉండడం వల్ల ఇతరుల సహకారం తీసుకోవడం వల్ల గాని, శత్రువులపై విజయాన్ని సాధించడం వల్ల గాని మీరు లాభపడే అవకాశం ఉన్న దృష్ట్యా ఇతర సహకారాన్ని తీసుకోవడం, శత్రువులను మిత్రుల సహకారంతో జయించే ప్రయత్నం చేయడం మంచిది. వ్యయ స్థానాన్ని మిత్ర దృష్టితో దర్శించడం వల్ల అనుకోని ఖర్చులు ఇబ్బంది పెడతాయి. అయినప్పటికీ ఉపయోగకరంగా ఉంటాయి. నీచ క్షేత్రమైన ద్వితీయాన్ని దర్శించడం వల్ల చర్చల ద్వారా స్వార్థపూరితమైన ఆలోచనలను పసిగట్టి వ్యక్తులు దూరమయ్యే అవకాశం ఉంటుంది. ఆ విషయంలో ప్రవర్తనను సరిచూసుకొని ఆ నష్టాన్ని తగ్గించుకోగలరు. చతుర్ధ స్థానాన్ని నవమ దృష్టితో దర్శించడం వల్ల అది స్వక్షేత్రం కావడం వల్ల గృహ వాహనాలు మొదలగు విషయాల్లో కొనుగోలు చేయనప్పుడు మోసపోవడానికి అవకాశం ఎక్కువగా ఉన్న. మోసస్థాయి కొంత తక్కువగా ఉ ంటుంది. ఆ వాస్తవాన్ని గ్రహించి జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది.

శని చతుర్ధ స్థానసంచార సమయంలో అర్ధాష్టమ శని ప్రభావము వలన వాహనాల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. నూతన గృహములు కొనే విషయంలో మోసపోయే అవకాశమున్న రీత్య పరిశీలన చేసి తొందర పడకుండా ఉ ండటం మంచిది. శత్రువర్గం చేసే పనులు ఆలస్యం కావడం వల్ల నీకు విజయాలు

లభిస్తాయి. న్యాయ సంబంధమైన విషయాలలో కొంచెం అనుకూలత అవకాశాలు. వృత్తి విషయము లో ఎక్కువ ఇబ్బంది పడే అవకాశం ఉన్న కారణముగా జాగ్రత్తగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. పనులు ఆలస్యము కాకుండా, పై అధికారులతో మాట పడకుండా సంరక్షించుకోవాలి. బద్దకించి చకుండా వ్యాయామ ప్రాణాయామాలు చేయడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుకొని ఆరోగ్యాన్ని శ్రద్ధగా చూసుకోవాలి.విద్యార్థులు విద్యలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలి తల్లి గారి ఆరోగ్యం గృహంలో శాంతి, ఆర్థిక అభివృద్ధి అంశాలలో కొంత నిరాశ.

రాహు కేతువులు చతుర్థ దశమ స్థాన సంచార సమయములో వృత్తి వ్యవహారములలో అపార్థము లకు అవకాశం ఉంది. చేసే ప్రయత్నములు కొంత వ్యర్థం అయ్యే అవకాశాలు, పనులలో ఆలస్యములు, మీ అధికారుల నుంచి మాట రాకుండా జాగ్రత్తలు తీసుకొనుటమంచిది..తల్లిగారి ఆరోగ్యం లో ఇబ్బందులు. ఆకస్మిక సమస్యలను ఇబ్బందులను కలిగించును. తల్లి భూమి వాహనము సంబంధించిన సమస్యలు ఎదురౌతాయి అధికారులతో పేచీలు. ఉన్న వృత్తినుండి తప్పుకునే ఆలోచనల,ఉపాధి అవకాశాలు తగ్గడం లేక కోల్పోవుట, ఆహారము వసతి విషయములలో అసౌకర్యాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు ఆర్థిక పరమైన సమస్యలు.

రాహు కేతువులు తృతీయ నవమ స్థానములో సంచారము చేయు సమయంలో ప్రయాణములు అధికం, అవి సత్ఫలితాలను ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కమ్యూనికేషన్ విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించాలి. మిత్రులు లేదా సన్నిహిత వ్యక్తులు తో చేరి వారి సహకారం అధికంగా ఆశించి తర్వాత అసంతృప్తికి లోనవుతారు. ఆశించినంత అందివ్వని వ్యక్తులు దూరం అవుతారు. తెలివి ఉపయోగించి కార్యములు చక్కబెట్టుటకు ప్రయత్నము చేస్తారు. దగ్గర ప్రయాణాల్లో మోసాలకు అవకాశాలు. నూతన స్నేహాల విషయంలో తగుజాగర్తలు మంచిది, వ్యక్తిగత సామర్థ్యం పెరగడం, కేతువు వలన దూరప్రయాణాలకి ఆటంకములు అనాసక్తి, దూర వృత్తులపై అసంతృప్తి. పెద్దలు గురువుల సందర్శన, ఆశీస్సులు. ఆధ్యాత్మిక అంశాలలో ఆసక్తి ఉన్నా ఆటంకాలు. పుణ్యబలం పెంచుకొనే కృషి చేయాలి, దైవభక్తి పెరుగుతుంది, పెద్దలను గౌరవించి వారికి కావలసిన సదుపాయములను చేస్తారు. పెద్దలు స్వామీజీలు ఆశీస్సులు.విద్యార్థుల విదేశీ అవకాశాలు కి అధికంగా శ్రమించాలి.

సంవత్సర ప్రారంభంలో కుజుడు అష్టమ స్థానమున కర్కాటక రాశిలో నీచలో ఉండటం వలన ఆకస్మికఆదాయం, కుటుంబం నుండి బయటికి వెళ్లడం, చట్టం వలన అపార్థాలు గురి అవ్వడం, మానసిక సంబంధిత అనారోగ్యాలు వలన ఇబ్బందులు, అపనిందలు ఆహారపు అలవాట్లు మార్పు చెందడం, బంధువులతో పౌరుషంగా మాట్లాడడం.

కుజుడు సింహరాశిలో నవమ స్థానంలో వుండుట వలన జూన్6 తరువాత అది మిత్ర క్షేత్రం కావడం వల్ల ధైర్యం పరాక్రమం నిర్ణయ సామర్థ్యం. భూ సంబంధ అంశాలలో, రియల్ ఎస్టేట్ రంగాలు లాభాలు. మీకంటే చిన్నవారి సహకరిస్తారు. వ్యాపార వ్యవహారాలు కొంతవరకు ముందుకు వెళతాయి. తండ్రితో సత్సంబంధాలు మెరుగవుతాయి.

కుజుడు కన్యారాశిలో దశమ స్థానం ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వల్ల జూలై 28 నుంచి ఆరోగ్యం కొంతవరకు అనుకూల, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది కుటుంబంలో వ్యక్తులకి దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు సామాన్యంగా ఫలించి ,స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, వ్యాపార విస్తరణ కొరకు ఆలోచనలు అధికం. ధైర్య సాహసాలు పెరుగుతాయి నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి

కుజుడు తుల రాశిలో లాభ స్థానములో ఉండుటవలన శత్రు క్షేత్రం కావడం వలన సెప్టెంబర్ 13 నుంచికుటుంబంలో వాతావరణం అనుకూలంగా ఉంటుంది, మిత్రుల సహకారంతోపాటు సామర్థ్యం పెరుగుతుంది భూ సంబంధ విషయాలు అనుకూలంగా ఉంటాయి వ్యాపార వ్యవహారాలు అనుకూలిస్తాయి. గృహ నిర్మాణం కొరకు ప్రయత్నాలు చేస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తులని సంప్రదిస్తారు.

కుజుడు వృశ్చిక రాశిలో వ్యయ స్థానములో ఉండుట వలన అది స్వక్షేత్రం కావడం వల్ల అక్టోబర్ 27 నుంచి కుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో.

వారసత్వ ఆస్తుల అమ్మకం,వాటాలు. కోపం పెరగడం. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. వ్యక్తిగత ఆరోగ్యం శ్రద్ధ అవసరం. వృధా ఖర్చు, వ్యాధులు ప్రమాదాలకు దూరంగా ఉండాలి వ్యాపారంలో నష్టాలు వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయ్.


కుజుడు ధనస్సు రాశిలో జన్మ స్థానంలో ఉండుటవలన అది మిత్ర క్షేత్రం కావడంవల్ల డిసెంబర్ 5 నుంచి సొంత నిర్ణయాలు తీసుకుంటారు ఆవేశం పెరుగుతుంది ఘర్షణత్మకమైన వాతావరణం, పౌరుషంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు. సంతానంతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. వ్యాపార భాగస్వామ్య వ్యవహారాలలో ఆచితూచి వ్యవహరించాలి.

కుజుడు ద్వితీయ స్థానమైన మకరరాశి యందు ఉండుటచే అది ఉచ్చక్షేత్రంకావడంవల్ల సోదరులతో మిత్రులతో సంబంధాలు జాగ్రత్తగా ఉండాలి అపార్థాలుగా అవకాశం ఎక్కువగా ఉంది.వృధా ఖర్చు,ఇరుగు పొరుగు వారితోజాగ్రత్తగామాటాడాలి.ఆకస్మిక ధన వ్యయము, భూమి అమ్మడం వలన ధనం చేతికి రావడం అవకాశాలు.

కుజుడు తృతీయ స్థానమైన కుంభరాశి యందు ఉండుట చే స్నేహ సంబంధాలు బలపడే అవకాశాలు,తరచూ ప్రయాణాలు చేస్తారు. విక్రయాల వలన కొన్ని చికాకులు, అయినప్పటికీ లాభాలు. క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, చురుకు ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఆదిపత్యం చెలాయిస్తారు.

**పరిహారము:** అర్ధాష్ట శని వలన శనివార నియమాలు, తైలాభిషేకం, శివాలయ సందర్శన. గురు, రాహు కేతువుకి జపము, గురు చరిత్ర పారాయణ, ఆవుకు అరటిపండు పెట్టడం, సంకట హర చతుర్థి వ్రతము, వృద్ధులకు సేవ.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాశి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు



# మకరరాశి :

నామ నక్షత్రములు: భో,జా,జి,ఖి,ఖు,ఖే,ఖో,గా,గి

**చాంద్ర గోచారం:**
ఉత్తరాషాఢ 2,3,4 పాదములు,శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ఠ 1,2 పాదము

| ఆదాయం 08 - వ్యయం 14 | రాజపూజ్యం 04 - అవమానం 05 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం లో తృతీయ వ్యయధిపతి దేవ గురువు ఈ రాశి వారికి ఉగాది నుంచి మే 14 వరకూ పంచమ స్థానములో, అటు నుండి షష్ఠ స్థానములో, అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 5 వరకు సప్తమ స్థానములో, సంవత్సరాంతము వరకూ షష్ఠస్థానము మిధున రాశిలో సంచరించును. లగ్న,ద్వితీయధిపతి అయిన శనిభగవానుడు ఈ రాశి వారికి ఉగాది నుంచి సంవత్సరాంతము వరకు తృతీయ స్థానము మీన రాశి లో సంచరించును. రాహుకేతువులు సంవత్సరం ప్రారంభము నుండీ మే 18 వరకు తృతీయ నవమ స్థానాల్లో, అటు పిమ్మట సంవత్సరాంతం వరకు ద్వితీయ అష్టమ స్థానాల్లో సంచారం చేయను, గ్రహగతులను పరిశీలించగా,పంచమములో శత్రు క్షేత్రంలో గురుగ్రహ ప్రవేశం వల్ల సంతాన వర్గం యొక్క ఆలోచనలు మీ ఆలోచనలతో ఏకీభవించ నందు వలన ఘర్షణలు అవకాశం ఉందశత్రు క్షేత్రమైన నవమ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల తండ్రి కి సంబంధించిన ఆరోగ్య విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. లాభ స్థానాన్ని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల న్యాయబద్ధంగా వచ్చిన లాభాలు స్వీకరించడం వల్ల ఆనందంగా ఉండగలుగుతారు లగ్నాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల, అది నీచ స్థానం కావడం వల్ల స్వార్థాదులకు లోబడి అధర్మ మార్గంలో ధనాన్ని కోరడం ద్వారా ఇంత క్రితం నిలువ చేసుకున్న ధనాన్ని కూడా కోల్పోయే ప్రమాదము ఉంటుంది.

షష్టంలో శత్రు క్షేత్రంలో గురు గ్రహ ప్రవేశం వల్ల శత్రువులు అపకారం చేయడానికి అవకాశాలు ఎక్కువ వారు అపకారం చేసిన మీ కృషి శీలతతో దాన్ని అధిగమించే అవకాశాలు ఉన్నాయి. శత్రు క్షేత్రమైన దశమాన్ని పంచమ దృష్టితో చూడడం వల్ల వృత్తి స్థానంలో ఘర్షణలు, కొంతవరకు గౌరవభంగం జరిగే

అవకాశాలు ఉన్నాయి. అందువలన ఘర్షణలకు దూరంగా ఉండటం మంచిది వ్యయ స్థానమును సప్తమ దృష్టితో దర్శించడం వలన దానధర్మాలు దోష నివారణ చర్యలు కొరకు చేయు ఖర్చులు సత్ఫలితాలను అందించగలవు. ద్వితీయాన్ని దర్శించడం ద్వారా మీరు మాట్లాడే మాటల్లో జాగ్రత్త అవసరం వాగ్దానాలు, ఆర్థిక అంశాలు మొదలైనవి ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయంలో జాగ్రత్త పడవలెను.

గురు గ్రహము సప్తమ స్థానంలో ఉచ్చ క్షేత్రంలో ఉండటం వల్ల సామాజిక సంబంధ విషయాల్లో ఎక్కువ శ్రమకు గురవుతారు. మిత్ర క్షేత్రమైన లాభ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల లాభము కోసం మీరు చేసే ప్రయత్నాలు మీకు కొంతవరకు లాభాన్ని కలిగించే అవకాశం తో పాటు గౌరవం కూడా కలుగుతుంది .లగ్నాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల నీచ స్థానం కావడం వల్ల మీ ప్రవర్తన స్వార్థంగా అనిపించడం వల్ల ఇతరులు మీకు సహకరించకుండా ఉండే అవకాశాలు ఎక్కువ. కాబట్టి ఆ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ మెలగాలి. స్వ క్షేత్రం తృతీయ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల ఇతరుల సహకారాన్ని పొందగలుగుతారు ప్రశాంతత, కమ్యూనికేషన్ బాగుంటాయి.

శని తృతీయ స్థానం సంచారం వలన ఏలినాటి శని నుంచి విముక్తి లభించి పనులు ప్రారంభిస్తారు, సేవకజన సహకారముతో విజయాలు సాధిస్తారు. వారి శ్రమ తో మీరు సాధించిన విజయములు కనుక వారి శ్రమని గుర్తించి తగిన సహకారం వారికి అందించుట ద్వారా మీకు ఆ సహకారములు వారితో కొనసాగుతాయి. ప్రయాణములు చేస్తారు అవి సత్ఫలితాలను ఇస్తాయి. ఇంతవరకూ చాలా కాలంగా వాయిదా పడిన పనులు సులభంగా ముందుకు సాగుతాయి. సంతాన వర్గం విషయంలో కొంత శ్రద్ధ చూపించాలి. సంతానం దురలవాట్లకు లోనుకాకుండా పర్యవేక్షణలో ఉంచడం మంచిది. హాస్టల్స్ మొదలైన దూరంగా పెట్టి చదివించడం మంచిది కాదు. తండ్రి గాని తండ్రి వర్గంలో బంధువులకు గాని అనారోగ్యమునకు అవకాశమున్న రీత్యా తగిన శ్రద్ధ తీసుకోవాలి. అసంతృప్తిని అధిగమించడానికి పుణ్యఫలం పెంచుకోవాలి. విదేశీ ప్రయత్నములు ఇబ్బందులు కలిగిస్తాయి. మధ్యవర్తులను ఈ విషయంలో నమ్మకూడదు, మోసపోయే అవకాశం ఉంది. కొనుగోలు విషయంలో కొత్త వ్యక్తులు మోసము చేసే అవకాశం ఉంది. జాగ్రత్త వహించాలి.

రాహు కేతువులు తృతీయ నవమ స్థానములో సంచారము చేయు సమయంలో ప్రయాణములు అధికం, అవి సత్ఫలితాలను ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కమ్యూనికేషన్ విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించాలి. మిత్రులు లేదా సన్నిహిత వ్యక్తులుతో చేరి వారి సహకారం అధికంగా ఆశించి తర్వాత అసంతృప్తికి లోనవుతారు. ఆశించినంత అందివ్వని వ్యక్తులు దూరం అవుతారు. తెలివి ఉపయోగించి కార్యములు చక్కబెట్టుటకు ప్రయత్నము చేస్తారు. దగ్గర ప్రయాణాల్లో మోసాలకు అవకాశాలు. నూతన స్నేహాల విషయంలో తగుజాగర్తలు మంచిది, వ్యక్తిగత సామర్థ్యం పెరగడం, కేతువు వలన దూర ప్రయాణాలకి ఆటంకములు అనాసక్తి, దూర వృత్తులపై అసంతృప్తి. పెద్దలు గురువుల సందర్శన, ఆశీస్సులు. ఆధ్యాత్మిక అంశాలలో ఆసక్తి ఉన్నా ఆటంకాలు. పుణ్యబలం పెంచుకొనే కృషి చేయాలి,దైవభక్తి పెరుగుతుంది, పెద్దలను గౌరవించి వారికి కావలసిన సదుపాయములను చేస్తారు. పెద్దలు స్వామీజీలు ఆశీస్సులు. విద్యార్థుల విదేశీ అవకాశాలు కి అధికంగా శ్రమించాలి.

రాహు కేతువులు ద్వితీయ అష్టమ స్థానములో సంచరించునప్పుడు వీలైనంత వరకు ఖర్చులను నియంత్రించుకోవాలి. ఇతరులు మరియు కుటుంబ సభ్యులతో మాట్లాడేటప్పుడు అపార్థాలకు అవకాశం ఉన్నందున తక్కువ మాట్లాడాలి ఎక్కువ వినడానికి ప్రాధాన్యత ఇవ్వాలిఆచార వ్యవహారములను అలవాట్లలో మార్పు శుభ కార్యాలు వాయిదా, కంటి పంటి సమస్యలు వేధిస్తాయి. ఆకస్మిక ప్రయాణములు, ఇదివరకు ఉన్న అనారోగ్యాలు పెరిగే అవకాశం, కనుక ఆరోగ్యము అశ్రద్ధ చేయరాదు. కుజుడు సప్తమమున కర్కాటక రాశిలో, నీచ స్థానంలో ఉండుటచే సంతాన అభివృద్ధి

విషయములో తీసుకొనే నిర్ణయాల్లో జీవిత భాగస్వామి మాట ప్రకారము నడవాలి. శత్రువు మీపై విజయం సాధించటం, వృత్తిలో శ్రమ, అదనపు బాధ్యత స్వీకరించడము, వ్యాపార భాగస్వాముల మధ్య అభిప్రాయా బేధములు. ఈ సమయము నందు ఆచి తూచి మాట్లాడటము ఎంతో అవసరము.

కుజుడు అష్టమ స్థానమున సింహ రాశిలో ఉండుటవలన అది మిత్ర క్షేత్రం కావడం వల్ల ఆకస్మిక ఆదాయం, కుటుంబ వ్యక్తులతో ఘర్షణ, అపార్థాలు అవ్వడం. రక్త సంబంధిత అనారోగ్యాలు వలన ఇబ్బందులు, అపనిందలు ఆహారపు అలవాట్లు మార్పు, బంధువులతో పౌరుషంగా మాట్లాడడం.

కుజుడు నవమ స్థానం నందు కన్య రాశిలో సంచరించుట శత్రు క్షేత్రం వలన ఇష్టం లేని దూర ప్రయాణాలకు అవకాశము తండ్రిగారి సహకారం తగ్గుతుంది అధికార రాజకీయ నాయకుల ప్రోత్సాహం పెద్ద వారితో కలిసి నూతన వ్యవహారములు ఎగ్రిమెంట్ కి అవకాశము పార్టీలు మారే అవకాశాలు.

కుజుడు దశమ స్థానమున ఉండుట వలన శత్రు క్షేత్రం కావడం వల్ల తల్లి గారి తో సత్సంబంధాలు సామాన్యం. పోటీ ధైర్యసాహసాలు పౌరుషం పెరుగుతాయి వృత్తిపరంగా పనిభారం పెరుగుతుంది మంచి పనులు వేగవంతం అవుతాయి ప్రతిభకు గుర్తింపు, అదనపు సంపాదన చేసే ప్రయత్నాలు ఫలమిస్తాయి.

కుజుని లాభంలో సొంత క్షేత్రంలో ఉండుట వల్ల దీర్ఘకాలిక రుణాలు వసూలు శత్రువులపై విజయం వ్యక్తిగత సామర్థ్యం పెంపు శత్రు రోగ రుణ బాధల నుంచి విముక్తి. ఆలోచనలు అమలు పరుస్తారు అధికారంలో ఉన్న మిత్రులు సహకరిస్తారు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. కుజుడు వ్యయము లో ఉండుట వలన రుణ సమస్యల, దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు కొంతమేర ఫలించి స్థిరాస్తుల పై పెట్టుబడి ఆలోచనలు, తోడ పుట్టిన వారు మిత్రులు మొదలైన వారితో ఘర్షణాత్మకంగా ఉంటుంది.

కుజుడు రాశిలో వుండుట వలన అది ఉచ్ఛ క్షేత్రం కావడం వ్యాపార వ్యవహారాల్లో ఉత్సాహం పౌరుషం పెరుగుతాయి చురుగ్గా అన్ని పనులలోను భాగస్వామ్యం తీసుకుంటారు ఆరోగ్యం బాగుంటుంది అన్ని విషయాల్లో శ్రద్ధ, కోపం పెరుగుతుంది. వాహనములు నడుపు వారు జాగ్రత్తగా ఉండాలి. స్థిరాస్తులకు పనులు అధికంగా ఉంటాయి.

కుజుడు ద్వితీయము లో కుంభరాశిలో వుండుట వలన ఆకస్మిక వాగ్వాదాలకు దూరంగా ఉండాలి. భూమి పై ఆదాయం, కుటుంబంలో గొడవలు ,కంటికి ఇబ్బందులు మాట పట్టింపు గొడవలు. వీలైనంతవరకు మౌనంగా ఉండడం మంచిది.

**పరిహారములు:** గురు రాహు కేతువుల కి జపములు, గురుచరిత్ర పారాయణ, రుద్రాభిషేకములు, పేదలకి అన్నదానము. సుబ్రమణ్యేశ్వర స్వామికి పాలాభిషేకం. సుబ్రహ్మణ్య దత్త మందిరాల సందర్శన మేలు చేస్తాయి.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.



## కుంభరాశి :

నామ నక్షత్రములు: గూ,గే,గో,సా,సి,సు,సే,సో,దా
చాంద్ర గోచారం:
ధనిష్ఠ 3,4 పాదములు, శతభిష 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

| ఆదాయం 08 - వ్యయం 14 | రాజపూజ్యం 07 - అవమానం 05 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామసంవత్సరంలో ద్వితీయ లాభాధిపతి అయిన దేవ గురువు ఈ రాశివారికి ఉగాది నుంచి మే 14 వరకూ చతుర్ధ స్థానము లోనూ, తదుపరి పంచమస్థానమైన మిధున రాశిలో, అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 5 వరకు షష్ట స్థానమైన కర్కాటక రాశిలో, తదుపరి సంవత్సరాంతము వరకు పంచమ స్థానమైన మిధున రాశిలో సంచరించును. లగ్న వ్యయధిపతి అయిన శని భగవానుడు ఈరాశి వారికి సంవత్సరం ప్రారంభం నుంచి సంవత్సరాంతము వరకు ద్వితీయ స్థానములో సంచరించును. రాహుకేతువులు సంవత్సరము ప్రారంభం నుంచి మే 18 వరకు వరకూ ద్వితీయ అష్టమ స్థానాముల్లో, తదుపరి సంవత్సరాంతం వరకు లగ్న సప్తమ స్థానములలో సంచారము. గ్రహగతులను పరిశీలించగా శత్రు క్షేత్రమైన చతుర్దంలో గురు గ్రహ ప్రవేశము ఉండటం వల్ల వాహన గృహ విద్య విషయములలో ఘర్షణలకు, నష్టములకు అవకాశం ఉంది. శత్రు క్షేత్రమైన అష్టమ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల అనవసర ఖర్చులు, ఆరోగ్య సమస్యలు అయ్యే అవకాశం ఉంది దశమ స్థానాన్ని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల వృత్తి విషయంలో అధిక శ్రమలు ఎదురైన గౌరవాన్ని పొందుతారు. వ్యయ స్థానాన్ని నవమ దృష్టితో దర్శించడం, అది నీచ స్థానం కావడం వల్ల స్వార్ధాలకు లోబడి కార్యములు చేసినట్లయితే ఇతరుల చేత మోసగించబడి నష్టపోయే అవకాశములు ఉన్నాయి.

పంచమములో శత్రు క్షేత్రంలో గురుగ్రహ ప్రవేశం వల్ల సంతాన వర్గం యొక్క ఆలోచనలు మీఆలోచనలతో ఏకీభవించ నందు వలన ఘర్షణలు అవకాశం ఉంది. శత్రు క్షేత్రమైన నవమ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల తండ్రి కి సంబంధించిన ఆరోగ్య విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. లాభ స్థానాన్ని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల న్యాయబద్ధంగా వచ్చిన లాభాలు స్వీకరించడం వల్ల ఆనందంగా ఉండగలుగుతారు లగ్నాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల, తండ్రి పెద్దలు మొదలైన వారితో ఆశీస్సులు లభ్యమైనప్పటికీ, సహకారం, ఆర్థిక విషయాలు కొంత అసంతృప్తికి లోనవుతారు.

షష్టంలో ఉచ్చ క్షేత్రంలో గురు గ్రహ ప్రవేశం వల్ల శత్రువులు అపకారం చేయడానికి అవకాశాలు ఎక్కువ వారు అపకారం చేసిన మీ కృషి శీలతతో దాన్ని అధిగమించే అవకాశాలు ఉన్నాయి. మిత్ర క్షేత్రమైన దశమాన్ని పంచమ దృష్టితో చూడడం వల్ల వృత్తి స్థానంలో ఘర్షణలు ఉన్నప్పటికీ కూడా మీ శ్రమ బాధ్యత మొదలైన వాటితో, కొంతవరకు గౌరవ, అభివృద్ధిలో అందుకుంటారు. నీచయైన వ్యయ స్థానమును సప్తమ దృష్టితో దర్శించడం వలన స్వార్థంతో మీరు చేసే కార్యక్రమాలు, పెట్టుబడులు, ఖర్చులు కొంతవరకు గౌరవాన్ని తగ్గించే అవకాశం ఉంది. ద్వితీయాన్ని దర్శించడం ద్వారా అది స్వక్షేత్రం కావడం వల్ల చేస్తున్న వాగ్దానాలు, రావలసిన ఆర్థిక అంశాలు మొదలైనవి కొంచెం ఆలస్యం అయినా వాగ్దానాలు నిలబెట్టుకుంటారు.

శనిద్వితీయ స్థాన సంచార సమయములో కుటుంబ విషయముల లో అపార్థము లకు ఆర్థిక విషయములలో నష్టాలకు అవకాశం ఉంది. ఇతరులను త్వరపడి నమ్మకుండా ఉండడం మంచిది. తక్కువ మాట్లాడడం మంచిది, ఎదుటి వ్యక్తి మాట్లాడే మాటలకు వినే ప్రాధాన్యం ఎక్కువ ఇవ్వాలి. వాహనాలు గృహములు మొదలైనవి కొనుగోలు విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. మోసాలకు అవకాశముంది . స్వయముగా వాహనము నడపకుండా ఉండుట మేలు. పిల్లలకు విద్య లో ఆటంకములు ఎదురయ్యే అవకాశం ఉంది కనుక శని దోష నివారణకు సుందరకాండ పారాయణం హనుమాన్

చాలీసా పారాయణం  మంచిది. హయగ్రీవ జపం మంచి ఫలితాన్నిస్తుంది. ఆరోగ్య విషయాల్లో అనవసర అధిక ఖర్చుల విషయంలో, ఇతరుల వలన  మోసగించ బడే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కావలసిన ధనము రావడంలో ఆలస్యం ఉంటాయి. ఆ విషయంలో ఇతరుల వాగ్దానాలు నమ్మి మీరు మీ పనులను ప్రణాళికలు వేసుకోవడం ద్వారా నష్టపోయే అవకాశాలు. ఆలస్యం అవుతుందని ముందే గమనించి తగిన విధముగా ప్రణాళికలు వేసు కొనుట మేలు.

రాహు కేతువులు ద్వితీయ అష్టమ స్థానములో సంచరించునప్పుడు వీలైనంత వరకు ఖర్చులను నియంత్రించుకోవాలి. ఇతరులు మరియు కుటుంబ సభ్యులతో మాట్లాడేటప్పుడు అపార్థాలకు అవకాశం ఉన్నందున తక్కువ మాట్లాడాలి ఎక్కువ వినడానికి ప్రాధాన్యత ఇవ్వాలిఆచార వ్యవహారములను  అలవాట్లలో మార్పు శుభ కార్యాలు వాయిదా, కంటి పంటి సమస్యలు వేధిస్తాయి. ఆకస్మిక ప్రయాణములు, ఇదివరకు ఉన్న అనారోగ్యాలు పెరిగేఅవకాశం,కనుకఆరోగ్యము అశ్రద్ధ చేయరాదు.

రాహు కేతువులు జన్మ సప్తమ స్థాన సంచార ప్రభావం వలన తన విషయాలను ఎక్కువ ఆశ కు గురి కావడం వల్ల సమాజంలో గుర్తింపు తగ్గుతుంది. వ్యతిరేకత పెరుగుతుంది. ఇతరుల విషయాలలో అశ్రద్ధ వలన వారికి కొంత దూరం అవుతారు. ఈ విషయం ముఖ్యంగా ఉద్యోగ స్థానంలో ఎక్కువ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది.

కుజుడు షష్ఠ స్థానంలో కర్కాటక రాశిలో నీచ రాశిలో ఉండుటవలన శత్రువులపై విజయం  శత్రు రోగ రుణ లకు సంబంధించిన అంశాలలో కృషి అధికంగా చేస్తారు. శ్రమ తో కూడిన ఫలితాలు లభ్యం. తండ్రి గారి సహకారంతో రుణాలు తీరుస్తారు. క్రీడలో శ్రమ మీద రాణిస్తారు. స్వార్థానికి లోబడి వ్యక్తిగతంగా చేసుకొనే ఖర్చుల వల్ల గౌరవం తగ్గే అవకాశం ఉంది. రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ప్రయత్నం చేయాలి.

కుజుడు సప్తమమున  సింహరాశిలో మిత్ర క్షేత్రములో ఉండుటచే సంతానఅభివృద్ధివిషయములో  తీసుకొనే నిర్ణయాల్లో జీవిత భాగస్వామి సంప్రదించి ముందుకు వెళతారు. శత్రువు మీపై విజయం సాధించటం, వృత్తిలో శ్రమ, అదనపు బాధ్యత వృత్తిపరమైన విషయాలలో స్వీకరించడము, వ్యాపారభాగస్వాములమధ్య అభిప్రాయాబేధములు రాకుండా జాగ్రత్త వహించాలి. ఆచి తూచి మాట్లాడటము ఎంతో అవసరము, వృత్తిరీత్యా చేయు ప్రయాణాల్లోకొత్తవారితో జాగ్రత్తు చాలా అవసరము.

కుజుడు అష్టమ స్థానమున కన్యారాశిలో శత్రు క్షేత్రంలో ఉండుటవలన  ఆకస్మిక ఖర్చులు, చికాకులు విమర్శలు  కుటుంబ వ్యక్తులతో అపార్థాలు . ఆరోగ్య సంబంధిత ఇబ్బందులు, అపనిందలు ఆహారపు అలవాట్లు మార్పు చెందడం బంధువులతో పౌరుషంగా మాట్లాడడం. కోపాన్ని నియంత్రించుకోవాలి మంచికే వెళ్లిన చెడు రావడం వల్ల కొంత ఘర్షణాత్మకంగా ఉంటుంది. ఆలోచించి మాట్లాడాలి.

కుజుడు నవమ స్థానం తులారాశి శత్రు క్షేత్రము నందు సంచరించుట వలన వృత్తిపరమైన దూర ప్రయాణాలకు అవకాశము. తండ్రిగారితో పెద్దలతో  సహకారం ఆశించిన స్థాయిలో అందకపోవడం, చిన్నపాటి విభేదాలు చికాకును కలిగిస్తాయి. అధికార రాజకీయ నాయకుల ప్రోత్సాహం పెద్ద వారితో కలిసి నూతన వ్యవహారములు ఎగ్రిమెంట్ కి అవకాశము. పార్టీలలో కొత్త ఆకస్మిక మార్పులు.

కుజుడు దశమస్థానమున, వృశ్చిక రాశిలో స్వక్షేత్రములో ఉండుట వలన  పోటీ ధైర్యసాహసాలు పౌరుషం పెరుగుతాయి వృత్తిపరంగా పనిభారం పెరుగుతుంది మంచి అవకాశాలు, వచ్చే ఆదాయం పెరుగుతుంది పనులు వేగవంతం అవుతాయి ప్రతిభకు గుర్తింపు, అదనపు సంపాదన చేసే ప్రయత్నాలు ఫలమిస్తాయి.

కుజుని లాభంలో ధనస్సు రాశిలో మిత్ర క్షేత్రములో ఉండుట వల్ల దీర్ఘకాలిక రుణాలు వసూలు శత్రువులపై విజయం వ్యక్తిగత సామర్థ్యం పెంపు శత్రు రోగ రుణ బాధల నుంచి విముక్తి. ఆలోచనలు అమలు పరుస్తారు అధికారంలో ఉన్న మిత్రులు సహకరిస్తారు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. తోబుట్టువులతో మంచి సమయాన్ని


గడుపుతారు సాహసోపేతమైన కార్యక్రమాల మీద ఆసక్తి పెరుగుతుంది.

కుజుడు వ్యయము లో మకర రాశిలో ఉచ్చ స్థానంలో ఉండుట వలన రుణ సమస్యల నుండి విముక్తి .దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలించి, స్థిరాస్తులపై మంచి పెట్టుబడి, తోడపుట్టిన వారు మిత్రులు సహకరిస్తారు. వ్యాపార విస్తరణ కొరకు ఆలోచనలు అధికం చేస్తారు.

కుజుడు జన్మములో కుంభరాశిలో ఉండుట వల్ల పౌరుషం పెరుగుతుంది నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి నూతన నిర్ణయాలు తీసుకుంటారు, పనులలో వేగం పెరుగుతుంది చురుగ్గా ఉత్సాహంగా ఉంటారు. కోపాన్ని నియంత్రించుకోవాలి. వృత్తిపరమైన విషయాలలో తోబుట్టువులకు సహకరిస్తారు.

పరిహారములు: శనికి మూడు నెలలకు ఒకసారి జపములు, తైలాభిషేకములు, శనివారం నియమములు,వృద్ధులకి సేవ, ఆసుపత్రులలో మందులు పండ్లు పంచిపెట్టుట, అనాధలకి దానములు. రాహు కేతువులకు దుర్గా గణపతి దేవాలయ సందర్శన. దూర్వాయుగ్మములతో గణపతి పూజ. దుర్గ శ్లోక పారాయణ.

గమనిక: గోచార రీత్యా రాశిఫలము అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశఫలములు శుభముగా ఉంటే రాశి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పముగానే ఉంటాయి .చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.



## మీనరాశి :

నామ నక్షత్రములు: దీ,దు,ఇం,ఝ,థా,దే,దో,చా,చి

చాంద్ర గోచారం:

పూర్వాభాద్ర 4 పాదము, ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు, రేవతి 1,2,3,4 పాదములు

| ఆదాయం 05 - వ్యయం 05 | రాజపూజ్యం 03 - అవమానం 01 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామసంవత్సరంలో లగ్న రాజ్యాధిపతి దేవగురుడు ఈ రాశి వారికి ఉగాది నుంచి మే 14 వరకు తృతీయ స్థానమైన వృషభ రాశిలో , తదుపరి చతుర్ద స్థానమైన, అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 5 వరకు పంచమస్థానమైనా కర్కాటక రాశిలో, తిరిగి సంవత్సరాంతము వరకు చతుర్ద స్థానమైన మిధున రాశిలో సంచారము. లాభాధిపతి వ్యాయాధిపతి శనిభగవానుడు ఈ రాశి వారికి ఉగాది నుంచి సంవత్సరమంతా జన్మ స్థానము మీన రాశిలో సంచారము,రాహుకేతువులు సంవత్సర ప్రారంభము నుండీ మే 18 దాకా జన్మ సప్తమ స్థానములలో, తిరిగి సంవత్సరం వరకు వ్యయ షష్ఠ స్థానములలో అనగా కుంభ, సింహరాశిలలో సంచారము. గ్రహగతులను పరిశీలించగా శత్రు క్షేత్రమైన తృతీయములో గురుగ్రహ ప్రవేశం వలన ఇతరుల సహకారమును ఆశించినప్పుడు వారితో ఘర్షణలు వచ్చే అవకాశం ఉంది. శత్రు క్షేత్రమైన సప్తమాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల స్నేహ సంబంధం విషయంలో ఘర్షణలు తలెత్తే అవకాశం ఉంది.నవమ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం తండ్రిగారి వల్ల అనుకూల భావనలు వారి ద్వారా ధనప్రాప్తికి అవకాశములుఉంటాయి.ఏకాదశి స్థానాన్ని నవమ దృష్టితో దర్శించడం అది నీచ స్థానం కావడం వల్ల స్వార్థంతో లాభాల కోసం ప్రయత్నం చేయడం ద్వారా ఘర్షణలు తలెత్తి గౌరవం తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. ఆ కారణం వలన సిద్ధించిన ధనాన్ని మాత్రమే స్వీకరించాలి గాని దాని కొరకు ఘర్షణలు పడకూడదు.

శత్రు క్షేత్రమైన చతుర్దంలో గురు గ్రహ ప్రవేశము ఉండటం వల్ల వాహన గృహ విద్య విషయములలో ఘర్షణలకు, నష్టములకు అవకాశం ఉంది. శత్రు క్షేత్రమైన అష్టమ

స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల అనవసర ఖర్చులు, ఆరోగ్య సమస్యలు అయ్యే అవకాశం ఉంది. దశమ స్థానాన్ని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల వృత్తి విషయంలో అధిక శ్రమలు ఎదురైన గౌరవాన్ని పొందుతారు. వ్యయ స్థానాన్ని నవమ దృష్టితో దర్శించడం, దీర్ఘకాలిక పెట్టుబడులు, క్రయవిక్రయాల అంశాలలో ఇతరుల చేత మోసగించబడి నష్టపోయే అవకాశములు ఉన్నాయి. ఆ విషయంలో తగిన జాగ్రత్త తీసుకుంటూ ముందుకు వెళ్లాలి.

పంచమములో కర్కాటక రాశిలో ఉచ్ఛ క్షేత్రంలో గురుగ్రహ ప్రవేశం వల్ల సంతాన వర్గం యొక్క ఆలోచనలు మీ ఆలోచనలతో ఏకీభవించే అవకాశం, సంతానం అభివృద్ధి, మీ ఆలోచన, సృజనాత్మకత వికసిస్తాయి. మీ సలహాలు ఇతరులకు ఉపయోగకరంగా ఉంటాయి. మిత్ర క్షేత్రమైన నవమ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల తండ్రికి సంబంధించిన ఆరోగ్య విషయంలో అనుకూలంగా ఉంటుంది. వారి ఆశీస్సులు, ఆధ్యాత్మిక ప్రయాణాలు మీకు అనుకూలంగా ఉంటాయి. లాభ మకర రాశిని సప్తమ దృష్టితో నీచ స్థానాన్ని దర్శించడం వల్ల స్వార్థానికి లోబడకుండా న్యాయబద్ధంగా వచ్చిన లాభాలు స్వీకరించడం వల్ల ఆనందంగా ఉండగలుగుతారు. లగ్నాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల, అది స్వక్షేత్రం కావడం వల్ల తండ్రి పెద్దలు మొదలైన వారితోసహకారం, ఆర్థిక విషయాలు ఆశీస్సులు లభ్యమైనప్పటికీ, తెలియని అసంతృప్తి నిరాశ ఇబ్బందులకు గురిచేస్తుంది దాన్ని అధిగమించే ప్రయత్నాలు చేయాలి.

ఏలినాటి శని ప్రభావం వలన ఖర్చులు, జన్మ రాశిలో శని వలన ప్రారంభించిన పనులలో ఆటంకములు అనారోగ్య సమస్యలు, సౌకర్యాలు లేకపోవడం, బంధువుల వ్యతిరేకత. భాగస్వాములతో విభేదాలు శరీరంలో ఉత్సాహం తగ్గడంశని జన్మస్థానం సంచార సమయములో బద్ధకం లేకుండా వాయిదాలు వేయకుండా వ్యాయామం ప్రాణాయామం లాంటివి పాటిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి. రోగనిరోధకశక్తిని పెంచుకోవాలి. సేవకుల సహకారం తగ్గుతుంది. పనులు స్వయంగా నిర్వర్తించుకొనుట మేలు. స్నేహ సంబంధాల విషయంలో ఎక్కువ జాగరూకత పాటించాలి. ఇతరులకు ఇచ్చినా మాటను నిలబెట్టుకోవడానికి శ్రమ పడాలి. పూర్తి స్థానంలో జాగ్రత్త పాటించాలి, సమయానికి ఇచ్చిన పని పూర్తి చేసి అందజేసే విషయముల యందు పై అధికారులతో మాట పడే అవకాశం ఉన్నందున స్నేహితుల సహకారంతో పనిని సకాలములో పూర్తి చేసే ప్రయత్నములు చెయ్యాలి.

రాహు కేతువులు జన్మ సప్తమ స్థాన సంచార ప్రభావం వలన తన విషయాలను ఎక్కువ ఆశ కు గురి కావడం వల్ల సమాజంలో గుర్తింపు తగ్గుతుంది. వ్యతిరేకత పెరుగుతుంది. ఇతరుల విషయాలలో అశ్రద్ధ వలన వారికి కొంత దూరం అవుతారు. ఈ విషయం ముఖ్యంగా ఉద్యోగ స్థానంలో ఎక్కువ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది.

వ్యయ రాహు ప్రభావము వలన ఋణములు చేసే విషయములో, ఆరోగ్య పరమైన, అధిక అనవసర ఖర్చులలో, వ్యసనపరలైన వ్యక్తుల స్నేహములో జాగర్త మంచిది. కేతు ప్రభావము వలన దీర్ఘాలిక అనారోగ్యములవిషయాల్లో శ్రద్ధ అవసరము. రోగనిరోధక శక్తి పెంచుకోవాలి. పోటీలలో వైరాగ్య ధోరణి. ఆరోగ్యం బాగున్నప్పటికీ, అప్పులు ఇస్తే తిరిగి రావడం కష్టం అనవసర వ్యయములు అధికము. ఆచితూచి ఆచితూచి ఖర్చు పెట్టాలి. వ్యసనములకు దూరంగా ఉండాలి.

కుజుడు పంచమ స్థానములో నీచరాశిలో కర్కాటకములో ఉండుట వలన పిల్లల విషయంలో ఇబ్బందులు, ఆశించిన అభివృద్ధి లేకపోవడం వల్ల చికాకులు, సంతానార్థులై ఆటంకాలు ఆకస్మిక వార్తలు మనసుకు కష్టం కలిగిస్తాయి కోపం పెరుగుతుంది నిర్ణయాలు వేగంగా తీసుకుంటారు అనుకోని ఆపదలు తగని నిర్ణయాల వలన ఇబ్బందులు.

కుజుడు షష్ఠ స్థానంలో సింహరాశిలో మిత్ర క్షేత్రములో ఉండుటవలన శత్రువులపై విజయం సేవకుల సహకారం శత్రు రోగ రుణ లకు సంబంధించిన అంశాలలో అనుకూలత పేరుప్రఖ్యాతులు పెరుగుతాయి తండ్రి వృత్తిపరమైన మార్పు తండ్రి గారి సహకారంతో రుణాలు తీరుస్తారు క్రీడలో రాణిస్తున్నారు అన్ని విషయాలలో నెగ్గుతారు

వాక్చాతుర్యం పెరుగుతుంది గురువులు పెద్దల సహకరిస్తారు వ్యక్తిగతంగా న్యాయ వైద్య ఖర్చులు ఉంటాయి మంచి ఫలితం ఉంటుంది, ఎదురవుతున్న సమస్యల్ని మిత్రులు తీరుస్తారు. అందరితో దీర్ఘకాలిక ప్రయోజనాలు సిద్ధిస్తాయి.

కుజుడు సప్తమమున శత్రు క్షేత్రంలో కన్యారాశిలో ఉండుటచే సంతాన అభివృద్ధి విషయములో తీసుకొనే నిర్ణయాల్లో జీవిత భాగస్వామి మాట ప్రకారము నడవాలి. శత్రువు మీపై విజయం సాధించటం, వృత్తిలో శ్రమ, అదనపు బాధ్యత స్వీకరించడము, వ్యాపార భాగస్వాముల మధ్య అభిప్రాయాబేధములు. ఈ సమయమునందు ఆచి తూచి మాట్లాడటము ఎంతో అవసరము, వృత్తిరీత్యా చేయు ప్రయాణాల్లో కొత్తవారితో జాగ్రత్తు చాలా అవసరము.

కుజుడు అష్టమ స్థానమున తులారాశిలో శత్రు క్షేత్రంలో ఉండుటవలన ఆకస్మిక ఖర్చులు చికాకులు, కుటుంబ సభ్యులతో అపార్థాలు, శారీరిక సంబంధిత అనారోగ్యాలు వలన ఇబ్బందులు, అనుకోని అపనిందలు ఆహారపు అలవాట్లు మార్పు బంధువులతో పౌరుషంగా మాట్లాడడం. వీలైనంతవరకు అందరితో మౌనంగా ఉండడం అనవసరైన వాగ్వాదాలుకు, శక్తికి మించిన ఖర్చులకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలి.

కుజుడు నవమ స్థానం నందు స్వక్షేత్రములో వృశ్చిక రాశిలో సంచరించుట వలన వృత్తి పరమైన దూర ప్రయాణాలకు అవకాశము, పెద్దల సందర్శన, తండ్రిగారి సహకారం అధికార రాజకీయ నాయకుల ప్రోత్సాహం పెద్ద వారితో కలిసి నూతన వ్యవహారములు ఎగ్రిమెంట్, సామాజిక సేవ.

కుజుడు దశమస్థానమున ధనస్సు రాశిలో మిత్ర క్షేత్రములో ఉండుట వలన తల్లిగారి తో సత్సంబంధాలు పెరుగుతాయి. పోటీ ధైర్యసాహసాలు పౌరుషం పెరుగుతాయి వృత్తిపరంగా పనిభారం పెరుగుతుంది మంచి అవకాశాలు ,వచ్చే ఆదాయం పెరుగుతుంది పనులు వేగవంతం అవుతాయి ప్రతిభకు గుర్తింపు, అదనపు సంపాదన చేసే ప్రయత్నాలు ఫలమిస్తాయి. వ్యవసాయ, స్వగ్రామ సందర్శనకై అభిలాష.

కుజుని లాభంలో ఉండుట వల్ల, మకర రాశి ఉచ్ఛ క్షేత్రం కూడా కావడం వల్ల దీర్ఘకాలిక రుణాలు వసూలు శత్రువులపై విజయం వ్యక్తిగత సామర్థ్యం పెంపు శత్రు రోగ రుణ బాధల నుంచి విముక్తి. ఆలోచనలు అమలు పరుస్తారు అధికారంలో ఉన్న మిత్రులు సహకరిస్తారు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది.

కుజుడు ద్వాదశ స్థానంలో, కుంభరాశిలో ఉండుట వల్ల ఇంతకుముందు ఇచ్చిన రుణములు లభ్యం అవ్వడం కష్టము అని అర్థం చేసుకుంటారు. పనిలో భారం శారీరక అలసట. కోపాన్ని నియంత్రించుకోవాలి. ఆరోగ్యమే శ్రద్ధ తీసుకోవాలి.

పరిహారములు: ఇష్టదేవత శ్లోక పఠన, రుద్రానమక త్రిసతీ నామ పారాయణ, నల్ల నువ్వులతో శివుని పూజించి అవుకి బెల్లం తో నల్లనువ్వులు ఆహారము,(గర్భిణిగా ఉ ండే ఆవుకి ఇవ్వరాదు) ఆంజనేయస్వామికి తమలపాకు పూజ., సుందరకాండ పారాయణ. శనికి తైలాభిషేకం.

గమనిక: గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు

## ద్విపుష్కర, త్రిపుష్కర యోగాలు

ధర్మం విధి నిషేధాత్మకం. కొన్ని సమయాల్లో కొన్ని పనులు చేయరాదు. కొన్ని సమయాల్లో కొన్ని పనులు చేస్తే ఉత్తమ ఫలితాలు సిద్ధిస్తాయి. ఉదాహరణకు ద్విపుష్కర, త్రిపుష్కర యోగాల్లో వస్తులాభాలు, నష్టాలు, డబ్బు ఇవ్వడం, అప్పు తీర్చడం మొదలైనవి పునరావృతం అవుతూ ఉంటాయి. మన చేతిలో లేని నష్టాలు మొదలగువాని విషయం ఎలా ఉన్నా మనం చేసే పనుల్లో డబ్బు ఇవ్వడం, అప్పు తీర్చడం మొదలైనవి పునరావృతమైతే మరల మరల చేయాల్సి వస్తే కష్టం కదా! అందుకని ఆయా సమయాల్లో ఇవ్వవలసినవిగాని ఇష్టపూర్వకంగా ఇచ్చేవి ఇవ్వకుండా జాగ్రత్త పడవచ్చు.

### ద్విపుష్కర యోగం

ఆది, మంగళ, శనివారాలు. విదియ, సప్తమి, ద్వాదశి తిథులు. ధనిష్ఠ, చిత్త, మృగశిర నక్షత్రాలు కలిసినప్పుడు ద్విపుష్కర యోగం. ఈ రోజుల్లో వస్తువు పోయినా, లాభించినా ఆ క్రియలు మరల జరుగుతాయి.

### త్రిపుష్కర యోగం

ఆది, మంగళ, శనివారాలు. విదియ, సప్తమి, ద్వాదశి తిథులు. విశాఖ, ఉత్తర, పూర్వాభాద్ర, పునర్వసు, కృత్తిక, ఉత్తరాషాఢ నక్షత్రాలు కలిస్తే త్రిపుష్కర యోగం. ఈ రోజుల్లో మృతి, వస్తులాభాలు, నష్టాలు, డబ్బు ఇవ్వడం మొదలైనవి మూడుసార్లు పునరావృత్తమౌతాయి. కాబట్టి ఆ రోజుల్లో మరల మరల జరగకూడదనుకనే పనులు చేయకుండా జాగ్రత్త పడాలి.

### ద్విపుష్కర యోగాలు :: 2025-2026

మే 19, 2025, ఆదివారం రా.తె.03:16 నుండి రా.తె.05:51 వరకు

మే 27, 2025, బుధవారం రా.తె.05:02 నుండి రా.తె.05:41 వరకు

జూన్ 07, 2025, శనివారం ఉ.05:41 నుండి ఉ.09:40 వరకు

జూలై 22, 2025, మంగళవారం ఉ.05:52 నుండి ఉ.07:05 వరకు

ఆగస్టు 10, 2025, ఆదివారం మ.12:09 నుండి మ.01:52 వరకు

సెప్టెంబర్ 23, 2025, మంగళవారం మ.01:40 నుండి రా.తె.04:51 వరకు

అక్టోబర్ 04, 2025, శనివారం ఉ.06:07 నుండి ఉ.09:09 వరకు

నవంబర్ 16, 2025, సోమవారం రా.తె.02:11 నుండి రా.04:47 వరకు

డిసెంబర్ 6, 2025, శనివారం ఉ.06:33 నుండి ఉ.08:45 వరకు

జనవరి 20, 2026, మంగళవారం మ.01:06 నుండి రా.తె.02:42 వరకు

మార్చి 16, 2026, సోమవారం ఉ.05:56 నుండి ఉ.06:24 వరకు

మార్చి 24, 2025, మంగళవారం రా.07:05 నుండి రా.తె.06:17 వరకు

### త్రిపుష్కర యోగాలు :: 2025-2026

ఏప్రిల్ 15, 2025, మంగళవారం ఉ.06:00 నుండి ఉ.10:55 వరకు

ఏప్రిల్ 20, 2025, ఆదివారం ఉ.11:48 నుండి రా.07:00 వరకు

ఏప్రిల్ 29, 2025, మంగళవారం ఉ.05:51 నుండి ఉ.05:31 వరకు

మే 3, 2025, శనివారం ఉ.07:51 నుండి మ.12:34 వరకు

జూన్ 18, 2025, బుధవారం తె.01:01 నుండి తె.05:42 వరకు

జూన్ 22, 2025, ఆదివారం సా.05:38 నుండి రా.తె.01:21 వరకు

జూలై 1, 2025, మంగళవారం ఉ.10:20 నుండి రా.తె.05:46 వరకు

జూలై 6, 2025, ఆదివారం రా.09:14 నుండి రా.10:42 వరకు

ఆగస్టు 20, 2025, బుధవారం తె.01:07 నుండి తె.06:00 వరకు

ఆగస్టు 25, 2025, సోమవారం తె.02:05 నుండి తె.06:01 వరకు

ఆగస్టు 30, 2025, శనివారం ఉ.06:02 నుండి మ.02:37 వరకు

సెప్టెంబర్ 13, 2025, శనివారం ఉ.07:23 నుండి ఉ.10:11 వరకు

అక్టోబర్ 28, 2025, మంగళవారం మ.03:45 నుండి రా.తె.06:13 వరకు
నవంబర్ 2, 2025, ఆదివారం ఉ.07:31 నుండి సా.05:03 వరకు
డిసెంబర్ 16, 2025, మంగళవారం మ.02:09 నుండి రా.11:57 వరకు
డిసెంబర్ 22, 2025, సోమవారం తె.03:36 నుండి ఉ.06:42 వరకు
డిసెంబర్ 27, 2025, శనివారం ఉ.06:44 నుండి ఉ.09:09 వరకు
డిసెంబర్ 31, 2025, బుధవారం ఉ.05:00 నుండి ఉ.06:46 వరకు
జనవరి 4, 2026, ఆదివారం మ.12:29 నుండి మ.03:11 వరకు
ఫిబ్రవరి 24, 2026, మంగళవారం ఉ.06:38 నుండి ఉ.07:01 వరకు
ఫిబ్రవరి 28, 2025, శనివారం ఉ.06:35 నుండి ఉ.09:35

పై చెప్పబడిన యోగాలలో దానధర్మాలు చేయవచ్చుగాని, లౌకిక కార్యాలలో డబ్బు ఇవ్వకపోవడం మంచిది. ఈ రోజుల్లో అప్పిస్తే తిరిగిరాదు. సరికదా! మనమే మరల మరల ఇస్తూండాల్సి వస్తుంది. అత్యవసరం కానప్పుడు మందులు వాడకండి. వాడితే మళ్ళీ మళ్ళీ వాడాల్సి వస్తుంది. అదేవిధంగా ఈ రోజుల్లో ఆపరేషన్లు చేయించకుండా ఉంటే మంచిది. మళ్ళీ మళ్ళీ చేయాలంటే ఇబ్బంది. మళ్ళీ మళ్ళీ చేయవచ్చు అనే పనులు చేయాలి. మళ్ళీ మళ్ళీ చేయాల్సిరావటం వలన ఇబ్బంది కలిగే పనులు చేయకండి. ఇలాగే అప్పు చేయడానికి సోమవారం మంచిది. త్రిపుష్కర, ద్విపుష్కర యోగాలు లేని మంగళవారం అప్పు తీర్చడానికి మంచిది. మంగళవారం అప్పు కొంతైనా తీరుస్తే అప్పు త్వరగా తీరుతుంది. బుధవారం అప్పు ఇవ్వడానికిగాని, తీసుకోవడంగాని లేదా దేనికైనా డబ్బు ఇవ్వడంగాని మంచిది కాదు.అప్పు ఇస్తే తిరిగి వసూలు కావడానికి ఇబ్బంది కలిగే నక్షత్రాలు ఉత్తర, ఉత్తరాభాద్ర, ఉత్తరాషాఢ, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, విశాఖ, రోహిణి, కృత్తిక, మఖ, ఆర్ద్ర, భరణి, అశ్లేష, మూల, జ్యేష్ఠ, స్వాతి. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉండడానికి బ్యాంకులవారు ఈ అంశాలను గుర్తించి జాగ్రత్త పడడం మంచిది.ఈ రోజుల్లో శుభకార్యాలు నిర్వర్తించరాదు.

## 12 రాసులకి ప్రత్యేక సింపుల్ రెమెడీస్

**1. మేషరాశి:** ఆదిత్య హృదయ పారాయణ ద్వారా ఆరోగ్య, ఆర్థిక, శత్రు విజయ సాధన
**2. వృషభరాశి:** వారి బరువుకి తగ్గ పెసలు తో శివుని పూజించి ఆవుకి పెట్టటం, అలాగే విష్ణు సహస్రణామం వినటం, విష్ణు నారాయణం కృష్ణం మాధవం మధుసూదనం హరి అనే జపం చేయటం మేలు చేస్తుంది
**3. మిథునరాశి:** లక్ష్మి అష్టోత్తరం ప్రతిరోజూ 3 సార్లు, అలాగే శుక్రవారం 108 సార్లు వినటం ద్వారా ఉత్తమ ఫలితాలు సిద్ధిస్తాయి
**4. కర్కాటకరాశి:** సుబ్రహ్మణ్యస్వామి స్తోత్రం ప్రతి రోజు చదవటం వలన మంచి ఫలితాలు సిద్ధిస్తాయి
**5. సింహరాశి:** దత్తాత్రేయ స్తోత్రం 3 సార్లు ప్రతిరోజూ, అలాగే ఉదయం 5 నుండీ 6 మధ్య శ్రీ దత్త శరణం మమ జపం చేయటం వలన అన్ని విధాలా మేలు జరుగుతుంది
**6. కన్యారాశి:** హనుమాన్ చాలీసా ప్రతిరోజూ 11 సార్లు, మంగళవారం శనివారం 108 సార్లు చదవటం వలన ఉత్తమ ఫలితాలు సిద్ధిస్తాయి
**7. తులా రాశి:** ప్రతిరోజూ విష్ణు సహస్రణామం వినటం ద్వారా ఎక్కువ మేలు
**8. వృశ్చిక రాశి:** ప్రతినెల అనఘా వ్రతం చేయడం,ప్రతిరోజూ శ్రీ దత్త శరణం మమ ఉదయం 5 నుండీ 6 అలాగే సాయం కాలం 6 నుండీ 7 వరకూ చేయటం మంచిఫలితం
**9. ధనుస్సురాశి:** ప్రతిరోజూ సుబ్రహ్మణ్య స్తోత్రలు, సుబ్రహ్మణ్య సుబ్రహ్మణ్య రుణహర భవ సుబ్రహ్మణ్య అనే జపం చేయటం వాళ్ళ మేలు
**10. మకరరాశి:** ప్రతిరోజు కనకధారాస్తవం 3 పూటలా చదవటం మేలు
**11. కుంభరాశి:** ప్రతిరోజూ విష్ణు సహస్రణామం వినటం ద్వారా ఎక్కువ మేలు
**12. మీనరాశి:** "గౌరీ వల్లభ కామారేకాల కూట విషాసనమాం ఉద్ధరే పదాంభోజేత్రిపుర అజ్ఞాత కాంటకా "అనే మంత్రాన్ని ఉదయం 5 నుండీ 6,మరలసాయంకాలం6 నుండీ 7 చదివితే మేలు

## వర్ష విమర్శ

**చైత్రమాసం:** మాస ఆరంభమునందు కొద్దిగా చిన్న జల్లులు కురిసినా ఉష్ణోగ్రతలు, గాలులుఅధికంగా ఉంటాయి. చెదురు, మదురుగా వర్షాలు ఉంటాయి.

**వైశాఖమాసం:** వడగాలులు అధికంగా, వేడిగా, ఉక్కపోతగా ఉంటుంది. స్వల్పంగా వర్షాలున్నప్పటికీ స్వల్పజల్లులు ఉపశమనాన్ని కలిగించలేవు. అధిక ఉష్ణోగ్రత.

**జేష్ఠమాసం:** వడగాలులు అధికంగా ఉంటాయి. వేడి వాతావరణం వలన ప్రజలకు అనారోగ్య అవకాశాలు అధికం. మాసాంతములో కొద్దిపాటి తేలిక వర్షాలు. నదులకు వరదలకు అవకాశం.

**ఆషాడమాసం:** మాసమంతా వర్షాలు కొంత అనుకూలతతో బాగుంటాయి. కొన్ని ప్రదేశాలలో వరదలు, గాలి అధికము. వర్షాలు మాసాంతంలో పెరిగే అవకాశం ఉంది.

**శ్రావణమాసం:** మెట్ట ప్రాంత భూములకి, నీరు అందుబాటులో వుంటుంది. చిరుజల్లులు. కొంతవరకూ తేలికపాటి వర్షాలు. కొండప్రాంతాల్లో వర్షాల వల్ల నదీజలాలు కావాల్సిన రీతిలో ప్రవహిస్తాయి. కొన్నిప్రాంతాలలో వరదలు.

**భాద్రపదమాసం:** ఆకాశంలో మేఘాలున్నప్పటికీ వర్షాలు తక్కువగా అక్కడక్కడ కురుస్తాయి స్వల్పంగా గాలి, అక్కడక్కడ కొద్దిపాటి వర్షాలుంటాయి. కొన్ని ప్రాంతాల్లో వరదలు ముంపులకు అవకాశం

**ఆశ్వయుజమాసం:** ఈ మాసములో వర్షప్రాధాన్యము తక్కువ. మాసాంతంలో చిరుజల్లులు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. పంటలకు అనుకూలము కాని వర్షాలు.

**కార్తీకమాసం:** మేఘాలున్నా వర్షాలు తక్కువ. చలిగాలులు అధికం. కొద్దిపాటి వర్షాలు. ఆకాశం తెరిపిగా వుంటుంది. ఉష్ణోగ్రతలు సామాన్యం. తుఫానులకి అవకాశం.

**మార్గశిరమాసం:** గాలులు అధికంగా వీస్తాయి. ఒకటి, రెండు జల్లులుంటాయి. ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి. మంచు కురుస్తుంది. చలి, మంచు అధికంగా ఉంటాయి. మంచు వర్షాలకి అవకాశం.

**పుష్యమాసం:** ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉంటాయి. గాలికే ప్రాధాన్యం. కొద్దిపాటి వర్షాలు చలిగాలులు అధికం. గాలితో కూడిన చిరుజల్లులు ఉంటాయి.

**మాఘమాసం:** మాస ప్రారంభంలో ఉష్ణోగ్రతలు అధికము. ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. గాలిలతో కూడిన చిరు జల్లులుంటాయి.

**ఫాల్గుణమాసం:** చిన్న చిన్న చిరుజల్లులుంటాయి గాలితో కూడిన వర్షాలు. మేఘాడంబరము ఎక్కువ. ఉష్ణోగ్రతల్లో మార్పులు, వేడి పెరుగుట.

\+ + +

# గ్రహ దోషాలను నివారించే ఉగాది పచ్చడి

**ఉగాది** అనే పదమే తెలుగు పదం. దీనికి ప్రకృతి యుగాది. చాంద్రమానం ప్రకారం ఏర్పడినదే ఈ ఉగాది. గ్రహాలలో చంద్రుడు సౌమ్యుడు. ఇతనిని మెతకవాడు అనికూడా కొందరు పిలుస్తారు. సౌరమానం సూర్యుని గతిపై

ఆధారపడిన మాసం, సూర్యుడు కాంతి విషయంలో తీవ్రమైనవాడు. ఈ నేపథ్యంలో ఉగాదిలో గ్రహాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.యుగాది, ఉగాది ప్రకృతి వికృతులే. యుగమంటే జంట, సంఘజీవి మానవుడు జంట లేకుండా మనుగడ సాధించలేడు. అందుకే కాంలో జంటలను బాగా గుర్తించాడు. రాత్రి, పగలు, శుక్లపక్షం, ఉత్తరాయనం, దక్షిణాయనం ...

ఇలా ఇంకా లోతుగా ఆలోచిస్తే పంచవర్గాత్మక యుగంలో రెండు అధికమాసాలు. 60 సంవత్సరాల కాలంలో రెండు శని చారలు కనిపిస్తాయి. అలా యుగ శబ్దం కాలవాచిగా రూపొంది కలియుగం, ద్వాపరయుగం మొదలైనవి ఏర్పడ్డాయి.

**యుగాది అంటే ...**

చరిత్ర శాస్త్రజ్ఞులు, సాహిత్య పండితులు కూడా ఈ యుగ శబ్దాన్ని కాలవాచిగా ఉపయోగించారు. నన్నయ యుగం, గుప్తుల యుగం ఇత్యాదులు ఈ కోవకు చెందినవే. మొత్తమ్మీద యుగాది అంటే కాల పరిగణనలో ఒక ఆరంభ కాలం. ఏ పనికైజననా ఉత్తమ ఆరంభం, కార్యసిద్ధికి సంకేతం. వత్సరాదినాడు ఎంతశాతం కాలాన్ని ఆనందంగా గడపగలమో వత్సరమంతా ఆనందాన్ని అదే శాతంలో పంచుకుంటూ పెంచుకోవచ్చని సంప్రదాయం.

**పచ్చడి విశిష్టత ...**

ఉగాదినాడు ఉదయాన్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని, స్నానంచేసి మరలా మంగళస్నానం చేసి వస్త్రాభరణాలతో అలంకరించుకొని వినాయకుని, సరస్వతిని, నవగ్రహాలను, దైవజ్ఞుని పూజించి పంచాంగ శ్రవణం చేసి వేపపువ్వు, పటికబెల్లం, మామిడి ముక్కలు, చింతపండు, నెయ్యి, అరటిపండు, చెరకుముక్కలు, కొబ్బరి ముక్కలు వేసి చేసిన వేపపువ్వు పచ్చడిని నివేదించి స్వీకరించాలని సంప్రదాయం. ఇది ఆరోగరీత్యా చక్కని ఫలితానందించటమే కాకుండా గ్రహాలకు ఆధిపత్యంగల రుచుల మిళితం కావటం వలన గ్రహదోషాలను నివారించి సత్ఫలితాలను అందించటంలో కూడా సమర్థవంతమైనది.

**వేపపువ్వు ప్రత్యేకత ...**

వేపపువ్వు రక్తాన్ని పరిశుద్ధం చేస్తుంది. ఋతువుల మార్పువల్ల శరీరంలో వచ్చే మార్పులకు శరీరం ఇబ్బంది పడకుండా కాపాడుతుంది. వేపపువ్వులోని చేదు ఆ వృక్షంలోని మౌలిక గుణాలన్నింటినీ తనలో ఇముడ్చుకొని శరీరంలోని వాత, పిత్త, కఫాలను సమ ప్రకృతిలో ఉంచే శక్తి కలిగి ఉంది. జ్యోతిశ్శాస్త్రంలో వాత, పిత్త, కఫాల సమ ప్రకృతిగలవాడు బుధుడు. పటికబెల్లం గురు గ్రహానికి చెందిన ద్రవ్యం. ఇందులోని ఔషధగుణాలవల్ల ఆయుర్వేదంలో చాలా మందులకు దీనిని అనుపానంగా వాడతారు. గురుడు పూర్తి శుభ గ్రహం కావటంవలన మంచివాడు. అందరితోనూ కలిసిమెలిసి తిరుగుతూ అందరిలోని మంచిని వెలికితీయగలవాడు అయినట్లుగా అన్ని ఔషధములలోని మంచి లక్షణాలను వృద్ధి పొందించే లక్షణం ఈ పటికబెల్లంలో ఉంది.

**మామిడి ముక్కలు ...**

ఇందులో పులుపు, తీపి లక్షణాలుంటాయి. పులుపు శుక్రునికి ప్రతీక. శుక్రుడు సౌందర్యాధిపతి. చర్మం ఆరోగ్యవంతంగా ఉండటానికి ఇది ఉపకరిస్తుంది. అందులోని తీపి లక్షణం గురు గ్రహానికి చెందినది. వేసవి ఆరంభంలో శరీరారోగ్యాన్ని కాపాడటం, అధిక శక్తిని శరీరానికి అందించటంలో మామిడి విశిష్టమైనది. చింతపండు హయగ్రీవునకు ప్రీతి ప్రదమైనది. విశేషించి దీనికి అధిపతి శుక్రుడు. ఆలోచనాశక్తి పెంచటానికి,

ఆరోగ్యానికి ఇది మేలు చేస్తుంది. వేసవిలో ఇందులో ఉండే పులుపు ఆరోగ్యాన్నిస్తుంది. మానసిక ఆరోగ్యం కలవారికి చింతపండు తీవ్రమైన ఆలోచనను ఇంకా పెంచుతుందని వైద్యులు గుర్తించి వారికి దీనిని నిషేధిస్తున్నారు.

నెయ్యికి అధిపతి చంద్రుడు. మనస్సును ఉత్తేజపరచటంలో నెయ్యి ప్రధానపాత్ర వహిస్తుంది. అరటిపండు కూడా చంద్ర ప్రధానమైనదే. అరటిపండు శరీరానికి అవసరమైన సమగ్ర పౌష్టికాహారాన్ని అందిస్తుంది. చెరకు కుజునికి సంబంధించిన ద్రవ్యం. రక్తశుద్ధికి, ఉత్తేజానికి ఇది ఉపకరిస్తుంది. కొబ్బరి రవి చంద్రుల లక్షణాలను కలిగి ఉంటుంది. రవి ఆరోగ్యానికి, చంద్రుడు మనశ్శాంతికి కారణం కావటం మానసిక ఆరోగ్యానికి ఇవి తోడ్పడుతాయి. ఇలా మన సంప్రదాయంలో పండుగలు, పర్వదినాలు గ్రహ గమనాలపై ఆధారపడి ఏయే కాలాల్లో వాడదగిన పదార్థాలు ఆయా శాతాల్లో వాడి శారీరిక, మానసిక ఉత్తేజం పొందటానికి ఉపకరిస్తాయి.

**శ్రీ కృష్ణుడి బోధనలు ...**

**భగవద్గీతలో యుక్తాహార విహారస్య ... అంటాడు శ్రీకృష్ణుడు. కాలానికి తగిన ఆహారం తీసుకుంటే దుఃఖాన్ని తొలగించుకొని ఆనందాన్ని పొందవచ్చు. దాని అర్థం. జాతకంలో నడిచే దశకు అనుగుణమైన ఆహారాన్ని స్వీకరించి ఆరోగ్యాన్ని సమకూర్చుకునే వైద్య ప్రక్రియ జ్యోతిర్వైద్యం. ఏ కాలంలో పండే పంటలు ఆ కాలంలో స్వీకరించి ప్రకృతికి దగ్గరగా జీవించటం ప్రకృతి శాస్త్రంలోని ఆరోగ్య సూత్రం. మన పండుగలు ఈ అంశాలకు ప్రాధాన్య ఇస్తూ శారీరిక, మానసికారోగ్యాలను వృద్ధి చేస్తున్నాయి.**

✦ ✦ ✦

## పంచాంగ శ్రవణ ప్రయోజనం

చాంద్రమానం ప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమినాడు సంవత్సర ప్రారంభ సూచకంగా మనం ఎంతో ఆనందంగా ఉగాది పండుగను జరుపుకుంటున్నాం. అసలు మనం ఉగాది రోజున పాటించాల్సిన ధర్మాలు, విధులు మన పూర్వ ధర్మ శాస్త్రవేత్తలు ఎన్నడో నిర్ణయించారు. అందులోనే 'అభ్యంగన స్నానం... వేపపువ్వు పచ్చడిని భక్షించటం... పంచాగ శ్రవణం అనేవి ప్రధాన లక్ష్యాలు. ఈ అభ్యంగన స్నానంవల్ల శరీరదోషాలు నివారించబడతాయి. వేప ప్రసాదం తినటంవల్ల అంతర్గతంగా ఉన్న దోషాలు నివారించబడతాయి. మరి చివరిది, ముఖ్యమైనది అయిన "పంచాంగ శ్రవణం" మాత్రం వార్షిక ప్రణాళికగా ప్రత్యేకంగా కేటాయించబడినది.

అసలు చాంద్రమాన పద్ధతిలో గణించిన ఆ ఏడాదిని పరిస్థితుల ఆధారంగా ఆ సంవత్సరం ఎలా గడపాలో నిర్ణయించేది పంచాంగం. ఒకవిధంగా ఇది "ఇయర్ ప్లాన్" వంటిది. పంచాంగంలో విశేషాలు తెలుసుకుంటున్నప్పుడు రెండు ప్రణాళికలు అవసరం. 1. దేశానికి సంబంధించి తీసుకోవలసిన నిర్ణయాలు. 2. వ్యక్తిగతంగా తెలుసుకోవలసినది. దానినిబట్టి తీసుకునే నిర్ణయాలు.

నవనాయకుల నిర్ణయం (రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి...) మొదలైనవారి గురించి తెలుసుకొని వ్యక్తి తన పరిధి, ఆదాయం, ఉద్యోగ, వ్యవసాయ వ్యవహారాలను, జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని, వర్షాదుల విశేషాల ద్వారా పంటలు ఎలా పండించుకోవాలి? అంటే అవసరమైన ధాన్యాలు పండించటమో... కొని దాచుకోవటమో జాగ్రత్త పడటం అవసరం. చిట్స్, షేర్స్, బంగారం మొదలైనవి కొనటానికి అనువైన కాలాలు నిర్ణయించుకోవటం... త్వరపడి నిర్ణయాలు తీసుకోకుండా జాతీయ ఆదాయాన్ని పెంచే దిశలో తమ ఆలోచనలు వృద్ధిచేసుకోవటం అవసరం.

ఇక వ్యక్తిగతమైన నిర్ణయాలు అసలు ఆ సంవత్సరం తన ఆదాయం, వ్యయం తెలుసుకొని గోచార రీత్యా ఎంత అనుకూలంగా ఉంది? ఏ గ్రహంవల్ల అనుకూలత ఉంది? ఏ గ్రహం ప్రతికూల ఫలితాలనిస్తుంది? ఆ సంవత్సరంలో ఏయే మాసాల్లో... ఏయే

రోజుల్లో ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, అసలు వివాహాది, శుభకార్యాలకు గ్రహస్థితి అనుకూలంగా వుందా? లేదా? ఏవిధంగా తాను జాగ్రత్తలు తీసుకొని ప్రవర్తించాలి? అని తెలుసుకోవటానికి ఉపయోగపడుతుంది.

ఈ సంవత్సరంలో వచ్చే మార్పులకు శరీరాన్ని, మనస్సును అన్నివిధాల అనుకూలంగా మార్చుకోవటానికి చేసే ప్రయత్నం ఒకవైపు, ఒకవేళ గ్రహస్థితి వ్యక్తిగతంగా తనకు అనుకూలంగా ఉన్నట్లయితే మంచి కార్యక్రమాలు నిర్వహించటానికి తక్కువ శ్రమతో నిరాటంకంగా, నిర్విరామంగా చేసే ప్రయత్నం ఇంకోవైపు ఉంటే వ్యక్తి తొందరగా అభివృద్ధి సాధిస్తారు.

ఇలాంటి విషయాలు తెసుకోవటమే అసలు పంచాంగ శ్రవణం ప్రధాన ఉద్దేశం. మంచిచెడ్డలు తెలుసుకొని ఈ సంవత్సరంలో దానికితగ్గ జాగ్రత్తలు తెలుసుకొని మరీ అడుగు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సంవత్సరం ప్రారంభంనాడే ఈ విషయాలు తెలుసుకోవటంవల్ల ఈ సంవత్సరాన్ని సరిగ్గా ప్లాన్ చేసుకొని సంవత్సరాన్ని సరిగ్గా ఉపయోగించుకొని తమ లక్ష్యాలను వృద్ధిపరచుకొని ఆనందకరమైన జీవితాన్ని పొందే అవకాశం ఉంది. అందుకే "ఇయర్ ప్లాన్" (వార్షిక ప్రణాళిక) మనకి పంచాంగ శ్రవణ లక్ష్యం అని అందరూ గుర్తించాలి.

**అంతేకాకుండా...**

**కన్యావనీ కాంచన దిగ్గ పౌనాంగనాం**
**సహస్రం సతతం ద్విజేభ్యః**
**దీత్వాఫలం యలభతే మానుష్యః**
**తత్త త్సలాన్యబ్ధి ఫల విశ్వణ్యన్**

దీని అర్థం... కన్య, భూమి, బంగారం, ఏనుగులు, గోవులు మొదలగువాటిని వేయింటిని ఉత్తమములైనవారిని దానం చేసినంత ఫలం పంచాంగ శ్రవణంవల్ల కలుగుతుంది.

పంచాంగ శ్రవణం వల్ల తిథి – సంపదను; వారంవల్ల ఆయుష్షు; నక్షత్రంవల్ల పాపహరం; యోగంవల్ల వ్యాధి నివృత్తి; కరణంవల్ల కార్యానుకూలత జరుగుతాయి.

పంచాగ శ్రవణం చేసినవారికి సూర్యభగవానుడు శౌర్యాన్ని, చంద్రుడు ఇంద్ర సమాన వైభవాన్ని, గురుడు సంపదను, కుజుడు శుభాన్ని, బుధుడు బుద్ధిని, శని ఐశ్వర్యాన్ని, రాహువు బాహుబలాన్ని, కేతువు కులాధిక్యాన్ని కలిగిస్తారు.

**అంతేకాక........**

**ఆయ్యుర్వృద్ధిం పుత్ర పౌత్రాభివృద్ధిన్**
**నిత్యారోగ్యం సంపదం చాన పాయిామ్**
**అచ్ఛిన్న నాముత్య వానామ వాప్తిం**
**యత్యం త్యేతే వత్సరాదీక ముఖ్యం**

అంటే... ఆయుర్వృద్ధి, పుత్రపౌత్రాభివృద్ధి, ఆరోగ్యాన్ని, సంపదను, కళ్యాణ మహోత్సవాలను ఈ సం'త్సరం అధిపతులైన అన్ని గ్రహాలు ఇవ్వాలి. అంటే పంచాంగంవల్ల సంపద, శ్రేయస్సు, శత్రునాశనం, చెడ్డస్వప్నాలవల్ల కలిగే ఇబ్బందులు తొలగటం, గంగాస్నాన ఫలం, శోధన పుణ్యం, ఆయుష్షు పెరగటం, సంతానాభివృది అనే అంశాలు కలుగుతాయి.

మంచికాలంలో మంచిపనులు చేయటం, చెడ్డకాలంలో జాగ్రత్తులు తీసుకుంటే నిత్యం ఆనందం కలుగుతుంది. అలాగే అవసరానుకూలమైన దానాదులు చేయటంవల్ల పుణ్యం పెరిగి, మోక్షం పొందటం జరుగుతుంది అనే విశేషాలు ఈ క్రింది శ్లోకం ద్వారా తెలుస్తుంది.

**శ్రీ కల్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్నదోషారుహం**
**గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యం నృణాం**
**ఆయుర్వృద్ధన ముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రాదం**
**నానాకర్మ సుసాధనం సముచితం పంచాంక మాకర్ణ్యతాం**

✦ ✦ ✦